

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 184 పేజీలు: 10+4 వెల: 6.50





## మూడో పతకం

కాంస్యం ముద్దాడిన భారత్ షూటర్ స్వప్నిల్

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు 'సుప్రీం' పచ్చజెండా



ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో ఆరుగురు జడ్జిల మెజార్టీ తీర్పు

రాజ్యాంగ విరుద్ధమని వ్యతిరేకించిన జస్టిస్ బేలా త్రివేది

ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ఎస్సీ ఎస్టీ వర్గీకరణను సుప్రీం ధర్మాసనం ఆమోదించింది. చీఫ్‌జస్టిస్ వైవిచంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో మెజార్టీ న్యాయమూర్తుల అభిప్రాయంతో వర్గీకరణ చేసుకోవచ్చని ఆమోదం తెలిపింది. ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉప వర్గీకరణను రాష్ట్రాలుచేసుకోవచ్చని సూచించింది. రిజర్వుడు కేటగిరీలోనే ప్రాధాన్యత ఉన్న ఉపకులాలకు ప్రాధాన్యం ఇచ్చే అంశం రాష్ట్రాలు చేసుకోవచ్చని >>2

# నేడు సాగర్ నీటి విడుదల

## హాజరు కానున్న నలుగురు మంత్రులు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త అగస్టు 1:** నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారి పూర్తి స్థాఇ నీటిమట్టానికి చెరువులో ఉంది. దీంతో అయకట్టు ప్రాంతంలోని రైతాంగానికి పంటలకు గాను శుక్రవారం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో హెడ్‌రెగ్యులేటర్ నుండి నీటినివిడుదల చేయడానికి పలువురు మంత్రులు హాజరవుతున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం నీటి విడుదల కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలునాయక్‌లు తదితరులు నీంటి విడుదల కార్యక్రమంలో పాల్గొననున్నటులన తెలిపారు. మంత్రులు 4 గంటల ప్రాంతంలో ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరుతారన్నారు.



మహేశ్వరంలో స్కిల్ వర్సిటీ ప్రారంభించిన అనంతరం సభలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

# మహేశ్వరానికి ప్రపంచ స్థాయి

స్కిల్ వర్సిటీ శంకుస్థాపనలో సిఎం రేవంత్

రానున్న పలు అంతర్జాతీయ భారీ ప్రాజెక్టులు

కొత్త వర్సిటీ శిక్షణతో యువతకు మెరుగైన ఉపాధి

**పాల్గొన్న మంత్రులు భట్టి, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్థం:** రాష్ట్ర రాజధానికి అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి సమీపంలో ఉన్న మహేశ్వరం ప్రాంతాన్ని మహా గోప్ప నగరంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈ ప్రాతంలో అత్యుత్తమమైన పారిశ్రామిక ప్రాంతంతోపాటు భారీ ఎత్తున విద్యా,వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీత వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఫార్మాసిటీలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటికి గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. >>2

# కొత్త రేషన్ కార్డులకు ఓకే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. గురువారం అసెంబ్లీలోని కమిటీ హాల్1లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా >>2



కేబినెట్ నిర్ణయాలు మీడియాకు వెల్లడిస్తున్న మంత్రులు పొన్నం, పొంగులేటి

## రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు విడివిడిగా ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయం

ధరణి పోర్టల్ పేరు 'భూమాత'గా మార్పు

## జిహెచ్ఎంసిలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ

నేడు జాబ్ కేలండర్ ప్రకటన

గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.437 కోట్లు

**ఎమ్మెల్సీలుగా అమీర్‌ఖాన్, ప్రొ.కోదండరాం పేర్లు ఖరారు**

**కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం**

# సిఎం ఛాంబర్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ధర్నా

## బలవంతంగా బయటకు పంపించివేసిన మార్షల్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు1:** సబితా ఇంద్రారెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ నేతల ఆందోళన గురువారం కూడా కొనసాగింది. అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతలు సిఎం తీరుపై నిరసనకు దిగారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లబ్యాడ్జీలతో శాసనసభకు వచ్చారు. ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాల్సిందే అని డిమాండ్ చేస్తూ కెటిఆర్ నాయకత్వంలో అసెంబ్లీలో పోడియం వద్ద ఆందోళన చేపట్టారు.తర్వాత బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎం ఛాంబర్ ముందు బైఠాయించారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పేంత వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చి చెప్పారు. సిఎం ఛాంబర్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా మారింది. దీంతో నిరసన తెలుపుతున్న బిఆర్ఎసన ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని మార్షల్స్ బలవంతంగా అసెంబ్లీ నుంచి బయటకు తీసుకొచ్చారు. వారిని బయటకు తీసుకొచ్చిన తర్వాత పోలీస్ వాహనంలోనే వారిని >>2




# 291కి పెరిగిన మృతులు



గురువారం వయనాడ్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రాహుల్, ప్రియాంక

## వయనాడ్‌లో మరో 200 మందికిపైగా ఆచూకీ గల్లంతు

### ఇది జాతీయ విపత్తే.. రాహుల్ గాంధీ

### పోస్టుమార్టం చేయలేక పారిపోదామనుకున్నా.. వైద్యురాలి భావోద్వేగం

**వాయనాడు,ఆగస్టు 1:** జిల్లాలోప్రకృతి సృష్టించిన విలయంలోమృతుల సంఖ్య 291కి పెరిగింది. మరో 200 మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అధికారులు తాజాగా అంచనావేసారు. మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని కూడా చెపుతున్నారు. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లేలేకుండా పోయాయి. వందలాది గృహాలు నేలమట్టం అయ్యాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్న కొద్దీ శవాలు బయటపడుతున్నాయని సహాయక బృందాలు చెపుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల ఏటవాలు తీరు 20 డిగ్రీలకంటే ఎక్కువగా ఉంది. దీనివల్లనే ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో ఎనిమిది కిలోమీటర్లమేర కొట్టుకుపోయాయి. కేరళ రెవెన్యూ మంత్రి కె.రాజన్, ఆరోగ్యమంత్రి వీణాజార్జి ఇరువురు కూడా సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉపద్రవంలో చూరాల్‌మల, ముండక్కయి ప్లాంటేషన్లలో పనిచేసేకార్మికులు నిరాశ్రయులయ్యారు. ఇప్పటివరకూ ఎంత మంది తేయాకు తోటల కార్మికులు గల్లంతయ్యారన్న వివరాలు కూడా లేవు.

**ఇది జాతీయ ప్రకృతి విపత్తు: రాహుల్ గాంధీ**

దేశంలోనే అత్యంత భయంకరమైన విషాదఘటన వాయనాడులో చోటుచేసుకుంది. ప్రజలు తమ ఇళ్లు కుటుంబసభ్యులనుకోల్పోవడం బాధాకరం. ఇలాంటిసమయంలో వారిని ఏవిధంగా ఓదార్చాలో కూడా తెలియడంలేదని, నా తండ్రి రాజీవ్‌చనిపోయినపుడు ఎలా బాధపడ్డానో ఈరోజు కూడా నాకు అలాగేఅనిపిస్తోందనిరాహుల్ భావోద్వేగానికి లోనయ్యారు. తనవరకూ తాను ఇది జాతీయ విపత్తుగానే భావిస్తున్నానని, భారీగా ప్రాణ,ఆస్తినష్టం సంభవించిందని, కేరళకు జరిగిన నష్టం దేశానికి తీరని విషాదం అని అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బాధితులందరికీ అవసరమైన సాయం అందించేందుకుప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. బాధితులకు సాయం అందేంతవరకూ కాంగ్రెస్‌వారిపక్షాన పోరాడుతుందని ఇలాంటి విపత్తులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.

ప్రకృతి భీభత్సంలో వెలికి తీసిన మృతదేహాలకు పోస్టుమార్టంచేయాలన్నా భయమవుతోందని వైద్యులు వణికిపోతున్నారు. హృదయవిదారక పరిస్థితుల్లోతో కలత చెందుతున్నట్లు వారంటున్నారు. ఒకదశలో పారిపోవాలని భావించాననిఒక ప్రభుత్వ వైద్యురాలు చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైద్యవృత్తిలో ఉన్నా. ఎన్నో మృతదేహాలకు పోస్టుమార్టంచేసా. ఇక్కడ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఒక శరీరంచూస్తే మొత్తం ఛిద్రమయింది. రెండోదాన్ని చూడలేకపోయా. అదికూడా ఏడాది చిన్నారిది. అటువంటి మృతదేహాలు వరుసగా వస్తూనే ఉన్నాయి. అందులో అనేకం గుర్తించలేనంతగా ఉండటం కలిచివేసిందని చెప్పింది. ఆప్రాంగణం నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికిపారిపోవాలనుకున్నానని కానీ ప్రత్యామ్నాయం లేదని ఆమె వాపోయింది. అలాగే 18 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించినట్లు ఆమె వెల్లడించింది. కాగా ఇతరప్రాంతాలనుంచిఫోరెన్సిక్, వైద్యబృందాలుకూడా చేరుకుని రాత్రి 12 గంటలవరకూ విధులు నిర్వర్తిస్తున్నాయి.

# మహేశ్వరానికి ప్రపంచ స్థాయి

>> అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అన్నివిదాల కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు ఆధ్వర్యంలో హైటెక్ సిటి, మాదాపూర్ , గచ్చిబౌలి, కోకాపేట్ వంటి ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పరంగా దూసుకపోతున్నాయని ఆ పట్టణాలకు దీటుగా తమ ప్రభుత్వం కూడ మహేశ్వరం ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజుక్టుల్లో పనిచేయడానికి యువతకు అవసరమైన స్కిల్స్‌ను నేర్పించడానికి ఈ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఆయా సంస్థల్లో ఉపాది పోందడానికి వీలుంటుందన్నారు. మహేశ్వరం ఫార్మాసిటీలో మెడికల్, ఎడ్యూకేషన్ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన భారీ స్పోర్స్ హబ్, స్టేడియం వంటి నిర్మాణాలు కూడ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో మంచి పర్యాటక కేంద్రాన్ని కూడ (టూరిజం హబ్) వంటివి రానున్నాయని ఇక ఈ ఫార్మసిటి ప్రాతానికి ఓఆర్ఆర్, తుక్కుగూడ, ఆదిభట్ల మధ్యన ప్రత్యేక జన్షన్ ఏర్పాటు చేసి అక్కడి నుండి ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేయడానికి ప్రణాళీకలు సిద్దం చేయాలని రాష్ట్ర పారిశ్రామిక అధికారులను, జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. హైదరాబాద్ ఎల్‌బినగర్ నుంచి ఓవైసి ఆసుపత్రి, చంద్రాయన్ గుట్ట, విమానాశ్రయం, తుక్కుగూడ మీదుగా ఫార్మాసిటి మెట్రో లైన్‌ను పొడిగిస్తామని తెలిపారు. ప్రస్థుతం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తుక్కుగూడ మీదుగ ఫార్మాసిటీ వరకు శ్రీశైలం హైవేను రెండు వందల ఫిట్ల రోడ్డుగా విస్తరించనున్నట్లు ఈ పనులు వెంటనే ప్రారంభించాలని మాజి ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజి ఎమ్మెల్యే కిచ్చన్నాగారి లక్ష్మారెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిరుద్యోగుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. దశలవారిగా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో భారీ ప్రాజక్టులు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిన్నారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్చి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 01/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 102464
2nd Prize Rs.7000/- 73165
3rd Prize Rs.3500/-
06519 14826 25785 32473 38235
40248 56590 56625 84986 90692
4th Prize Rs.200/-
0296 0300 0541 1225 1843
1947 2386 3564 6123 6819
5th Prize Rs.100/-
0780 1324 1899 3584 3983
4043 6190 6323 8418 9361
6th Prize Rs.50/-
0052 1908 3406 5381 6638 8510
0645 1911 3433 5552 6714 8610
0670 1929 3593 5618 6909 8660
0697 2129 3682 5630 7057 8773
1320 2234 3694 5780 7266 9010
1454 2317 3740 5901 7393 9071
1498 2436 3790 6032 7587 9121
1501 2437 3839 6033 7621 9125
1507 2538 4493 6139 7628 9325
1525 2673 4571 6210 8067 9360
1660 2688 4610 6237 8098 9641
1665 2843 4618 6436 8207 9690
1688 3025 4760 6560 8249 9707
1802 3072 4825 6576 8287 9824
1850 3233 4845 6586 8311 9866
1873 3276 4892 6628 8331
1896 3402 5343 6630 8395

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 662791
2nd Prize Rs.7000/- 93732
3rd Prize Rs.3500/-
08822 22756 43865 45109 52676
54744 58967 79959 80573 97033
4th Prize Rs.200/-
0577 0719 1305 1345 1857
2027 3015 4792 7091 7195
5th Prize Rs.100/-
0663 2751 4032 4533 6261
6278 6309 7226 8318 9386
6th Prize Rs.50/-
0398 1730 3366 4900 6461 8497
0399 1871 3382 4989 6536 8513
0405 1991 3666 5044 6563 8525
0453 1998 3719 5083 6630 8549
0500 2093 3757 5237 6672 8706
0623 2097 3804 5339 7016 8895
0765 2135 4054 5401 7208 8927
0788 2196 4071 5452 7225 9016
0899 2379 4074 5479 7712 9051
1047 2464 4086 5551 7761 9239
1228 2490 4245 5567 7852 9356
1252 2613 4364 5807 7881 9370
1434 2855 4646 5841 8021 9420
1447 2882 4764 6062 8098 9607
1582 2961 4808 6312 8245 9952
1646 3203 4826 6364 8421
1668 3281 4836 6433 8472

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 762321
2nd Prize Rs.7000/- 72034
3rd Prize Rs.3500/-
13195 19047 37856 50300 58440
60718 62310 66674 84390 89101
4th Prize Rs.200/-
0216 0482 0757 3130 6089
6513 7284 7595 8276 9313
5th Prize Rs.100/-
1004 1196 2707 2846 3374
3443 3783 5369 7076 9910
6th Prize Rs.50/-
0047 1617 3828 5698 7395 8382
0058 1694 3911 5729 7449 8740
0117 1757 3917 5857 7456 8751
0158 2207 3954 5866 7561 8787
0170 2286 4044 6012 7580 8902
0258 2498 4336 6050 7786 8998
0432 2520 4553 6192 7819 9129
0705 2702 4874 6376 7881 9187
0707 2734 4929 6425 7893 9290
0830 2766 5146 6452 7934 9308
0919 2776 5212 6562 8029 9376
0999 2792 5328 6651 8034 9382
1088 2922 5359 6653 8105 9439
1259 3382 5364 6982 8179 9651
1295 3426 5416 7116 8187 9963
1332 3614 5484 7318 8252
1510 3734 5671 7322 8364

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 423249
2nd Prize Rs.7000/- 76153
3rd Prize Rs.3500/-
09388 11461 15518 20742 23652
23695 30610 54373 71375 97597
4th Prize Rs.200/-
0759 2280 3986 4977 6249
7110 8232 8298 8573 9269
5th Prize Rs.100/-
0526 2861 3984 4653 5401
9003 9431 9630 9811 9906
6th Prize Rs.50/-
0049 2171 3623 4751 6629 7979
0063 2232 3657 4885 6900 8191
0177 2249 3830 4907 6958 8474
0236 2284 3839 5267 7041 8499
0628 2376 3940 5306 7206 8503
0804 2479 4015 5386 7244 8541
1307 2606 4048 5497 7292 8695
1385 2669 4084 5641 7349 8752
1571 2679 4163 5837 7416 9157
1622 3045 4230 5878 7425 9350
1695 3314 4245 5928 7517 9456
1787 3340 4246 5945 7620 9528
1820 3361 4356 5997 7731 9639
1897 3406 4532 6055 7853 9725
2076 3449 4571 6327 7870 9957
2129 3491 4671 6465 7899
2164 3566 4687 6570 7934

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 696307
2nd Prize Rs.7000/- 43908
3rd Prize Rs.3500/-
22097 26143 37604 49892 51655
52037 58639 61764 76629 78710
4th Prize Rs.200/-
1274 1492 2117 2728 2870
5211 5375 8980 9569 9748
5th Prize Rs.100/-
2542 3219 3619 5962 6039
9017 9148 9295 9967 9969

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 752846
2nd Prize Rs.7000/- 10198
3rd Prize Rs.3500/-
03315 03997 11551 36245 38792
44978 53692 57512 74130 78534
4th Prize Rs.200/-
0654 2359 3891 3948 4928
5000 5432 6513 6852 9530
5th Prize Rs.100/-
1434 2332 3519 5222 6158
6317 6473 8217 9454 9710

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 826834
2nd Prize Rs.7000/- 76194
3rd Prize Rs.3500/-
12569 20154 35514 56765 61144
63759 76112 83181 84617 93700
4th Prize Rs.200/-
0106 0498 0993 3228 3882
4159 6281 8962 8985 9599
5th Prize Rs.100/-
1873 2924 3999 4030 4377
7261 7538 8058 8862 9793
6th Prize Rs.50/-
0135 1850 3029 4571 5817 7421
0201 1874 3046 4624 5966 7447
0272 1969 3054 4825 6346 8105
0302 2023 3153 4960 6389 8110
0329 2197 3163 4973 6520 8166
0353 2201 3199 5017 6696 8213
0414 2231 3664 5035 6732 8493
0688 2235 3667 5194 6748 8589
0921 2309 3693 5327 6759 8742
1064 2394 3823 5342 6874 8765
1338 2404 3834 5396 7006 9082
1571 2431 3856 5403 7008 9363
1598 2547 3884 5508 7086 9478
1608 2758 3940 5613 7149 9717
1697 2820 3951 5729 7233 9961
1817 2913 4250 5741 7308
1832 2996 4524 5783 7412

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 335628
2nd Prize Rs.7000/- 19935
3rd Prize Rs.3500/-
03950 23386 25062 29019 40245
53339 64157 66380 76302 93840
4th Prize Rs.200/-
1186 1733 2976 3836 3888
4537 4593 4809 7012 7210
5th Prize Rs.100/-
0560 0941 2253 2361 2753
3421 3665 4551 4553 8462
6th Prize Rs.50/-
0036 1744 3799 5152 6658 8684
0107 1781 3849 5164 6792 8816
0530 1845 3928 5364 6827 8883
0716 2016 3952 5369 7068 8888
0765 2128 3997 5406 7407 8978
1143 2159 4004 5427 7557 9275
1178 2234 4024 5457 7747 9303
1283 2258 4059 5547 7820 9324
1317 2344 4146 5676 7879 9420
1438 2998 4182 5717 8018 9479
1480 3040 4472 5728 8040 9511
1513 3154 4473 6091 8125 9646
1568 3218 4517 6122 8184 9815
1598 3395 4626 6243 8428 9905
1643 3596 4654 6299 8553 9977
1709 3612 4971 6395 8585
1741 3703 4976 6579 8617

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 761840
2nd Prize Rs.7000/- 94820
3rd Prize Rs.3500/-
15390 26238 26773 37819 59285
61145 61723 83204 83939 94410
4th Prize Rs.200/-
1500 1626 4461 4906 4988
5237 5656 7160 8097 8537
5th Prize Rs.100/-
0464 0545 2198 2367 4829
4895 6944 9710 9733 9816
6th Prize Rs.50/-
0010 1406 3270 4724 7109 9067
0098 1588 3275 5264 7422 9073
0228 1675 3407 5924 7484 9151
0241 1850 3634 5936 7500 9155
0315 1878 3641 5944 8054 9298
0437 2154 3751 6059 8161 9361
0488 2195 3816 6064 8548 9411
0629 2411 3866 6303 8646 9517
0635 2437 4064 6336 8714 9544
0695 2505 4157 6394 8729 9578
0729 2606 4288 6482 8754 9590
0760 2636 4383 6491 8847 9605
0879 2873 4564 6539 8850 9675
0963 2972 4566 6733 8888 9812
1037 3031 4597 6967 8904 9826
1046 3042 4664 7057 8906
1257 3267 4694 7081 8973
6th Prize Rs.50/-
0050 1797 3617 5319 7022 8498
0085 1800 3660 5517 7072 8555
0095 1818 3902 5680 7237 8594
0529 1875 3971 5750 7238 8646
0625 2036 4050 5873 7360 8689
0658 2287 4098 5882 7364 8705
0819 2297 4148 5883 7415 8948
0844 2316 4351 5894 7482 9058
0923 2539 4423 5954 7517 9060
1044 2625 4481 6157 7708 9083
1092 2847 4603 6308 7838 9360
1226 2912 4671 6347 8012 9448
1290 2945 4786 6590 8046 9727
1397 3194 4871 6695 8056 9820
1448 3216 5160 6771 8178 9957
1609 3295 5213 6874 8189
1751 3304 5280 6992 8469

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 558432
2nd Prize Rs.7000/- 93700
3rd Prize Rs.3500/-
14710 25360 36563 47282 47851
58915 69563 71687 82291 93423
4th Prize Rs.200/-
1068 1528 2149 2875 3049
5929 6965 7564 9112 9485
5th Prize Rs.100/-
0477 1136 2043 2297 3340
3395 5027 6629 8004 8370
6th Prize Rs.50/-
0068 1570 3765 4349 6670 8286
0072 1638 3806 4415 6784 8525
0075 1855 3843 4528 6806 8617
0218 2102 3873 4582 7022 8933
0376 2609 3895 4857 7048 9094
0387 2652 4039 5286 7056 9171
0638 2662 4104 5396 7097 9195
0708 2776 4105 5441 7128 9266
0715 2953 4116 5582 7397 9314
0722 2977 4141 5592 7580 9468
0871 3026 4182 5909 7647 9489
1004 3187 4185 6042 7784 9557
1146 3188 4203 6058 7789 9752
1395 3310 4239 6172 7910 9908
1488 3529 4255 6459 8080 9981
1495 3649 4283 6572 8175
1541 3659 4334 6642 8257
6th Prize Rs.50/-
0019 1597 3214 4799 6688 8335
0143 1641 3322 4821 6699 8645
0296 1658 3637 4908 6705 8708
0375 1883 3676 4923 6787 8734
0626 1887 3762 5062 6992 8858
0714 2244 3933 5100 7127 8962
0761 2257 3940 5193 7143 9013
0818 2283 4168 5495 7363 9292
0942 2317 4266 5603 7689 9300
1125 2336 4361 5649 7895 9369
1156 2381 4400 5808 7988 9465
1257 2491 4485 5834 8057 9510
1345 2582 4501 5950 8112 9612
1394 2617 4712 6022 8129 9814
1578 2626 4763 6351 8183 9976
1584 2675 4768 6371 8295
1595 2923 4770 6414 8307


# వర్గీకరణకు 'సుప్రీం' పచ్చజెండా

>> సూచించింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉపవర్గీకరణ కూడా అవసరమేనని అభిప్రాయపడింది. 6:1 మెజార్టీ తీర్పుతో ఇపుడు మాదిగరిజర్వేషన్ పోరాటసమితి పోరాటానికి న్యాయం జరిగినట్లు ఆ వర్గం భావిస్తోంది. రాష్ట్రాలు ఎస్సీ,ఎస్టీ కులాల్లో అత్యంత వెనుకబడిన కులాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే వీలు కలుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 2004లో ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రస్తుత ధర్మాసనం పక్కనపెట్టింది. ఆనాడు ఇవిచిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జరిగిన కేసులో ఉప వర్గీకరణను కొట్టివేసింది. ఎస్సీ ఎస్టీలు ఒక ప్రత్యేక వర్గానికి చెందినవారని వారికి కేటాయించిన రిజర్వేషన్లలో వర్గీకరణ చెల్లదని కొట్టివేసింది. అయితే ఆ తీర్పును ప్రస్తుత విస్తృత ధర్మాసనం పక్కనపెట్టింది. ఇదిలా ఉంటే ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతం వాల్మీకి, మజహబీ, సిక్కు సామాజికవర్గాలకు తొలిప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్‌ప్రభుత్వం చట్టంతెచ్చింది. ఎస్సీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చెల్లదని పంజాబ్ హరియాణా హైకోర్టు 2010లో తీర్పుచెప్పింది. 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్‌చట్టం ఉందని హైకోర్టు పేర్కొంది. షెడ్యూల్డు కులాల జాబితాలోకి ఏదైనా సామాజికవర్గం చేరాలన్నా, తొలగించాలన్నాపార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, అసెంబ్లీలకు కాదని సుప్రీంకోర్టు 2004లో తీర్పుచెప్పింద.ఇ దానేన పంజాబ్ హరియానా హైకోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. ప్రస్తుత ధర్మాసనంపై సిజెఐ జస్టిస్ చంద్రచూడ్‌తోపాటు బిఆర్ గవాయి, విక్రమ్‌నాథ్, బేలా ఎం త్రివేది, పంకజ్ మిత్తల్, మనోజ్‌మిశ్రా, సతీష్‌చంద్ర శర్మలుంటే వారిలో జస్టిస్ బేలా త్రివేది ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో ఉపకులాల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ వర్గీకరణను వ్యతిరేకించారు. చీఫ్‌జస్టిస్ తన తీర్పును రాయగా మిగిలిన నలుగురు అదే తీర్పును సమర్థించారు. అదేవిధంగా సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉపవర్గీకరణకు పంజాబ్, తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో తెచ్చిన చట్టాలను కూడా అనుమతించింది.ప్రస్తుతం రిజర్వేషన్లలో 15శాతం పొందుతున్న సామాజిక వర్గంలో ఇప్పటివరకూ రిజర్వేషన్ ఫలాలు పొందనివర్గానికి ప్రాధాన్యత ఇవ్వడంలో తప్పులేదని సుప్రీం అభిప్రాయపడింది. క్రమానుగతంగా వస్తున్న వివక్ష కారణంగానే ఈ వర్గాలు రిజర్వేషన్ ఫలాలు పొందలేకపోతున్నాయని, ఎదగలేకపోతున్నారని బెంచ్ అభిప్రాయపడింది. రాజ్యాంగంలోని 14వ అధికరణంకులాల ఉపవర్గీకరణను అనుమతిస్తోందని, ఒకప్రత్యేక వర్గానికిచెందిన కులాలుగా ఉంటే వాటిలో ఒక ఉపకులం ఫలాలు పొందకపోతుంటే వాటిని పరిశీలించాల్సిన అవసరం ఉందని చీఫ్‌జస్టిస్ తన తీర్పులో పేర్కొన్నారు. పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేసిన తీర్పుపై అప్పట్లో పంజాబ్‌ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇదే కేసుకు సంబంధించి మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మ ంద కృష్ణమాదిగ కూడా ఒక పిటిషన్ దారుగా ఉన్నారు. ఈ పిటిషన్లు విచారించిన ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీచేసింది. ఇపుడు చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలోనే విచారణ జరిపి ఫిబ్రవరిలో తీర్పును రిజర్వుచేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పువెలువరించింది. విచారణసమయంలో కేంద్రం కూడా ఎస్సీ ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థిస్తూ తన వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.



గురువారం న్యూఢిల్లీలో సమావేశం అనంతరం వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్‌ను ఆలింగనం చేసుకున్న ప్రధాని మోడీ

## విస్తరణవాదం కాదు.. అభివృద్ధి నినాదం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి కార్యాచరణప్రణాళికను భారత్ వియత్నాం దేశాలు ఆమోదించాయి. నిబంధనలకు లోబడి ఇండోపసిఫిక్‌ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని ప్రతిజ్ఞచేసాయి. మూడురోజుల భారత్ పర్యటనకు వచ్చిన వియత్నాం ప్రధాని ఫామ్‌మిన్‌చిన్‌తో ప్రధానిమోడీ గురువారం వివిధ అంశాలపై చర్చలుజరిపారు. ఇద్దరుప్రధానుల సమక్షంలో ఇరుదేశాల అధికారులు ఆరు అవగాహన ఒప్పందాలపై సంతకాలుచేసారు. వీటితోపాటు ఇరుదేశాలకు విస్తృత ప్రయోజనాలు కలిగేలా మరోమూడు ఇతర ఒప్పందాలకూ అంగీకారం కుదిరింది. మరోవైపు సముద్ర భద్రతను బలోపేతంచేసేందుకుగాను వియత్నాంకు 300 మిలియన్ అమెరికన్ డాలర్లు అందించాలనిభారత్‌నిర్ణయించింది. ఇరుదేశాల సెంట్రల్ బ్యాంకులమధ్య ఒప్పందంకుదిరింది. సమావేశం అనంతరం ప్రధానిమోడీ వియత్నాం ప్రధాని ఫామ్‌మిన్‌చిన్ నిర్వహించిన మీడియా సమావేశంలో యాక్ట్ ఈస్ట్, ఇండో పసిఫిక్ విజన్‌లోభాగంగా భారత్‌కు వియత్నాంకీలకభాగస్వామి అన్నారు. భారత్ అభివృద్ధిని మాత్రమే ప్రోత్సహిస్తుందని, విస్తరణ వాదాన్ని కాదని తెలిపారు. వియత్నాంకు భారత్ సహకారంఎ ప్పటికీ ఉంటుందని చెప్పారు.

# నేను కనిపిస్తే సిఎంకు కంటగింపు!

## మహిళల పట్ల వివక్ష మంచిది కాదు: సబితా ఇంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** శాసనసభలో తాను కనిపిస్తేనే సిఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిలబడినా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి తమపై చేసిన కామెంట్స్‌పై వారు తీవ్రంగా స్పందించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడారు. మేం ఇప్పటి వరకు ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశామని,వారు మహిళలకు అవకాశం ఇవ్వాలని అన్నారని సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. వైఎస్ఆర్,చంద్రబాబు,కెసిఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం ఇచ్చేవారని కొనియాడారు. కానీ సిఎం రేవంత్‌రెడ్డికి మాత్రం తాను సభలో కనిపిస్తేనే కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా ఉందని, సభలో 9 మంది మహిళలు సభ్యులుంటే మాట్లాడే అవకాశం రావట్లేదన్నారు.

చట్టసభల్లోనూ మహిళల పట్ల వివక్ష చూపటం సరికాదని, ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే మైకు ఇవ్వలేదన్నారు. సభలో జూనియర్ ఎమ్మెల్యేలు మమ్మల్ని హేళనగా మాట్లాడారని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కూడా మూడు కేసులు అయ్యాయని,సమాచారం లోపంతో మాట్లాడటం మంచిది కాదని పేర్కొన్నారు. తనకు అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# రేషన్ కార్డులకు ఓకే

>> సభ్యులుగా ఉంటారు. రేషన్‌కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్‌కార్డులను జారీ చేయాలని కేబినెట్ చర్చించింది. అర్హులైన వారికి తెల్ల రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. జిహెచ్‌ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క,శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ధరణి పోర్టల్‌ను భూమాతగా పేరు మారుస్తూ కేబినెట్ ఆమోదం. పైలట్ ప్రజెక్టుగా ఒక మండలాన్ని ఎంచుకోవాలని నిర్ణయించింది. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండ చరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారని, కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినెట్ సంతాప తీర్మానం ఆమోదించించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసిందని, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినెట్ ఆమోదించింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈషాసింగ్,నిఖత్ జరీన్,మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. నిఖత్ జరీన్‌కు,సిరాజ్‌కు గ్రూప్1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో మరణించిన ఇంటెలిజెన్స్ ఐజీ రాజీవ్ రతన్ కుమారుడు హరి రతన్‌కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. ఇటీవల విధి నిర్వహణలో చనిపోయిన అడిషనల్ డీజీ పి.మురళి కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి,ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు..దాదాపు రెండువేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలనురూపొందించాలని కేబినెట్ నిర్ణయంతీసుకుందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి తిరిగి పంపించిన ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి కేబినెట్ చర్చించిందని, తిరిగి ప్రొఫెసర్ కోదండరాం, అమీర్‌ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్ ఆమోదానికి పంపించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడుతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్,విద్యుత్ ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కేబినెట్ చర్చించిందన్నారు.

ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల శాఖ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలను కేబినెట్ అప్పగించిందన్నారు. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని తీసుకొని శివారు ప్రాంతాల్లోని శామీర్‌పేట చెర్వు నింపి,అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.

మొత్తం 15 టిఎంసీలను తరలించి, అందులో 10 టిఎంసీలతో చెర్వులు నింపి,మిగతా 5 టిఎంసీలనీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదకాబాద్‌లో మూసీ సుందరీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి మ.3.27
ఆరుద్ర ఉ.10.58
వర్జ్యం రా.11.28-1.08
దు.ఉ.8.30-9.22, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.00-6.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.

**వృషభం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రతిభాపాటలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**కర్కాటకం :** అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**కన్య:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరమైన కాలం. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** సంగీత సాహిత్యలపై ఆసక్తి చూపుతారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**మకరం:** పనులలో పురోగతి సాధిస్తారు. మిత్రులను కలిసి ఆనందంగా పొందుతారు.

**కుంభం :** మాటల చాతుర్యంతో చాలా వ్యవహారాలు చక్కదిద్దుతారు. వస్తు సేకరణ.

**మీనం :** విద్యా, సిరిసంపదలు పొందుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ధర్నా

>> తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీరుపై బిఆర్ఎస్ సభ్యులు మండిపడ్డారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని సిఎం నికృష్టంగా మాట్లాడారని కెటిఆర్ మండిపడ్డారు. మహిళలను నమ్ముకుంటే ముంచుతారని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడటం శోచనీయమన్నారు. ఈ ముఖ్యమంత్రి అన్‌ఫిట్ ముఖ్యమంత్రి అని కెటిఆర్ విమర్శించారు. మరోవైపు సభాపతి నల్ల డ్రెస్‌తో రావడంపై హరీశ్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమకు మద్దతుగా నల్లడ్రెస్‌తో వచ్చిన స్పీకర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

**బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనలు**

ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి బిఆర్ఎస్ పిలుపునిచ్చింది. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేదన్నారు. ఇద్దరు సీనియర్ మహిళా సభ్యులపై అహంకారంతో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరి మనసులను నొప్పించాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం,అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజమంతా ముక్తకంఠతో ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో నేడు సిఎం స్పెషల్ మీటింగ్

## హాజరుకానున్న 30వేల మంది ఉపాధ్యాయులు

## ఎల్‌బీ స్టేడియంలో జరగనున్న సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకి జూన్ నెలలో పదోన్నతులను కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులు పదోన్నతులు పొందారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ)లుగా స్కూల్ అసిస్టెంట్స్ నుంచి గెజిటెడ్ హెడ్మాష్టర్స్‌గా, ఎస్‌జీటీ నుంచి ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందారు. అలాగే భాషా పండిట్స్, పీఈటీలకి ఎస్‌ఏలుగా అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించారు. ఇలా మొత్తంగా సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులకి ప్రభుత్వం పదోన్నతులను కల్పించింది. ఈ నేపథ్యంలో విద్యా శాఖ కూడా ఇప్పటి వరకు తన వద్దనే ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు(శుక్రవారం) పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో మాట్లాడాలని భావించారు. ఏర్పాట్లు చేయాలని సీఎం విద్యా శాఖ అధికారులను ఆదేశించడంతో.. ఎల్‌బీ స్టేడియంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఇప్పటికే రాష్ట్రంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకి సీఎంతో సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు(డీఈవో) చేరవేశారు. వారు హైదరాబాద్‌కి రావడానికి ప్రత్యేకంగా రవాణా సౌకర్యం కూడా కల్పించారు. ఎల్‌బీ స్టేడియంలో నేడు మధ్యాహ్నం 3 గంటలకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని ప్రాథమిక విద్య ఎలా ఉండాలని ప్రభుత్వం భావిస్తుందో.. అందుకు ఉపాధ్యాయులు ఏ రకమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆశిస్తుందో నేడు జరిగే సమావేశంలో ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే వారికి ఉండే ఇబ్బందులను, సమస్యలను కూడా సీఎం తెలుసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# స్కిల్ యూనివర్సిటీ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

## ప్రతి జిల్లాలో డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు

## యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం : మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** స్కిల్ యూనివర్సిటీ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గురువారం అసెంబ్లీలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంచి ఆశయంతోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. యువతను ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువతను గొప్ప మానవ వనరులుగా తీర్చిదిద్దుతామనీ, ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయ ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తామన్న మంత్రి శ్రీదర్ బాబు ప్రతీ జిల్లాలో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వృత్తిపరంగా కూడా కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగుల స్కిల్‌ను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దాదాపు 40 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి బీజేపీ, ఎంఐఎం సభ్యులు చేసిన సూచనల మేరకు యంగ్ ఇండియా తెలంగాణ స్కిల్ యూనివర్సిటీగా మార్పు చేశామనీ, దీనిని పటిష్టంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అనంతరం యంగ్ ఇండియా తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

### శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు.. నేడు సభలో చర్చ

రాష్ట్రంలోని యువతకి నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యేకంగా ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసన మండలిలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-2024 బిల్లును మంత్రి శ్రీధర్ బాబు గురువారం సాయంత్రం శాసనమండలిలో ప్రవేశ పెట్టారు. బిల్లుపై శుక్రవారం చర్చించనున్నట్టు ప్రకటించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను శుక్రవారవారికి వాయిదా వేశారు. శాసనమండలి సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకి ప్రారంభం కాగానే ప్రత్యేక ప్రస్తావనలు, పిటిషన్లకి మండలి ఛైర్మన్ అనుమతించారు. పలువురు సభ్యులు తమ పిటిషన్లను, ప్రత్యేక ప్రస్తావనలను సభలో పెట్టారు. ఉదయం 12 గంటలకి సభను వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం 3.20 గంటలకి సభ ప్రారంభం కాగానే ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లును సభలో ప్రవేశ పెట్టారు. శుక్రవారం బిల్లుపై చర్చిద్దాని తెలిపిన మండలి ఛైర్మన్.. సభను శుక్రవారానికి వాయిదా వేశారు. రాష్ట్రంలో యువతని నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి.. వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

# సోనియాగాంధీ కోరిక మేరకే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరా

## పదవుల కోసం కాదు, నేను రాజీనామా చేసినప్పుడు రేవంత్ టిఆర్‌ఎస్‌లోనే ఉన్నారు: హరీశ్‌రావు ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదని, సోనియాగాంధీ కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాము తప్ప, పదవుల కోసం కాదని మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాకు మంత్రి పదవి వచ్చినప్పుడు రేంత్‌రెడ్డి టిఆర్‌ఎస్‌లోనే ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ 2005 జులై 4వ తేదీన మంత్రి పదవికి రాజీనామా చేసిన సమయంలో మీడియాతో మాట్లాడిన వీడియోలను జతపరిచారు. తనకు మంత్రి పదవి వచ్చినప్పుడు రేవంత్‌రెడ్డి బిఆర్‌ఎస్‌లోనే ఉన్నారని, ఆ ఊరేగింపులోనూ పాల్గొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు కూడా తన వెనకే ఉండి నిక్కినిక్కి చూశారని అన్నారు. ఇదంతా నీ కళ్ల ముందు జరిగిందే కానీ, ఇవేమి తెలియనట్లు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆక్షేపించారు. పదవులు,విలువల గురించి మాట్లాడే హక్కు రేవంత్‌రెడ్డికి ఎక్కడిదని ప్రశ్నించిన ఆయన తెలంగాణ ఉద్యమంలో పదవులను గడ్డిపోచలుగా త్యజించిన చరిత్ర తమదని అన్నారు. పూటకో పార్టీ మారిన రాజకీయ చరిత్ర,పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర రేవంత్‌రెడ్డిది అని మండిపడ్డారు. రేంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటికీ హుందాగా ప్రవర్తించడం లేదని ఆక్షేపించారు. చీఫ్ మినిస్టర్‌గా కాకుండా,చిల్లరగా మాట్లాడే చీప్ మినిస్టర్‌గా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ఇది 30 యేళ్ల పోరాట ఫలితం

## సుప్రీంకోర్టు తీర్పుపై మంద కృష్ణ మాదిగ భావోద్వేగం

## నరేంద్ర మోడీ, చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

## వర్గీకరణ పూర్తయ్యే వరకు నియామకాలు చేపట్టొద్దు



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మంద కృష్ణ మాదిగ భావోద్వేగానికి లోనయ్యారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు ధన్యవాదాలు తెలుపుతూ మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 30 యేళ్లుగా పోరాటం చేస్తోందని.. ఎంతోమంది నేతలు ప్రాణాలు కోల్పోయారన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామని వివరించారు. వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఎస్సీ వర్గీకరణపై సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం 6:1 తేడాతో తీర్పు వెలు వరించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలి పారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికిం చిందని తెలిపారు. ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని పేర్కొ న్నారు. ప్రత్యేకంగా మోడీ, అమిత్‌షా, వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణకు కృషి చేసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమవైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ నియా మకాల్లో అమలుచేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబం ధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫి కేషన్లు ఇవ్వాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసు కోవాల్సిన అవసరం ఉందని, రీ నోటిఫికేషన్లు ఇవ్వాలని మంద కృష్ణమాదిగ కోరారు.

'ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఎమ్మార్పీఎస్ నేతలకు ఈ విజయం అంకితం చేస్తున్నాం. ప్రక్రియ వేగవంతానికి చొరవ తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు. ఏనాడైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబరు 5న చెప్పా. అధర్మం తాత్కాలికమైనా.. ధర్మమే గెలుస్తుందని చెప్పా. మాకు అనుకూలంగా తీర్పునిచ్చిన జడ్జీలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఉమ్మడి ఎపిలో ఎస్సీ వర్గీకరణ చేసింది సీఎం చంద్రాబే. ప్రస్తుతం అనుకూల తీర్పు వచ్చిన సందర్భంలోనూ సీఎంగా ఉన్నది ఆయనే. ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఆయన వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు వచ్చేవికాదు. న్యాయం బతికిందంటే ఆ రోజు చంద్రబాబు తీసుకొచ్చిన చట్టం వల్లే. వర్గీకరణ పూర్తయ్యే వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నా' అని మంద కృష్ణ మాదిగ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎంతో కాలంగా కోర్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై గురువారం సుప్రింకోర్టు కీలక తీర్పుపై కేంద్ర మంత్రి స్పందించారు. ఏడుగురు సభ్యులలో ఆరుగురు సభ్యులు వర్గీకరణకు స్పందించారు. ఈ తీర్పుపై కేంద్రమంత్రి మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగస్తున్నామన్నారు.

### షెడ్యూల్ కులాల అభ్యున్నతి బిజెపితోనే సాధ్యం : ఎంపి డికె అరుణ

దేశంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి, అభ్యున్నతి బిజెపితోనే సాధ్యం అని ఎంపి డికె అరుణ అన్నారు. సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగను గత ప్రభుత్వాలు మోసం చేస్తే ఇచ్చిన మాటను బిజెపి నిలుపుకుందని సగర్వంగా చెబుతున్నానన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda పార్వతీపురం బ్రాంచ్ (ISO-9001-2000), డి.నెం.22-2, రాజీవ్ మార్గ్, లక్ష్మణ్ లాడ్జి ప్రక్కన, పార్వతీపురం - 535501, ఆంధ్రప్రదేశ్.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీతలు: శ్రీ బందారు వెంకటేష్,** తండ్రి : బందారు సత్యనారాయణ, డి.నెం. 11-24/10, వార్డు నెం.21, బ్లాక్ 11, టౌన్ నాయుడు వీధి, పార్వతీపురం - 535501. **శ్రీ బందారు వెంకటేష్,** తండ్రి : బందారు సత్యనారాయణ, 5-2-4, మాదిరెడ్డి వారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533001. **హామీదారు: శ్రీ బందారు శ్రీనివాస్,** తండ్రి : బందారు సుబ్బారావు, 4-1-121/115/ఎ, వివిఎస్‌టి కాలనీ, నాచారం (సబ్ ఆఫీస్), ఉప్పల్ పోస్ట్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500076. **విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, పార్వతీపురం బ్రాంచ్, పార్వతీపురం, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - టెర్మ్‌లోన్ (హోమ్‌లోన్ - 39100600005582) ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేది.06-07-2024**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది. 04-07-2024** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.04.07.2024** నాటికి **రూ.12,88,582.83 పై** (అక్షరాల పన్నెండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) + **తేది.05-07-2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విజయనగరం జిల్లా, పార్వతీపురం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, పార్వతీపురం సబ్ డివిజన్, పార్వతీపురం మున్సిపాలిటీ, పార్వతీపురం గ్రామం, 21వ వార్డు, 11వ బ్లాకు, టౌన్ నాయుడు వీధి దక్షిణం వరుస, పార్వతీపురం మున్సిపాలిటీ ద్వారా బిల్డింగ్ ప్లాన్ ఆమోదం నెం. B.A.No.91/2008/G1 కలిగి ఉన్న పార్వతీపురం గ్రామ రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే నెం.348/9బిపార్ట్ లోని 63 చు॥గు॥లు (52.92 చు॥మీ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం ఏరియాలో ఆర్‌సిసి క్రింది అంతస్తు నందు 567 చు॥అ॥లు (51.03 చు॥మీ॥లు) ఏరియాతో మరియు ఆర్‌సిసి మొదటి అంతస్తు నందు 567 చు॥అ॥లు (51.03 చు॥మీ॥లు) ఏరియాతో, బిల్డింగ్ మున్సిపల్ అసెస్మెంట్ నెం.1091008085, వాటర్ కనెక్షన్ అసెస్మెంట్ నెం.1091002840, ఎస్.సి.నెం.16925, డోర్ నెం.11-24/10తో గల భవనం యావత్తు ఆస్తి **కొలతలు : తూర్పు నుండి పడమర :** 13.1/2 అ॥లు (4.11 మీ॥లు) వెడల్పు, **ఉత్తరం నుండి దక్షిణం:** 42 అ॥లు (12.81 మీ॥లు) పొడవు. **హద్దులు : తూర్పు :** అదాల జనార్ధనరావు గారి ఆర్‌సిసి భవనం ఉమ్మడి గోడ, **దక్షిణం :** అద్దాల పద్మాకరరావు గారి ఆర్‌సిసి భవనం ఉమ్మడి గోడ మరియు అద్దాల కృష్ణ గారి పెంకుటిల్లు ఉమ్మడి గోడ, **పడమర :** సర్వరాపు రమణ మూర్తి గారి ఆర్‌సిసి భవనం ఉమ్మడి గోడ, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు యొక్క సైడు కాలువ.

**(సేల్ డీడ్ దాఖ్యుమెంట్ నెం.1542/2018, తేది.19.04.2018 ప్రకారం)**

**తేది : 01-08-2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పార్వతీపురం బ్యాంక్ ఆఫ్ బరోడా


# నీటి వనరుల భద్రత అత్యంత కీలకం

## గనుల తవ్వకాల ప్రాంతాల్లో జల సంరక్షణపై దృష్టి సారించండి

## పిఎస్‌యులకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సూచన

## కేంద్రమంత్రిని కలిసిన ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జలవనరులను కాపాడుకున్నప్పుడే భవిష్యత్తులో నీటి కొరత నుంచి బయటపడేందుకు వీలుంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బొగ్గు, లిగ్నైట్ గనుల వద్ద జలవనరులను గుర్తించడం, వాటిని పర్యావరణానుకూలంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ, గనుల పిఎస్‌యుల కోసం విధివిధానాలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థలు, జిల్లా పరిపాలనాధికారులు, గ్రామపంచాయతీలకు సమన్వయంతో ఈ కార్యక్రామన్ని ఈ పథకాన్ని విజయ వంతంగా అమలు చేయాలని సూచించారు. 2022లో కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన మిషన్ అమృత్ సరోవర్ పథకానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఇది సిఐఎల్, ఎన్‌ఎల్‌సి వంటి పిఎస్‌యుల, సిఎస్‌ఆర్ యాక్టివిటీలో భాగంగా ఈ కార్యక్రమం జరగనుంది.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జలమే జీవన, విలువైన ప్రకృతి వనరైన, నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గనుల నుంచి వచ్చే నీటి సద్వినియోగం చేసుకోవడం ద్వారా సవాళ్లను అవకాశాలుగా మార్చుకునేందుకు వీలుందన్నారు. గనుల తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరం అన్నారు. ఇందుకోసం బొగ్గు, లిగ్నైట్ గనుల ప్రభుత్వ రంగ సంస్థల చొరవ తీసుకోవడాన్ని కిషన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబె, బొగ్గుశాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనాతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంలో పది వ్యూహాత్మకంగా కీలకమైన గనులకు వెస్టింగ్ ఆర్డర్స్‌ను కేంద్ర మంత్రి అందజేశారు. అంతకుముందు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఆస్ట్రే లియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత్- ఆస్ట్రేలియాల మధ్య బొగ్గు, ఖనిజాలకు సంబం ధించిన అంశాల మధ్య జరిగిన ఒప్పందాలు రానున్న రోజుల్లో ఈ భాగస్వామ్యాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు పరస్పర సహకారం తదితర అంశాలపై చర్చించారు.

# కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అనారోగ్యంతో మంచం పట్టిన ఓ వృద్ధు రాలిని వీధికుక్కలు పీక్కుతిన్నాయి. వృద్ధురాలి అవయవాలను కుక్కల మంద పీక్కుతినడం అందరిని కలచివేసింది. వీధికుక్కల దాడిలో వృద్ధురాలు మృత్యువాత పడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాలో చోటుచేసుకుంది. పిట్ల రాజ్యలక్ష్మి(75) కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమయింది. వృద్ధురాలికి సంబంధించి ప్రతినిత్యం స్నానం చేయించడం, తినిపించడం వంటి సేవలు కుటుంబసభ్యులు చేస్తున్నారు.

కుటుంబసభ్యులు నివాసం ఉండే పక్కగదిలో రాజ్యలక్ష్మిని ఉంచి సపర్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారంరాత్రి వృద్ధురాలిపై కుక్కలు దాడిచేసి చంపేశాయి. గది తలుపు కొంచెం తెరిచి ఉండడంతో ఈ దారుణం జరిగిందని భావిస్తున్నారు. గురు వారం ఉదయం లేచి చూసేసరికి రాజ్యలక్ష్మి చనిపోయి ఉండడంతో కుటుంబ సభ్యులు విలపించారు. దాడిచేసిన కుక్కల్లో ఓ కుక్కను గ్రామస్తులు కొట్టి చంపేశారు. మరికొన్ని కుక్కలకు కూడా రక్తపు మరకలు కనిపించాయి. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహన్ని పోలీసులు పరిశీలించారు.



# గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి మంత్రి జూపల్లి బుజ్జగింపులు

## తిరిగి బిఆర్‌ఎస్ గూటికి చేరతారనే నేపథ్యంలో భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భేటీ అయ్యారు. బండ్ల తిరిగి బీఆర్‌ఎస్‌లోకి వెళ్తారనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో ఆయనను బుజ్జగించేందుకు మంత్రి జూపల్లి వెళ్లినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బండ్ల గత నెలలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే, బండ్ల తాజాగా బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో భేటీ కావడంతో ఆయన పార్టీ మారతారనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మంత్రి జూపల్లి బండ్ల ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, కాంగ్రెస్‌లో చేరిన అనంతరం ఎమ్మెల్యేకు స్థానికంగా సమస్యలు ఎదురయ్యాయని తెలుస్తోంది. దీంతో తాజాగా ఎమ్మెల్యే బీఆర్‌ఎస్‌లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ ముఖ్య నేత ఒకరు వెల్లడించారు. దీంతో బీఆర్‌ఎస్‌ను వీడిని మరికొందరు ఎమ్మెల్యేలు సైతం తిరిగి కాంగ్రెస్‌ను వీడి సొంత గూటికి వెళతారనే ప్రచారం ఊపందుకుంది.

## వైబ్రెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య


**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** హన్మకొండలోని నక్కలగుట్టలో వైబ్రెంట్ జూనియర్ కాలేజిలో ఎంపిసి ఫస్టియర్ విద్యార్థిని ఏనుముల భవాని బుదవారం అర్ధరాత్రి కాలేజిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థి ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామం నుంచి కాలేజి హాస్టల్‌లో విద్యనభ్యసిస్తుంది. మృత దేహాన్ని ఎంజిఎం మార్చులో ఉంచారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా విద్యార్థిని కుటుంబ సభ్యులు, బందువులు, ఎంజిఎం చేరుకొని దు:ఖసాగరంలో మునిగిపోయారు. కళాశాల వద్ద ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# భూమికి భూమి ఇవ్వలేదు

## ఆందోళనకు గురై రైతు హఠాన్మరణం

**గజ్వేల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో భూమికి భూమి ఇస్తామని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, కెనాల్ కోసం నాలుగు ఎకరాల భూమిని తీసుకొని మరో చోట భూమి ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురైన రైతు హఠాత్మరణం చెందిన సంఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ముట్రాజ్‌పల్లిలో చోటుచేసుకుంది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన రైతు బోండ్ల పోచయ్యకు చెందిన సర్వే నెం.332లో గల నాలుగు ఎకరాల భూమిని గత ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, కెనాల్ కోసం తీసుకుంది. రైతు పోచయ్యకు ఎకరానికి 12 గుంటల చొప్పున ఇస్తామని చెప్పి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తింపుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆర్‌ఐని కలిసిన రైతు పోచయ్య కలువగా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. దీంతో పోచయ్యకు ఛాతిలో నొప్పిరావడంతో గజ్వేల్‌లోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా వైద్యులు పరీక్షించి ఆర్‌విఎం ఆసుపత్రికి తీసుకెళ్లమని చెప్పడంతో అక్కడికి తీసుకొని పోగా అర గంటలో మృతిచెందాడు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పని కాక పోవడం వల్లే మానసిక ఒత్తిడికి గురై గుండె పోటుతో మరణించాడని గ్రామస్తులు తెలిపారు. పోచయ్య మృతితో అతని భార్య పిల్లలు రోడ్డున పడ్డారని, వారి భూమిని వారికి ఇప్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పార్లమెంట్ లాబీలో వాటర్ లీక్!



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశరాజధాని ఢిల్లీ భారీ వర్షాలతో అతలాకుతలం అయింది. ఈ వానల కారణంగా పలుప్రాంతాలు కూడా జలమయం అయ్యాయి. మెట్రో సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. పార్లమెంటు లాబీలో కూడా వర్షపునీరు లీక్ అవుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎంపి మాణిక్యం ఠాగూర్ పార్లమెంటు లాబీలో వర్షపునీరు లీక్ అవుతుంటే కింద బకెట్లు ఉంచిన దృశ్యాలను తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలోషేర్‌చేసారు. బయట పేపర్‌లీక్, లోపల వాటర్ లీక్ అంటూ ట్యాగ్‌లైన్ జోడించారు. పార్లమెంటు లాబీలో నీటి లీకేజి జరిగింది. ఏడాది క్రితమే అందుబాటులోకి వచ్చిన కొత్తభవనంలోని సమస్యలను ఈ దృశ్యం అద్దంపడుతోందని, దీనిపై పార్లమెంటులో వాయిదా తీర్మానం ప్రవేశపెడతానని కాంగ్రెస్ ఎంపి ఠాగూర్ అన్నారు. సెంట్రల్ విస్టాప్రాజెక్టులో భాగంగా కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. గత ఏడాది దీనిని ప్రారంభించారు. ఇదిలా ఉంటే ఇటీవల పోటీపరీక్షల్లో ప్రశ్నా పత్రాల లీకేజిల వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం రేపిన సంగతి తెలిసిందే. నీట్ ప్రశ్నా పత్రం లీకేజిపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది. యుజిసినెట్ పరీక్షలో అక్రమాలు చోటుచేసుకున్నాయని గుర్తించడంతో దాన్ని రద్దుచేసిన సంగతి తెలి సిందే. వీటిని ఉద్దేశించే కాంగ్రెస్‌స్పందించింది.


Tele : 23019269

**By Regd Post**

Additional Directorate General
Discipline and Vigilance (DV-2)
Adjutant General's Branch
Integrated HQ of MoD (Army)
Sena Bhawan P.O
New Delhi-110011

C/06270/SC/921/19(40)/AG/DV-2

05 July 2023

MS-15782Y Captain Perraju Dinavahi
S/o Dinavahi China Hanumanta Rao,
Plot No. 15, Om Sai Nagar,
Jillellaguda, Meerpet, Saroornagar
Hyderabad 500097
Mobile : 8885786868
E-mail : perrjaud@gmail.com

**SHOW CAUSE NOTICE FOR TERMINATION OF SERVICE IN ACCORDANCE WITH ARMY ACT SECTION 19 READ WITH ARMY RULE 14 : MS-15782Y CAPTAIN PERRAJU DINAVAHI OF MILITARY HOSPITAL, SECUNDERABAD**

1. WHEREAS, you were granted Short Service Commission in the Army Medical Corps and were taken on strength of Military Hospital, Secunderabad on 24 April 2008.

2. AND WHEREAS, while posted to Military Hospital, Secunderabad, you submitted an application for resignation on 10 June 2008 and while the same was under process you illegally absented yourself without leave with effect from 18 June 2008.

3. AND WHEREAS, an Apprehension Roll was issued to the Civil Police authorities on 19 June 2008 for your apprehension and further handing you over to Military Authorities.

4. AND WHEREAS, a Court of Inquiry was held to inquire into the circumstances under which you absented yourself without leave and the said Court of Inquiry declared you deserter with effect from 18 June 2008.

5. AND WHEREAS, on 26 January 2016 you were apprehended after a period of seven years and seven months by the Bureau of Immigration at Rajiv Gandhi International Airport, Hyderabad, when you returned from USA on the basis of Look Out Circular (LOC) dated 06 January 2015 issued against you.

6. AND WHEREAS, upon apprehension you reported to Military Hospital, Secunderabad for initiation of disciplinary proceedings against you, however, subsequent to the completion of pre-trial proceedings, you did not report for the General Court Martial scheduled to be assembled on 28 August 2017 in your respect and again deserted.

7. AND WHEREAS, the Bureau of Immigration Rajiv Gandhi International Airport, Hyderabad claimed that you reached Rajeev Gandhi International Airport on 15 March 2017 with a new passport and you were cleared to immigrate based on your false pretext of having received telephonic clearance from one Colonel Raja Shekhar of Military Hospital Secunderabad. Thus, you deceived the Bureau of Immigration official and departed.

8. AND WHEREAS, an Apprehension Roll was initiated by the unit on 08 September 2017 and a Court of Inquiry was held on 15 November 2017, which declared you a deserter again with effect from 15 March 2017. Now, a total commutative period of 14 years has elapsed since you deserted the service.

9. AND WHEREAS, the facts of the case were placed before the Chief of the Army Staff who is satisfied that trial by Court Martial is inexpedient and impractical and is of the opinion that due to your continued unauthorised and illegal absence as mentioned in the preceding paragraphs, your further retention in service is undesirable.

10. NOW THEREFORE, in accordance with the directions of the Chief of the Army Staff, you are hereby informed and on his behalf called upon to submit your defence, if any, in writing as to why your services should not be terminated in accordance with the provisions of Section 19 of Army Act, 1950, read in conjunction with Rule 14 of Army Rules, 1954.

11. In case no reply is submitted by you within 30 days of receipt of the Show Cause Notice, it will be presumed that you have nothing to state in your defence and action as deemed appropriate will be taken ex-parte.

12. A copy of declaration of Court of Inquiry made under Army Rule 183 (2) is enclosed herewith for your reference.

Sd/-xxxxxx
(Munish Matta)
Col
Offg Brig D&V (A)
For the Chief of the Army Staff

Encl: As stated above.

వార్త


దుష్టులు తమ తప్పులను దాస్తారు, మంచివాళ్లు తమ తప్పుల్ని తొలగించుకుంటారు.

-హెచ్. లాంగ్‌ఫెలో

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికీ సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పొచ్చు. ఫలితంగా ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్న మొన్నటి వరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. రకరకాల వ్యాధులతో కుప్పకూలిపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోయాయి. డయాలసిస్ కేంద్రాలు ఎన్నిపెట్టినా సరిపోవడం లేదు. వయసుతో సంబంధం లేకుండా ఇరవైయేళ్లలోపు ఉన్న యువకులు కూడా గుండెపోటుకులోనై క్షణాల్లో ప్రాణాలు వదులుతున్నారు. కేన్సర్ వ్యాధి విజృంభించిపోతున్నది. చికిత్స కొంతవరకు అందుబాటులోకి వచ్చినా వ్యయం భరించడం మాత్రం సామాన్యులకు అలవికావడం లేదు. ఇక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్ గున్యా ఒకటేమిటి రకరకాల వ్యాధులు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా సీజన్ మారినప్పుడల్లా ఈ వ్యాధుల విజృంభణ పెరిగిపోతున్నది. డెంగ్యూ వ్యాధి ఇటీవల విజృంభించినట్లు వార్తలు అందుతున్నాయి. ఆదివారం ఇంటర్ విద్యార్థి ఒకరు ఈ వ్యాధి సోకిన మరుసటి రోజే ప్రాణాలు వదిలాడు. తెల్లకణాలు పడిపోయిన కారణంగా ఆ విద్యార్థి మరణించినట్లు డాక్టర్లు చెబుతున్నారు. అయితే వీటిల్లో కొన్ని వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం, హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు. ఇవి ఇప్పుడు కొత్తగా చెప్తున్న విషయం కాదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. ఇందులోని వాస్తవాలు ప్రజలకు కూడా తెలియంది కాదు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, ఒక నెలలోనో పెరిగేదీ కాదు. బాల్యం నుంచి మంచి పోషక విలువలైన పౌష్టి కాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాది మంది నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటించేవారి సంఖ్య కోట్లల్లో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుం ది? ఎక్కడ నుంచి వస్తుంది? మరోపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమిత మవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యం అదుపు తప్పిపోతుందనే చెప్పొచ్చు. ముఖ్యంగా వర్షాలు ఆరంభమై చలికాలం వస్తుందంటే దేశంలో ఢిల్లీతో సహా ఎన్నో నగరాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకున్న సందర్భాల్లో పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఢిల్లీయే కాదు దేశంలోని అనేక నగరాలు, పట్టణాలు, వాయు, నీటి కాలుష్యాలతో అతలాకుతలమవుతున్నాయి. వాయుకాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నా లు అంతగా సఫలీకృతం కావడం లేదు. ఇంకొకపక్క కల్తీ ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నది. ఈ కల్తీ ఆహారాలతో దేశంలో కోట్లాది మంది వివిధ రకాల జబ్బులకు గురవుతున్నారు. ఇక ధూమపానం కూడా కేన్సర్ లాంటి జబ్బులను పెంచేందుకు తనవంతు కృషిచేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండకపోతే ఊపిరితిత్తులు, గొంతు స్వరపేటిక కేన్సర్ నుండి తప్పించుకోలేవని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే దీనిపై అవగాహన పెంచేందుకు అవసరం మేరకు ప్రయత్నాలు జరగడం లేదు. మద్యపానం కూడా ప్రజారోగ్యంపై హాని కలిగిస్తుందన్న విషయం పెద్దలకు తెలియంది కాదు. ప్రధానంగా చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి ఆదాయాన్ని పెంచుకునే పెద్దలు దానివల్ల కలుగుతున్న అనర్థాలు ముఖ్యంగా ప్రజారోగ్యానికి జరుగుతున్న హానిని పణంగా పెట్టిధనా ర్జన చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇలాంటి ఎన్నో ప్రజారోగ్యానికి కారణాలవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. పెరుగు తున్న అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వరంగంలోని ఆస్పత్రులను, సిబ్బందిని పెంచడంతోపాటు, కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.



అరిస్టాటిల్

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### నరకాలుగా మారుతోన్న నగరాలు

ఢిల్లీ నడిబొడ్డున పేరు మోసిన ఒక కోచింగ్ సెంటర్‌లో వరదనీటిలోమునిగి ముగ్గురువిద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంతబాధాకరం. సివిల్‌సర్వీస్ పరీక్షలకు మంచి కోచింగ్ సెంటర్‌గా ఆ సంస్థకు దశాబ్దాల చరిత్ర ఉంది. రాజధాని నగరంలో ఉన్న ఆ సెంటరు నిబంధనలకు వ్యతిరేకంగా భవనం బేస్‌మెంట్‌లో లైబ్రరీ నిర్వహిస్తోంది. విద్యార్థులుముగ్గురూ అందులో చిక్కుకుని మరణించిన వారే. బేస్‌మెంట్‌ని పార్కింగుకోసం, లేదా స్టోర్‌రూమ్‌గా మాత్రమే వినియోగించాలని ఒక నిబంధన. దాన్ని లైబ్రరీగా మార్చి సొమ్ము చేసుకోవడం ఆ సంస్థ కక్కుర్తి. అలా ప్రాణాపాయం కలిగే అవకాశం ఉన్నా నిబంధనల్ని అతిక్రమించినా పట్టనట్టు వ్యవహరించడం, లేదా లంచాలు తినిఉపేక్షించడం నగరపాలక సంస్థనిర్వాకం. సంస్థ నిర్వాహకులైన వారిజోలికి ఎవరూ వెళ్లలేదు. ఇదీ పరిస్థితి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### పనులు వేగవంతం కావాలి!

**అమరావతి** రాజధాని రైలుమార్గానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, ఆపై సంబంధిత డిపిఆర్ సిద్ధంగా ఉందని రైల్వే అధికారులు ప్రకటించడం రాష్ట్ర రాజధాని నిర్మాణానికి మరో అడుగుపడినట్లే. అయితే పనులు వేగవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు రైల్వేశాఖతో పూర్తి సమన్వయంతో పని చేయాలి. ఎక్కడా ఎటువంటి అవాంతరాలు రాకుండా అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి ప్రాజెక్టులు సాకారంఅవుతాయి. ఇదేసందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజధానికి కొత్త రైలు మార్గంతో అన్ని వైపుల నుంచి ఇప్పటికే ఉన్న రైలు మార్గాలకు అనుసంధానం చేయాలి. ఈ దిశగా సమగ్ర సర్వే చేపట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అమ్మకు అక్షరమాల

అమ్మ ప్రేమ అనంతం అంటే అతిశయోక్తికాదు. నవమాసాలు మోసి, కనిపెంచి, విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యతతో సఫలీకృతులవుతారు. రెండక్షరాల అనురాగానికి హద్దులుండవు. తల్లి వయో భారంతో తుదిశ్వాస ఎంత బాధలోకి నెడుతుందో అనుభవపూర్వకంగా తెలిసింది. అలాంటి వారిని తరతరాలుగా గుర్తుంచుకుంటారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### రాయల్టీ రాష్ట్రాల హక్కు

**మైనింగ్,** ఖనిజ కార్యకలాపాలపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకున్నదని సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం గురువారం వెలువరించిన తీర్పు చారిత్రాత్మకమైనది. తీర్పుతో పదమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అతిపురాతనమైన కేసు పరిష్కృతంకావడం మరోరికార్డు. రాయల్టీ అనేది పన్నువంటిది కాదని, రాయల్టీని విధించే అధికారం రాష్ట్రాలకు ఉన్నదని ధర్మాసనం స్పష్టం చేయడం ఫెడరలిజానికి బలంచేకూర్చే అంశం. ఖనిజాలను కలిగి ఉన్న భూమిపై రాయల్టీని వసూలు చేసే రాష్ట్ర ప్రభుత్వ హక్కును ఈ తీర్పులో భాగంగా సుప్రీంకోర్టు సమర్థించింది. అక్కడి ప్రభుత్వాలు ఇప్పుడు తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైనింగ్ కంపెనీలపై అదనపు సుంకాలు వసూలు చేసేందుకు దీని ద్వారా అవకాశం ఏర్పడుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కేరళకు ఆపన్న హస్తం అందించాలి

**దేవభూమి** కేరళకు ప్రకృతి విపత్తులు కొత్తేమీకాదు. కొండచరియలు విరిగి నదిలోపడి బురద మట్టి నీటి ప్రవాహం ఊళ్లను ముంచెత్తిన వయనాడ్ విపత్తు మాత్రం అతిపెద్ద విపత్తు. ఊళ్లు ఆనవాలు లేకుండా మారిపోయాయి. కొండరాళ్లు, బురద మట్టితో నిండిపోయాయి. ఈఘటనలో 270మందికి పైగా మృతదేహాలను వెలికితీశారు. మృతులసంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇంత భారీస్థాయిలో వర్షబీభత్సం జరుగుతుందని వాతావరణ శాఖ కూడా అంచనా వేయలేకపోయింది. బాధితులను ఆదుకోవడానికి ప్రముఖ వ్యాపారవేత్తలు, కార్పొరేట్ సంస్థలు క్రికెటర్లు, సినిమా హీరోలు ఆర్థికంగా సహాయం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టిటిడి ధర్మకర్తల మండలిని పునరుద్ధరించాలి

**తిరుమల** క్షేత్రానికి సంబంధించి ముఖ్యమైన విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ధర్మకర్తల మండలి కీలకపాత్ర పోషిస్తుంది. భక్తులకు నాణ్యమైన సేవలు, పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తారు. మండలి పునరుద్ధరణ ద్వారా, ఈసేవలు మరింత ప్రామాణికంగా, సమర్థవంతంగా నిర్వహించబడతాయి. నిధుల సక్రమ నిర్వహణకు, ఆర్థిక పారదర్శకతను పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నూతనసభ్యులు తీసుకొచ్చే కొత్తఆలోచనలు, ఆర్థిక విధానాలు, నిధుల వినియోగం ఉత్తమంగా ఉండేలా చేయగలవు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బాల్యవివాహాలను అరికడితేనే సమాజ పురోగతి

***బాల్య వివాహాల నిషేధం చట్టం 2006 మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్, పార్శీ తదితరులందరికీ చట్టం వర్తిస్తుంది. బాల్యవివాహాలు పిల్లలకు విద్య, ఆరోగ్యం, దోపిడీ నుండి రక్షణ లాంటి ప్రాథమిక మానవ హక్కులను నిరాకరిస్తాయి. చదువును భవిష్యత్తు అవకాశాలను పరిమితం చేస్తూ పాఠశాల నుండి తప్పుకునేలా ఈ వివాహాలు చేస్తాయి. బాలలు గృహహింస, దుర్వినియోగానికి గురవుతారు. ఈ బాల్యవివాహాలు శిశుమరణాలు, ప్రసూతి మరణాలు, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. పేదరికాన్ని శాశ్వతం చేస్తాయి. ఆర్థిక అవకాశాలను పరిమితం చేస్తాయి. బాల్య వివాహాలు మానసిక గాయాలకు దారి తీయవచ్చు. డిప్రెషన్, ఆందోళన చెందుతారు. సామాజిక ఒంటరితనాన్ని పెంచుతుంది. ఇది కుటుంబం, సమాజం నుండి వేరుచేయడానికి దారితీస్తుంది.***

**డిజె మోహనరావు**

మైనర్ ముస్లిం బాలికకు 18యేళ్లలోపు వివాహాన్ని నిర్వహించారనే ఆరోపణలపై గత నెల 15వ తారీఖున కేరళ హైకోర్టు బాల్యవివాహాల నిషేధ చట్టం మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుందని, బాల్య వివాహాల నిషేధం చట్టం 2006 మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుందని, ప్రతి భారతీయుడు మొదట పౌరుడు, ఆ తరువాత మాత్రమే ఒక మతంలో సభ్యుడు అవుతాడు, పౌరసత్వం మొదటిది, మతం ద్వితీయమైనది అని తీర్పు ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం. తీర్పులోని ఒక్కొక్క వాక్యం ఆణి ముత్యం లాంటిది. ముందు మనం భారతీయులం అనేది విస్తృత అర్థాన్ని ఇస్తుంది. దేశంలో మతం అనేది వ్యక్తిగతం. దేశం మొత్తం మీద 'ఒకే దేశం, ఒకే చట్టం' గురించి ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. బాల్య వివాహాలు శతాబ్దాలుగా వివిధ సంస్కృతులు, ప్రాంతాలలో కొనసాగుతున్న ఒక లోతైన సామాజిక సమస్య. బాలల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు పై బాల్యవివాహం హానికరమైన ప్రభావాలను గుర్తించి అనేక దేశాలు బాలల హక్కులను రక్షించడానికి చట్టాన్ని రూపొందించారు. మన దేశంలో బాల్య వివాహాల సమస్యను పరిష్కరించడానికి, మైనర్ల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి సమగ్ర చట్టపరమైన ఫ్రేమ్ వర్క్‌గా బాల్యవివాహాల నిషేధ చట్టం 2006లో ఆమోదించబడింది. భారతదేశంలో 2.4 కోట్లకుపైగా బాలవధువులు ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే (యన్‌యఫ్‌హెచ్‌యస్) ప్రకారం ప్రపంచంలోని ఆరు కోట్ల బాల్య వివాహాల్లో 40 శాతం మనదేశంలోనే జరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్ ప్రకారం ప్రపంచంలో బాల్య వివాహాల రేటులో మనదేశం 14వస్థానంలో ఉంది. విభిన్న వివాహ సంప్రదాయాలు, ఆచారాలు ప్రాంతాలు, కులాలు, తెగలు ఉండడం వలన దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఆగ్నేయం కంటే బాల్యవివాహాల రేటు ఎక్కువగా ఉంది. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో బాల్యవివాహాల రేటు ఎక్కువగా ఉంది. పశ్చిమబెంగాల్, బీహార్, త్రిపురలలో 20నుండి 24 వయస్సు గల స్త్రీలలో 40శాతం కంటే ఎక్కువ మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల వారు ఉన్నారు. కేరళలో 18 యేళ్లలోపు వివాహం చేసుకున్న మహిళలు 2015-16లో 7.6 శాతం నుండి 2019-20లో 6.3 శాతానికి చేరుకున్నారు. యన్‌యఫ్‌హెచ్‌యస్ 2019-21 ప్రకారం 20 నుండి 24 మధ్య వయస్సుగల స్త్రీలలో 23 మంది 18 సంవత్సరాల కంటే ముందే వివాహం చేసుకున్నారు. 2005-06 యన్‌యఫ్‌హెచ్‌యస్-3 సర్వేలో 47శాతం నుండి 2015-16 యన్‌యఫ్‌హెచ్‌యస్ సర్వే-4లో 27 శాతానికి తగ్గాయి. బాల్య వివాహాల నిషేధం చట్టం 2006 మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్, పార్శీ తదితరులందరికీ చట్టం వర్తిస్తుంది. బాల్యవివాహాలు పిల్లలకు విద్య, ఆరోగ్యం, దోపిడీ నుండి రక్షణ లాంటి ప్రాథమిక మానవ హక్కులను నిరాకరిస్తాయి. చదువును భవిష్యత్తు అవకాశాలను పరిమితం చేస్తూ పాఠశాల నుండి



తప్పుకునేలా ఈ వివాహాలు చేస్తాయి. బాలలు గృహహింస, దుర్వినియోగానికి గురవుతారు. ఈ బాల్యవివాహాలు శిశుమరణాలు, ప్రసూతి మరణాలు, లైంగికంగా సంక్రమించే అంటు వ్యాధులు వంటి ఆరోగ్యసమస్యలకు దారితీయవచ్చు. పేదరికాన్ని శాశ్వతం చేస్తాయి. ఆర్థిక అవకాశాలను పరిమితం చేస్తాయి. బాల్య వివాహాలు మానసిక గాయాలకు దారి తీయవచ్చు. డిప్రెషన్, ఆందోళన చెందుతారు. సామాజిక ఒంటరితనాన్ని పెంచుతుంది. ఇది కుటుంబం, సమాజం నుండి వేరుచేయడానికి దారితీస్తుంది. బాల్యవివాహాలు అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం సంప్రదాయాలను కూడా ఉల్లంఘిస్తాయి. కేరళ వందశాతం అక్షరాస్యతకు ప్రసిద్ధి చెందింది. కానీ దశాబ్దాల క్రితం బాల్యవివాహాల నిషేధ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కూడా కేరళలో బాల్యవివాహాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినడం విచారకరం అని కోర్టు తెలిపింది. విచారకరమైన విషయం ఏమిటంటే బాల్య వివాహాల నిషేధచట్టం అందరికీ వర్తింపచేసినప్పటికీ మహమ్మదీయ చట్టం ప్రకారం యుక్తవయస్సు వచ్చిన తర్వాత ముస్లిం యువతి వివాహం చేసుకునే మతపరమైన హక్కును అనుభవిస్తుందని పేర్కొంటూ ఇక్కడ పిటిషనర్లు బాల్య వివాహాన్ని సమర్థించేందుకు ప్రయత్నిస్తున్నారని కోర్టు అసహనాన్ని వ్యక్తం చేసింది. ఆధునిక సమాజంలో పెళ్లి కోసం ఎటువంటి బలవంతం ఉండకూడదు. ఎక్కువ మంది అమ్మాయిలు చదువుపై ఆసక్తి కలిగి ఉంటారు. వారు చదువుకోవచ్చు. వారి జీవితాన్ని ఆనందించనివ్వండి. వారి తల్లిదండ్రుల ఆశీర్వాదంతో వారు మెజారిటీ వయసు సాధించినప్పుడు వారే నిర్ణయించుకుంటారు. వారి జీవితానికి భాగస్వామి అవసరం. అది సరైన దశలో జరగనివ్వండి. ఈ విధంగా బాల్యవివాహాలను సమాజం నుండి నిర్మూలించవచ్చు అని కోర్టు పేర్కొంది. బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంలో, నిషేధించడంలో ప్రింట్, విజువల్ మీడియా కీలకపాత్ర పోషించాలని సూచించింది. పాట్నా, పంజాబ్, హర్యానా, ఢిల్లీ హైకోర్టు ముస్లింలకు చట్టం వర్తించదని పేర్కొన్న కొన్ని నిర్ణయాలతో కోర్టు తన అసమ్మతిని తెలిపింది. భారతదేశంలో బాల్యవివాహాల ఆచారం మొదటిసారిగా 1929లో బాల్యవివాహ నిరోధక చట్టం చట్టబద్ధంగా నిషేధించబడింది. ఈ చట్టం 1978లో మహిళలకు కనీస వయస్సును 18యేళ్లకు, పురుషులకు 21 యేళ్లకు పెంచింది. బాల్యవివాహాల నిషేధ చట్టం (2006) 1978 చట్టం స్థానంలో అదే కనీస వయో పరిమితులను కలిగి ఉంది. బాల్య వివాహాల నిషేధ సవరణ బిల్లు 2021 ఆడవారి కనీస వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచాలని కోరింది. ఈ బిల్లు విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలస్టాండింగ్ కమిటీకి డిసెంబరు 21, 2021న సిఫార్సు చేయబడింది. బాల్యవివాహాలు అమ్మాయిలు, అబ్బాయిలు ఇద్దరినీ ప్రభావితం చేస్తాయి. అయితే ఆడపిల్లలను అసమానంగా ప్రభావితం చేస్తాయి. బాలికలబాల్యాన్ని తుంచి వేస్తాయి. వారి విద్యను, ఆర్థిక అవకాశాలను తగ్గిస్తాయి. గృహహింస, లైంగిక వేధింపుల ప్రమాదాలను పెంచుతాయి. ప్రసూతి మరణాలు, రోగాల రేటును పెంచుతాయి. చిన్న తల్లులకు జన్మించిన పిల్లలు అధిక మరణాల రేటును కలిగి ఉంటారు. బాల్య వివాహాలను అంతం చేయడం బహుళ వ్యవస్థల సమన్వయంతో కూడిన చర్యతో మాత్రమే సాధ్యమవుతుంది. ప్రతీ వివాహం అధికారికంగా నమోదును తప్పనిసరి చేయాలి. బాలికలకు సాధికారత కల్పించాలి. బాలికలకు వారి కుటుంబాలకు ఆర్థిక మద్దతు కల్పించాలి. బాలికలకు ఉన్నతమైన నాణ్యత కలిగిన విద్యను అందించాలి. చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలి. బాల్యవివాహాల నిషేధఅధికారులు ప్రజలలో అవగాహన కల్పించాలి. చట్టాలను అమలు చేయాలి. వేగంగా శిక్షలుఖరారు చేయాలి. అతిక్రమించినవారిపై ఉక్కుపాదం మోపాలి. ●

# సబ్ కా వికాస్‌కు బిసిలు అర్హులా? అనర్హులా?

**దుండ్ర కుమారస్వామి**

దేశంలో ఉన్న జనాభాలో ఎక్కువ మంది బిసిలే అనే విషయం తెలిసినా కూడా కేంద్రంలో ఉన్న భారతీయ జనతాపార్టీ బిసిలకు అన్యాయం చేస్తూనే వస్తోంది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కూడా బిసిలకు ఇచ్చింది ఏమీలేదు. మరోసారి కేంద్రం బిసిలకు అన్యాయం చేసిందని పద్దులు చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతోంది. దేశవ్యాప్తంగా 80కోట్ల మంది బిసిలు ఉన్నారు. అలాంటిది కేవలం రూ. 2,300 కోట్లు కేటాయించడం అత్యంత దారుణం. బిసిలను కనీసం పట్టించుకోలేదు. బిసిలు ఇప్పటికే అత్యంత వెనుకబడి ఉన్నారని ఓవైపు బాధపడుతూ ఉంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేడాది బిసిలకు వెన్నుపోటు పొడుస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఉంది. అటు కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా వెన్నుపోటు పొడుస్తూ వస్తోంది. బిసిల వెన్నుతడతాం అని చెప్పే నాయకులంతా వెన్నుపోటు పొడవడానికే తమ సమయం కేటాయిస్తున్నారని స్పష్టంగా అర్థమైపోతోంది. బడ్జెట్‌ను సవరించి బిసిలకు రూ.2లక్షల కోట్లు కేటాయించాలి. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ ఉండడమేకాకుండా అట్టడుగు వర్గాలపై తీవ్రమైన వివక్ష చూపిస్తోంది కేంద్రప్రభుత్వం. కేంద్రప్రభుత్వం ఒబిసిల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకుండా కాలం వెచ్చించడమే కాకుండా ప్రతిబడ్జెట్‌లోనూ బిసిలకు నిధుల కేటాయింపులు చేయకుండా అన్యాయం చేస్తోంది. మహిళా బిల్లులో బిసిలకు సబ్ కోటా, బిసిరిజర్వేషన్ల పెంపువంటి ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకపోవడంతోనే బిసిలు వ్యతిరేకంగా ఉన్నారు. కేంద్రం బిసిలకు అన్యాయం చేయగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం బిసిలకుమంచి చేయడానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బిసి వెల్ఫేర్‌కు రూ.9,200 కోట్లు, ఎస్సీ వెల్ఫేర్‌కు రూ.33,124 కోట్లు, ఎస్టీ వెల్ఫేర్‌కు రూ.17,056 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ. 3,003 కోట్లు ప్రతిపాదించారు. ఎంబిసి కార్పొరేషన్‌కు రూ. 400 కోట్లు, ఉచిత కరెంట్ కోసం రూ.100కోట్లు, రజకులకు రూ. 150 కోట్లు, వడ్డెర కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు, ఇతర వర్గాలకు రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. బిసి కాలేజీలు, స్కూళ్లకు రూ.552 కోట్లు, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.700 కోట్లు కేటాయించారు. ఆత్మగౌరవ భవనాల కోసం రూ.100కోట్లు కేటాయించారు. రాష్ట్రప్రభుత్వం బిసిడిక్లరేషన్‌లో భాగంగా స్థానికసంస్థలలో బిసిలకు 23 శాతం నుంచి 42 శాతం పెంచుతామని ప్రకటించింది. కులగణన చేపట్టి బిసి కమిషన్ నివేదిక ఆధారంగా బిసిలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానికసంస్థలలో బిసి రిజర్వేషన్ ఉపవర్గీకరణ చేస్తానం కూడాచెప్పారు. రిజర్వేషన్ పెంచడంవల్ల బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుంది. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి. కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని పెద్దలిచ్చిన మాటనునిలబెట్టుకోవాలి. ●

# పశ్చిమ దేశాలపై పెను రుణభారం

**బి.లలితానంద ప్రసాద్**

యూరప్‌లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. అవి ప్రజలు ఎన్నుకున్నవి. కానీ అధికారంలోకి వస్తున్న వారికి వారసత్వం లాగా అప్పుల కుప్పలు సంక్రమిస్తున్నాయి. దీనితో అక్కడి వారు ఆశించిన నూతన మార్పులు చేయడానికి వనరులు పరిమితం. ఇటు ఫ్రాన్స్ అటు బ్రిటన్ రెండుదేశాల్లో ప్రభుత్వ వ్యయం, బడ్జెట్‌లోటులు జిడిపిలో అధికశాతం కొవిడ్ స్థాయికన్నా ఎక్కువగా ఉన్నాయి. ఆర్థికవృద్ధి మందగించింది. రుణ పరిమితులతో వ్యయం పెరిగింది. ప్రభుత్వ వ్యయంపై ఒత్తిడి పెరిగింది. వీటి పర్యవసానం బడ్జెట్‌పై ప్రతిఫలిస్తుంది. తక్కువ వ్యయం, అధిక పన్నులు తప్పనిసరి అవుతాయి అని ఆర్థికవేత్తల భావన. కానీ రాజకీయాలలో వారు దీనికి అంగీకరించరు పౌరుల మాదిరిగానే. పైగా వారు సాహస వ్యయప్రణాళికలు సూచిస్తారు. ఈ విషయాలలో అన్ని పక్షాలు పరస్పరం పోటీపడతాయి. ఫ్రాన్స్‌లో ఇటీవల అదే జరిగింది. ఏ ఫ్రెంచ్ పార్టీ కూడా తాను ఏవిధంగా ఈవ్యయం లోటు జిడిపిలో ఐదు శాతాన్ని తగ్గించేది చర్చించలేదు. ఇది యూరోపియన్ యూనియన్ నిర్దేశిత ప్రమాణాల అతిక్రమణ క్రమశిక్షణ చర్యల ప్రక్రియకు దారి తీస్తుంది. ఫ్రెంచ్ ప్రభుత్వబాండ్లను పెద్దస్థాయిలో ఆదరించిన పెట్టుబడిదారులు ఇప్పుడు అధిక రుణభారం కారణంగా ఆందోళన చెందుతున్నారు. స్టాండర్డ్ అండ్ పూర్ సంస్థ మే నెలలో వారి పరపతి రేటింగ్‌ను ఏఏకి తగ్గించింది. బ్రిటన్లో అధికారానికివచ్చిన లేబర్‌పార్టీ ప్రజాసేవలపై ఖర్చుని పెంచుతాను అంటూ సూచిస్తుంది. దీని ప్రతిపాదనలు అందుకు తగిన రీతిలో ఉన్నట్లు లేవు అంటున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిస్కల్ స్టడీస్, లండన్ మేధో కూటమి ఇటీవల అన్ని పార్టీలని ఆరోపించింది. వారి ప్రణాళికలను, అవాస్తవిక ప్రతిపాదనలని తప్పు పట్టింది. కఠిన నిర్ణయాలు తప్పనిసరి అని భావించింది. వృద్ధిఎంతో నిరాశజనకంగా ఉంది. రుణాలపై వడ్డీభారం అధికంగాఉంది. భద్రతా పరిస్థితులు యుద్ధానంతరం చరిత్రలో బ్రిటన్‌లో ఎన్నడూలేనంత అధ్వాన్నంగా ఉన్నాయి. బ్రిటన్‌లో ప్రభుత్వ రుణభారం జిడిపితో పోల్చినప్పుడు 104 శాతానికి పెరిగింది. ఇది 2019లో 86శాతం కాగా 2007లో 43శాతం మాత్రమే. ఫ్రాన్స్‌లో జాతీయ రుణం జిడిపికి 112శాతం. ఇది 2019లో 97శాతం కాగా 65శాతం మాత్రమే 2007లో. ఇవి అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం. ప్రభుత్వ బడ్జెట్‌లోటు సంపన్న పశ్చిమ దేశాల్లో కొవిడ్ ముందు కన్నా మూడు శాతం పర్సంటేజ్ పాయింట్లు ఉండటం కీలకాంశం. క్యాపిటల్ ఎకనామిక్స్ ప్రకారం. దీని అర్థంపాక్షికంగా అధిక వడ్డీరేట్లు, అధిక వ్యయం కొవిడ్‌తో సంబంధం లేకుండా ఉండటం అన్నారు. అగ్రరాజ్యం అమెరికా అన్నింటా ఉన్నట్లే ఈ రుణ విషయంలోను అగ్రస్థానంలో ఉంది. ఐఎంఎఫ్ విస్తృత కొలమానం ప్రకారం ఇక్కడ ఈ రుణభారం జిడిపికి 123 శాతం. 2019లో 108 శాతం నుండి పెరిగి పెరిగి ఈ స్థాయికి వచ్చింది. ఇదే సమయంలో ఫెడరల్ రిజర్వ్ రుణభారం 78 శాతం నుండి 97శాతానికి పెరిగింది. అయినప్పటికీ ప్రస్తుత అధ్యక్ష పోటీలో ఉన్న ట్రంప్ గాని ఉంటారో లేదో తెలియని ఊగిసలాడే డెమోక్రటిక్ అభ్యర్థి బైడన్‌గాని ఈఅంశాన్ని తమ ప్రాధాన్యత క్రమంలో ఉంచలేదు. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం అమెరికా వార్షికబడ్జెట్‌లో జిడిపిలో 6.5 శాతం. ఇది దగ్గర దగ్గర సంపన్న దేశాల్లో అధికంగాగల జపాన్‌కు సమీపంలో



ఉండడం గమనార్హం. అయితే అమెరికా యూరోప్ కన్నా వివిధ రీతుల్లో మెరుగుదలలో ఉంది. అవి అధికఆర్థిక వృద్ధి, వయో దామాషాల సమతుల్యత, అంతర్జాతీయ ప్రమాణాలు రీత్యా అధిక పన్నులు విధించే అవకాశం లాంటివి. ఇవికాక భౌగోళిక, సాంకేతిక నైపుణ్య, విశ్వవ్యాప్త మేధోఆకర్షిత లక్షణాలు లాంటివి ఉన్నాయి. ఇక అధిక విలువగల, నిలువ సామర్థ్యం గల డాలర్ల ఆధిపత్యం ఉండనే ఉంది. అస్థిర ప్రపంచ లావాదేవీలలో పెట్టుబడిదారులు సహజంగానే వీరి బాండ్ల కొనుగోలుకు మొగ్గుచూపే అవకాశం ఎలాగూ ఉంటుంది. గతంలో రెండోప్రపంచ యుద్ధం అనంతరం ప్రభుత్వ రుణభారం జిడిపిలో అధికంగానేఉండేది. కానీ అప్పుడు ఆయా ప్రభుత్వాలు అధిక ఆర్థికవృద్ధి ద్వారా, సైనిక వ్యయం తగ్గించడం ద్వారాదాన్ని అధిగమించగలిగాయి అప్పటి ప్రభుత్వాలు. కానీ ఇప్పుడు ఎక్కడ ఖర్చు తగ్గించాలో తెలియని దిక్కుతోచని స్థితి. ఈ దేశాల్లో పెరుగుతున్న వయోవృద్ధులు, ఆరోగ్య సంరక్షణపై పెరుగుతున్న వ్యయం, పెన్షన్లు లాంటివి నానాటికీ పెరుగుతూనే ఉన్నాయి. ప్రజా ఆరోగ్య సంరక్షణ రీత్యా అవన్నీ తప్పనిసరి. ప్రభుత్వ వ్యయం తగ్గించడానికి అంచనాలు తగ్గి ప్రభుత్వం పాత్ర ప్రజారోగ్యంలో తగ్గటమే. ఈఅంచనాలు రెండో ప్రపంచయుద్ధం అనంతరం గణనీయంగా పెరిగాయి. ఇవి వృద్ధిలోటుతో సర్దుబాటుకు తోడ్పడటం లేదు అంటున్నారు అధికారులు. ఇవన్నీ పెట్టుబడిదారుల రిస్క్‌ను పెంచుతాయి. ముఖ్యంగా ప్రభుత్వ బాండ్ల కొనుగోళ్ల వ్యవహారంలో వీటిపై వచ్చే ఆదాయంపై సంశయాలు రేకెత్తిస్తాయి. 2022లో బ్రిటన్ అప్పటి ప్రధాని లీజ్‌ట్రస్ టాక్స్ తగ్గింపుతో పెరిగిన రుణాల వలన అంతలోనే ఉపసంహరించారు. ఇదేవిధంగా ఇటలీలో 2018లో అధిక వ్యయంతో కూడిన జారీ చేసిన బాండ్స్ అంతలోనే ఉపసంహరించారు. అక్కడి ప్రధాని గియోర్గియో మెలోని ఇంతవరకు పెట్టుబడిదారుల వ్యతిరేకతని తప్పించుకోగలిగారు. ఖర్చులను తగ్గించడం ద్వారా, బ్రెష్లిల్స్ ఒప్పందాలకు రాజీగా దీని ద్వారానే ఇటలీ ఫ్రాన్స్‌లాగా లోటు గైడెన్స్‌ని ఉల్లంఘించినట్లు ప్రకటించింది. కానీ అక్కడసంక్షేమ సమర్థకులు మెలోడీ స్థానంలోకి వస్తే ఈమె వారికి ప్రాతినిధ్యం వహించకపోవచ్చు. 2023లో ఒక అధ్యయనం ప్రకారం 51 దేశాలలో ప్రజాదరణ గల అధ్యక్షులు, ప్రధానుల కాలంలో 1900-2020మధ్య కనుగొన్నది వారుఆర్థికంగా ఆశించిన దాని కన్నా దిగువస్థానంలో ఉన్నారని గమనించింది. గత 15 సంవత్సరాలలో తలసరి జిడిపి, తలసరి వినిమయం 10శాతం తగ్గిపోయింది. సంక్షేమ రాజ్యాలలో అవికానీ వాటితో పోల్చినప్పుడు. అదేసమయంలో రుణభారం, ద్రవ్యోల్బణం పెరుగుదల అనివార్యమవుతుంది. ఆయాదేశాల్లో రుణభారాన్ని అంతిమంగా, కారకులెవరైనా ఏ విధంగానైనను మోయవలసింది మాత్రం అక్కడి ప్రజానీకమే. రుణం వ్రణం లాంటిది. ఎప్పుడైనా, ఎక్కడైనా, ఎవరికైనా స్థల, కులాలకు అతీతంగా వ్యక్తి కుటుంబం, సమాజం, ఏదేశంలోనైనా పరిమాణం మారవచ్చు. పర్యవసాన పరిణామాలు మాత్రం ప్రమాదకరం. ఈ మానని వ్రణం అన్నిస్థాయిల్లో సదా సలుపుతూనే ఉంటుంది. పైన పేర్కొన్నవి అన్నీ ప్రజాస్వామిక దేశాలు. పెట్టుబడి దేశాలే. రెండూ పర్యాయపదాలుగా పరిఢవిల్లుతుంటాయి. సమస్త వనరులు కొందరికి, అష్టకష్టాలు అందరికీ పంచుతుంటాయి. ఇంతకాలం ఈ రుణభారాలు అన్నీ ఏదో లాటిన్ అమెరికా, ఆఫ్రికన్, ఆసియాలోని కొన్ని బడుగు దేశాలకే పరిమితంగా భావించేవారు. పై వివరాలు పశ్చిమ సంపన్నదేశాలు సైతం వీటికి అతీతం ఏమీ కాదని రుజువు పరుస్తున్నాయి. అయితే అంకెల వివరాలు ఇచ్చే సంస్థలు, నిపుణులు, మేధావులు ఎవరు కూడా వాటి వెనుక ఉన్న 'ఆర్తి' తాలూకు వాస్తవాలు, వాటి కారణంగా ఆయా దేశాల్లోని బడుగు జీవుల అవస్థలు, దైనందిన జీవితంలో వారు ఎదుర్కొనే సమస్యలు ప్రస్తావన, విశ్లేషణలు ఇవ్వరు. తెచ్చిన రుణాలను సద్వినియోగంచేసి నప్పుడేకదా సామాన్యులకు మేలుజరిగేది. ప్రపంచ మానవాళి శ్రేయస్సు దృష్ట్యా ఇకముందు అయినా వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎంతో నమ్మకంతో మార్పును ఆశించి ఆయాదేశాల్లోని ప్రభుత్వాలను మారుస్తున్నప్పటికీ అక్కడి ప్రజానీకం జీవన స్థితిగతులు నానాటికి దిగజారటం మానవాళి పట్ల ఆయా ప్రభుత్వాల, అక్కడి నేతల నైతికత, విజ్ఞత, మానవీయ విలువలపట్ల విశ్వసనీయతను ప్రశ్నార్థకం గావిస్తున్నాయి. ●

# 'దేవభూమి'లో వరద బీభత్సం



## విరిగిపడుతున్న కొండచరియలు

## ప్రమాదకర స్థాయిదాటి ప్రవహిస్తున్న నదులు

## 10 మంది మృతి, రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్

**డెహ్రాడూన్, ఆగస్టు1:** దేవభూమి ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. నదులన్నీ ప్రమాకరస్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఇళ్లు కూలిపోయాయి. వర్షం కారణంగా కేదార్‌నాథ్‌లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. డెహ్రాడూన్, హల్ద్వాని, చమోలి జిల్లాల్లో నలుగురు గల్లంత య్యారు. డెహ్రాడూన్‌లో పరిస్థితులు భయానకంగా మారాయి. పలుచోట్ల ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. రహదారులపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హరిద్వార్ ప్రాంతంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కన్‌ఖాల్ పోలీస్‌స్టేషన్ నీట మునిగింది. భూపత్వాలా, హరిద్వార్, నయా హరిద్వార్, కన్‌ఖాల్, జవల్‌పుర్ ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచిపోయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ రంగంలోకి దిగాయి. భారీ వర్షాల కారణంగా కేదార్‌నాథ్ మార్గంలోని భింబలి చౌకి ప్రాంతంలో కాలిబాట కొట్టుకుపోయిందని పర్యావరణ విపత్తు ప్రతిస్పందన శాఖ కార్యదర్శి వినోద్‌కుమార్ వెల్లడించారు. మరోవైపు కొండ ప్రాంతాల్లో రాళ్లు కూలిపోతున్న కారణంగా కేదార్‌నాథ్‌కు వెళ్లే 200 మంది ప్రయాణికులను నిలిపివేసినట్లు చెప్పారు. మార్గమధ్యంలో ఉన్న వారిని హెలికాప్టర్ సాయంతో వెనక్కి తీసుకొచ్చినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు పూర్తయ్యే వరకు యాత్రికులు ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని కోరారు. మరోవైపు చార్‌ధామ్ యాత్ర కోసం నూతన రిజిస్ట్రేషన్లను తాత్కాలికంగా నిలిపివేసినట్లు చెప్పారు. డెహ్రాడూన్‌లోని విపత్తు నివారణ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల గురించి ఆరా తీశారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మరోవైపు రానున్న అయిదు రోజులపాటు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురిస్తే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు హిమాచల్‌ప్రదేశ్‌లో కురుసున్న ఎడతెరిపి లేని వర్షాలకు పార్వతినదిపై నిర్మించిన మలానా డ్యామ్ కూలిపోయింది. దీంతో ఒక్కసారిగా దిగువ ప్రాంతాలకు నీరు పోటెత్తింది. ప్రవాహం ధాటికి నది ఒడ్డున నిర్మించిన ఓ భారీ భవనం పేకమేడలా కూలిపోయింది.

**హిమాచల్‌లో కుంభవృష్టి.. 50 మంది గల్లంతు**

హిమాచల్ ప్రదేశ్‌లో కుంభవృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తాయి. శిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ వద్ద గురువారం తెల్లవారుఝామున ఈ ఘటన జరిగింది. దాదాపు 50మంది ఆచూకీ గల్లతైంది. ఎన్డీఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్, ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసులు, హోంగార్డులు సహా ఇతర సహాయక బృందాలు రంగంలోకి దిగినట్లు డిప్యూటీ కమిషనర్ అనుపమ్ కశ్యప్ వెల్లడించారు. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపు చేపట్టినట్లు కశ్యప్ తెలిపారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఒక్కసారిగా పోటెత్తిన వరదల కారణంగా రోడ్లన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఓ జల విద్యుత్ కేంద్రం సైతం దెబ్బతింది. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. తీవ్ర ఆస్తిన నష్టం వాటిల్లింది.



## ఇప్పటికీ విధ్వంస ప్రాంతాలను

# చేరుకోలేకున్నాం

## హోంమంత్రి ప్రకటనపై సందేహించాల్సిన అవసరం లేదు

## కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్

**వాయనాడు, ఆగస్టు 1:** కేరళలోని వాయనాడు జిల్లాలో కొండచరియలు విరిగిపడి భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగినప్రాంతానికి కనీసం ఇప్పటికీ కూడా చేరుకోలేకపోయామని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ వ్యాఖ్యానించారు. ముందస్తుగానే కేరళను హెచ్చరించామని కేంద్ర హోంమంత్రి చెపుతున్నందున ఆయన చేసిన ప్రకటనలో నాకు ఎలాంటి అవాస్తవాలు కనిపించడంలేదని ఆయన అన్నారు. అయితే ఇప్పటికీ బాధితులకు రక్షణచర్యలు అందడంలేదని గవర్నర్ పేర్కొన్నారు. 200 మందికిపైగా ఈ విధ్వంసంలోప్రాణాలు కోల్పోయారన్నారు. చాలియార్ నది వరదలు భారీగా పెరగడంతో కొండచరియలు తోడయి ఈ గ్రామం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని, ఈ గ్రామనుంచి మాత్రమే మృతదేహాలు రికవరీ అయ్యాయన్నారు. అయితే ఇప్పటికీ మొట్టమొదట ధ్వంసం అయిన గ్రామాన్ని చేరుకోలేకపోయామని, ఇప్పటికీ అక్కడ రహదారి కార్యక్రమాలు లేవన్నారు. గ్రామానికి ఇతరప్రాంతాలతో కనెక్టివిటీ పూర్తిగా కట్ అయిందన్నారు. ఈగ్రామంలోనే ఒక వంతెన కూడా కొట్టుకునిపోయిందని, బెయిలీ వంతెనను నిర్మించి ఆర్మీ గొప్ప సాహసం చేసిందన్నారు. ఈ వంతెన పూర్తిగా అమలయ్యేంతవరకూ కూడా నష్టం ఏస్థాయిలో ఉందో కూడా గుర్తించలేకుండా ఉన్నామన్నారు. కొండచరియలు విరిగిపడిన గ్రామం మారుమూల గ్రామం ఏమీ కాదని, కొండప్రాంతంలో ఉందని, అయినా కూడా అది మారుమూల ప్రాంతం ఏమీ కాదని, పట్టణప్రాంతంలో ఒక భాగమని, వందేళ్ల సెటిల్‌మెంట్ కుగ్రామంగా ఉందనిఅన్నారు.

ఇపుడు విమర్శలు ప్రతివిమర్శలకు సమయం కాదని, ముందు బాధితులకు రక్షణ కల్పించడమే బాద్యత అని అన్నారు. ఇపుడు నదీతీరంలో ఉన్న అందరినీ కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, శాశ్వత ప్రాతిపదికన వారికి అక్కడినుంచి పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈప్రాంతాల్లోనే ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులు అందరూ కూడా నిరంతరం పనిచేస్తున్నారని, మన త్రివిధ దళాల సిబ్బంది కృషి కూడా అనిర్వచనీయమని గొప్ప కృషిచేస్తున్నారని అన్నారు.



# పూజా ఖేద్కర్‌కు దక్కని ఊరట

## ముందస్తు బెయిల్ నిరాకరించిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** వివాదాస్పద ఐఎఎస్ ప్రొబెషనరీ ఆఫీసర్ పూజా ఖేద్కర్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు ఢిల్లీ కోర్టు నిరాకరించింది. యుపిఎస్సీ సివిల్స్ పరీక్షలో తప్పుడు రీతిలో ఒబిసి, దివ్యాంగ కోటాను వాడుకున్నట్లు ఖేద్కర్‌పై ఆరోపణలు ఉన్నాయి. యుపిఎస్సీలోని సభ్యులు ఎవరైనా పూజా ఖేద్కర్‌కు సాయం చేశారా అన్న కోణంలో విచారణ చేపట్టాలని అదనపు సెషన్స్ జడ్జి దేవేంద్ర కుమార్ ఆదేశించారు. ఈ కేసులో విచారణ మరింత విస్తృతం చేయాలన్నారు. యుపిఎస్సీ రిక్రూట్‌మెంట్ సమయంలో ఎవరైనా ఒబిసి, దివ్యాంగ కోటాను తప్పుడు రీతిలో వాడుకున్నారో లేదో దర్యాప్తు చేయాలని జడ్జి తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

పూజా ఖేద్కర్ అభ్యర్థిత్వాన్ని బుధవారం యుపిఎస్సీ రద్దు చేసిన విషయం తెలిసిందే. భవిష్యతులో మరోసారి పరీక్ష రాయకుండా కూడా ఆమెపై నిషేధం విధించారు. పూజా ఖేద్కర్ దాఖలు చేసిన అప్లికేషన్ వాదనలు విన్న జడ్జి బుధవారం తన తీర్పును రిజర్వు చేశారు. తనను తక్షణమే అరెస్టు చేస్తారని, అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టులో ఆమె పిటిషన్ వేశారు. అయితే యుపిఎస్సీ బోర్డు తరఫున వాదించిన ప్రాసిక్యూషన్.. పూజాఖేద్కర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేశారు. మొత్తం వ్యవస్థను చీటింగ్ చేశారని ప్రాసిక్యూషన్ పేర్కొన్నది.

# హమాస్ మాస్టర్‌మైండ్ డెయిఫ్ హతం



## నిర్థారించిన ఇజ్రాయెల్ !

**టెహ్రాన్, ఆగస్టు 1 :** ఇజ్రాయెల్ సైన్యానికి భారీ విజయం. యూనిస్ ప్రాంతంపై జులైలో జరిపిన దాడుల్లో హమాస్ మిలిటరీ వింగ్ కమాండ్ మహమ్మద్ డెయిఫ్ హతమైనట్లు టెల్ అవీవ్ నిర్ధారించింది. హమాస్‌పై యుద్ధంలో ఇజ్రాయెల్‌పై సాధిస్తోంది. గతేడాది అక్టోబర్ 7 నాటి మెరుపులకు ప్రధాన సూత్రధారిగా భావిస్తోన్న హమాస్ సైనిక విభాగాపతి మహమ్మద్ డెయిఫ్‌ను అంతమొందించినట్లు టెల్ అవీవ్ ప్రకటించింది. గాజాలోని ఖాన్ యూనిస్ ప్రాంతంలో జులై 13న జరిపిన దాడుల్లో అతడు హతమైన విషయాన్ని నిర్ధరించింది. పలుమార్లు చిక్కినట్లే చిక్కి చేజారిపోగా.. డెయిఫ్ లక్ష్యంగా గాజాలో చేసిన దాడిలో అతడి ప్రాణాలు కోల్పోయినట్లు తమ నిఘా విభాగం అంచనాకు వచ్చిందని వెల్లడించింది. గాజాలోని ఖాన్ యూనిస్ శరణార్థి శిబిరంలో 1965లో డెయిఫ్ జన్మించారు. పూర్తి పేరు మహమ్మద్ డియాబ్ ఇబ్రహీం అల్‌మస్రీ. 1980ల చివర్లో హమాస్‌లో చేరాడు. హమాస్ ఉగ్రవాదులు తమ ఉనికి ఇజ్రాయెల్ దళాలకు తెలియకుండా రోజుకో సానుభూతిపరుడి ఇంట్లో దాక్కొంటారు. అందుకనే మస్రీ పేరు డెయిఫ్‌గా మారింది.

డెయిఫ్ అంటే అరబిక్ భాషలో 'అతిథి' హమాస్ మిలిటరీ యూనిట్ 'అల్ కస్సబ్రిగేడ్'లో పని చేశాడు. అతడు ఎక్కడ చదువుకున్నాడు. ఏంచదువుకున్నాడు తదితర వివరాలు ఎవరికీ తెలియవు. హమాస్ బాంబుల తయారీ నిపుణుడు అయ్యాష్‌కు సన్నిహితుడు. అయ్యాష్ గతంలో ఇజ్రాయెల్ దళాలపై పలు బాంబు దాడులు చేశాడు. అతడు ఇజ్రాయెల్ దళాల చేతిలో హతయ్యాక..2002లో హమాస్‌లోని మిలిటరీ వింగ్ బాధ్యతలు డెయిఫ్ చేపట్టాడు. హమాస్ వాడే 'కస్సాం' రాకెట్ల తయారీ వెనుక కీలక పాత్ర పోషించారు. ఇజ్రాయెల్ దళాలకు తలనొప్పిగా మారిన గాజా టన్నెల్ నెట్‌వర్క్ నిర్మాణం వెనుక మాస్టర్ మైండ్ కూడా అతడే. ఇజ్రాయెల్ దళాలకు చిక్కకుండా ఎక్కువ సమయం ఆ సొరంగాల్లో గడుపుతామని సమాచారం. ఇజ్రాయెల్ దళాలు డెయిఫ్‌కోసం తీవ్రంగా గాలించాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, కంప్యూటర్లకు దూరంగా నిఘా సంస్థలకు డెయిఫ్‌ను గుర్తించడం అసాధ్యమైంది. అతడి రహస్య జీవితం నుంచి అస్సలు బయటకు రాలేదట. ఇప్పటి వరకు అతడిపై ఇజ్రాయెల్ దళాలు ఏడుసార్లు దాడులు చేశాయి. ప్రతీసారి వెంట్రుకవాసిలో ప్రాణాలతో బయటపడ్డాడు.

2000లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆ సమయంలో ఒక కన్ను పోవడంతో పాటు కొన్ని అవయవాలు దెబ్బ తిన్నట్లు తెలిసింది. 2006లో హమాస్ సభ్యుడి ఇంట్లో ఉండగా జరిగిన దాడిలో డెయిఫ్ మరోసారి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనల్లో తప్పించుకున్న విధానంతో హమాస్‌లో అతడు పాపులర్ అయ్యాడు. అందుకే అతడిని 'ది క్యాట్ విత్ నైన్ లైవ్స్' అని పిలుస్తారు. 2014లో ఐదోసారి జరిగిన దాడిలో నుంచి కూడా బయటపడ్డాడు. ఈ దాడిలో అతని భార్యపిల్లలు మరణించారు. 2021 గాజాపై జరిపిన ఆపరేషన్‌లో కూడా రెండుసార్లు తప్పించుకున్నాడు గతేడాది అక్టోబర్‌లో 'ఆపరేషన్ అల్ అక్సీ స్ట్రామ్' మొదలైదంటూ ప్రకటించిందీ అతడే. ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షానికి రూపకర్త కావడంతో మరోసారి తీవ్రంగా జల్లెడపట్టిన ఇజ్రాయెల్ ఎట్టకేలకు అతడిని హతమార్చింది.

# మరణంలోనూ కుమారుడి చేయి వీడని తల్లి!

**న్యూఢిల్లీ, ఆగస్టు1 :** ఢిల్లీలో కురుస్తున్న వర్షాలు ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపాయి. తల్లీ కుమారుడి ఆయువు తీశాయి. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు మరోకుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపాయి. మూడేళ్ల కూడా నిండని ఓ పసివాడు తల్లితో సహా ప్రాణాలు కోల్పోయాడు. వానల ధాటికి జలమయంగా మారిన మురుగుకాల్వ వారిని కబళించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన తనూజ బిష్త్.. వారపుసంతలో కూరగాయలు కొనేందుకు తన మూడేళ్ల కుమారిడితో కలిసి బయటకు వచ్చారు. ఇంటికి తిరిగి వస్తుండగా వర్షం ప్రారంభమైంది. భారీ వానకారణంగా రోడ్డంతా నీట మునిగింది. దాంతో కాలువను గమనించలేకపోయిన తనూజ, ఆమె కుమారుడు దానిలోకి జారిపోయారు. కొన్ని గంటల తర్వాత 500 మీటర్ల దూరంలో వారు విగతజీవులుగా కనిపించారు. ఈ దృశ్యాన్ని చూసి ప్రతి ఒక్కరి కళ్ల చెమర్చాయి. మరణంలోనూ ఆమె కుమారిడి చేయిని పట్టుకొని ఉండటం చూసి అక్కడ ఉన్నవారి మనసులు కళుక్కుమన్నాయి. ఈ మరణవార్త తెలిసిన తనూజ కుటుంబం కన్నీరు మున్నీరైంది. స్థానిక యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిపై ఆక్రోశం వెళ్లగక్కింది.

అధికారులు వెంటనే స్పందించి ఉంటే వారు బతికేవారని వాపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో తనూజ భర్త గోవిందసింగ్ తన ఉద్యోగ విధుల్లో ఉన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మాకు రాత్రి 7.30 గంటల సమయంలో ఈ విషయం తెలిసింది. వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేశా. పోలీసులు, సహాయక సిబ్బంది వచ్చినప్పటికీ వారి వద్ద తగిన పరికరాలు లేవు. వారు ప్రయత్నించినప్పటికీ, ప్రయోజనం లేకపోయింది రెండు గంటల తర్వాత వారి మృతదేహాలను వెలికితీశారు. చిన్న ఆశతో వారిని ఆసుపత్రికి తరలించే సమయంలో అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. మరణంలోనూ ఆమె తన కుమారుడి చేయి పట్టుకొనే ఉంది' అని మృతురాలి బంధువు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఇజ్రాయెల్‌పై ప్రత్యక్షదాడికి ఇరాన్ సుప్రీం లీడర్ ఆదేశం!

**టెహ్రాన్, ఆగస్టు 1 :** హమాస్ నేత హనియా హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ అగ్రనేత ఖమేనీ ఆదేశించినట్లు సమాచారం. టెహ్రాన్‌లో హమాస్ నేత ఇస్మాయిల్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. హనియే మృతి నేపథ్యంలో ఇరాన్ భద్రతా మండలి అత్యవసరంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా (62)ను ఇజ్రాయెల్ అంతమొందించిన విషయం తెలిసిందే. దీనికి ఇరాన్ వేదిక కావడం చర్చకు తెర తీసింది.

ఇరాన్ ఎలా స్పందిస్తుందోనని యావత్ ప్రపంచం ఆందోళనకు గురవుతోంది. ఈ నేపథ్యంలో ఖమేనీ తాజా ఆదేశాల సమాచారాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇరాన్ గనక దాడులకు దిగితే పశ్చిమాసియా మరోసారి తీవ్ర ఘర్షణలకు వేదిక కానుంది. హమాస్ మద్దతుకు హెజ్‌బొల్లా సహా మరికొన్ని తీవ్రవాద సంస్థలతో ఇరాన్ దాడి చేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తద్వారా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచి యుద్ధం విరిమించేలా చేయాలనేది ఇరాన్ ప్రణాళిక అనే విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ క్రమంలో సిరియాలోని ఇరాన్ దౌత్య కార్యాలయంలో ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ దాడి చేసింది.

# ట్రంప్ విమర్శలకు కమలా హారిస్ కౌంటర్!

## ఆమె భారతీయురాలా, నల్లజాతీయురాలా? అని వ్యాఖ్యానించిన ట్రంప్



**వాషింగ్టన్,ఆగస్టు 1 :** తన జాతీయతను ప్రశ్నిస్తూ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తిప్పికొట్టారు. అమెరికా అధ్యక్షుడు ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మళ్లీ నోరుపారేసు కున్నారు. ఆమె భారతీయురాలా, నల్లజాతీయు రాలా, అంటూ ప్రశ్నించారు. తన జాతీయతను ప్రశ్నిస్తూ ఆయన చేసినవ్యాఖ్యలకు ధీటుగా బదులిచ్చారు. ఆయన మళ్లీమళ్లీ పాతపాటే పాడుతున్నారంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అసలేం జరిగిందంటే. షికాగోలోని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బ్లాక్ జర్నలిస్టుల సదస్సులో ట్రంప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలా హారిస్‌పై తీవ్ర పదజాలంలో విమర్శలు చేశారు. 'ఆమె ఎల్లప్పుడు భారతీయ వారసత్వానికి చెందిన వారే. దాన్ని ఇనాళ్లు ప్రచారం చేస్తూ వచ్చారు. ఆమె నల్లజాతీయురాలని కొన్నాళ్ల క్రితం వరకు నాకు తెలియదు. నాకు రెండిటిపై గౌరవం ఉంది. కానీ ఆమె ఉన్నట్టుండి నల్లజాతీయురాలిగా మారారు. ఆ విధమైన గుర్తింపును కోరుకుంటున్నారు. ఇంతకీ ఆమె భారతీయురాలా, నల్లజాతీయురాలా, అని ట్రంప్ ప్రశ్నించారు. ఈ విమర్శలు తీవ్ర వివాదస్పదమయ్యాయి. దీనిపై తాజాగా కమలా హారిస్ స్పందించారు. 'ట్రంప్ మళ్లీ తన పాత విధానాలైన విభజన సిద్ధాంతం, అగౌరవపర్చే ధోరణినే ప్రదరిస్తున్నారు. అందుకే ఇలాంటి వారు కాకుండా అమెరికా ప్రజలకు ఐకమత్యంగా ఉంచాలి. అదే మనబలం. వాస్తవాలను చెప్పాల్సి వచ్చినప్పుడదు శత్రుత్వం, కోపంతో స్పందించేవారు మనకు వద్దు. వాస్తవాలను అంగీకరించి వాటిని ధైర్యంగా చెప్పే నాయకులే కావాలి' అని ఉపాధ్యక్షురాలు గట్టిగా కౌంటర్ ఇచ్చారు.

## ఎన్నికల్లో పోటీకి కనీస వయసు 21 యేళ్లకు తగ్గించాలి: ఆప్ ఎంపి

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశంలో జరిగే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల కనీసవయసును 21 యేళ్లకు తగ్గించాలని ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా డిమాండ్ చేశారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థుల కనీస వయసు ప్రస్తుతం 25 యేళ్లుగా ఉంది. 'మనది యువ భారతం. మన వద్ద 35 యేళ్ల వయసున్న జనాభా 65 శాతంగా ఉంది. 25 యేళ్లలోపువారు 50శాతం మంది ఉన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఎన్నికైన లోక్‌సభలో 40 యేళ్ల లోపు వారు 26 శాతం మంది ఉన్నారు. ప్రస్తుత లోక్‌సభలో అది 12 శాతం మాత్రమే. వయసు మళ్లిన నాయకులతో ఉన్న యువ దేశం మనది. యువ నాయకులతో ఉన్న దేశంగా మారాలి. అందుకోసం నా తరఫు నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కనీస వయసు 25 నుంచి 21 యేళ్లకు తగ్గించాలి' అని సూచించారు.



## నాలుగు రాష్ట్రాల్లో ప్రబలుతున్న మెదడువాపు

## వీటిలో 51 మందికి చాందిపుర వైరస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో అక్యూట్ ఎన్‌సెఫలిటిస్ సిండ్రోమ్(ఎఇఎస్) ప్రబలంగా వ్యాపిస్తోందని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఎఇఎస్‌గా పిలుచుకునే ఈ వైరస్ పరంగా ఇప్పటివరకూ 148 కేసులు వచ్చాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల్లో ఈకేసులు మరింత ఎక్కువ ఉన్నట్లు తేలింది. 15ఏళ్లలోపువారికి ఎక్కువగా చందిపుర వైరస్ సిహెచ్‌పివి సోకుతోంది. ఇప్పటి వరకూ 51 కేసులు గుర్తించినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ప్రభలుతున్న ఈ రెండు వైరస్‌లపై హెల్త్‌సర్వీసెస్ డైరెక్టర్ జనరల్, నేషనల్ సెంటర్‌ఫర్ డిసీజ్ కంట్రోల్, ఐసిఎంఆర్ డైరెక్టర్ జనరల్ నలుగురూ కలిసి సమీక్షచేసారు. ఎఇఎస్ కారణంగా 59 మంది చిన్నారులు చనిపోయారని తేలింది. ఎక్కువగా మెదడు వాపు వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయి. గతనెలాఖరునాటికి మొత్తం 148 ఎఇఎస్ కేసులు వచ్చాయి. వీటిలో 140 కేసులు గుజరాత్‌లోని 24 జిల్లాల్లోను నమోదుకాగా నాలుగు మధ్యప్రదేశ్, మూడు రాజస్థాన్, ఒకకేసు మహారాష్ట్రనుంచి వచ్చాయి. వీటిలో ఇప్పటివరకూ 59 మంది చనిపోయారు. 51 కేసుల్లో చాందిపుర వైరస్ ఉన్నట్లు పరీక్షల్లో బయటపడింది. ప్రత్యేకించి చాందిపుర వైరస్ 15 ఏళ్లలోపు చిన్నారులకే ఎక్కువ వ్యాపిస్తోంది. ఎక్కువ కేసుల్లో కోమాకు వెళుతున్నారు. మరికొందరు చనిపోతున్నట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ చాందిపుర వైరస్ నివారణకు ప్రత్యేకించి మందులులేవు. ముందస్తుగా గుర్తిస్తే కొంతమేర కట్టడిచేయవచ్చని వైద్యులు చెపుతున్నారు. ముందుగా మురుగు జలాలను పంపింగ్‌చేయడం, దోమలమందులు పిచికారి చేయడం వంటివి చేపట్టడమే అందుబాటులో ఉన్న చికిత్స విధానంగా వైద్యులు చెపుతున్నారు.

## జార్ఖండ్ అసెంబ్లీ నుంచి 18 మంది

# బిజెపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

## బలవంతంగా బయటకు తీసుకెళ్లిన మార్షల్స్


**రాంచీ, ఆగస్టు 1:** బిజెపికి చెందిన 18 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. సభ నుంచి వెళ్లేందుకు ఆ ఎమ్మెల్యేలు నిరాకరించారు. దీంతో మార్షల్స్ బలవంతంగా వారిని అసెంబ్లీనుంచి బయటకుతీసుకెళ్లారు. జార్ఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. పలువురు బిజెపి ఎమ్మెల్యేలు బుధవారం అసెంబ్లీలో నిరసనకు దిగారు. పలు కీలక సమస్యలపై ప్రశ్నలకు సిఎం హేమంత్ సోరెన్ సమాధానం ఇచ్చేందుకు నిరాకరించడంతో సభలో గందరగోళం సృష్టించారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ ద్వారా వారిని బయటకు పంపారు. దీనికి నిరసనగా బిజెపి ఎమ్మెల్యేలు బుధవారం రాత్రి అసెంబ్లీ లాబీలోనే నిద్రించారు. కాగా, గురువారం అసెంబ్లీ ప్రారంభం కాకముందు బిజెపి ఎమ్మెల్యేలు స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లారు. సిఎం హేమంత్ సోరెన్ రాజీ నామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కొన్ని పత్రాలను చించివే



శారు. దీంతో సభ ప్రారంభానికి ముందు అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వాదానికి దిగారు. సభలో గందర గోళ పరిస్థితి కొనసాగడంతో స్పీకర్ రవీంద్రనాథ్ మహతో చర్యలు చేపట్టారు. 18 మంది బిజెపి ఎమ్మెల్యేలను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు సస్పెండ్ చేశారు. అయితే వారు సభ నుంచి బయటకు వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.

## సాయుధదళాల వైద్యసేవలకు మొదటి మహిళా డైరెక్టర్‌జనరల్

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** సాయుధదళాలకోసం ఏర్పాటు చేసిన వైద్యసేవల విభాగంలో మొట్టమొదటి సారిగా రక్షణశాఖ మహిళా డైరెక్టర్‌జనరల్ నియామకానికి ప్రాధాన్యతనిచ్చింది. పశ్చిమ ఎయిర్‌కమాండ్‌లో మొట్టమొదటి ప్రిన్సిపల్ మెడికల్ అధికారిణిగా కూడా కొనసాగారు. ఇపుడు లెఫ్టినెంట్ జనరల్ సాధనా సక్సేనా నాయర్‌ను వైద్యసేవల విభాగం డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సాయుధదళాల వైద్యకళాశాలనుంచి డిగ్రీ పొందిన ఆమెకు మంచి అకడమిక్ రికార్డు ఉంది. 1985లో ఆర్మీమెడికల్ కార్ప్స్ విభాగంలో ఆమె జాయిన్ అయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ నాయర్ విభిన్న అర్హతలు కూడా పొందారు ఫ్యామిలి మెడిసిన్‌లో



పిజి, ప్రసూతి, శిశు ఆరోగ్య విభాగాల్లో డిప్లొమాలు కూడా సాధించారు. ఎయిమ్స్‌లో మెడికల్ ఇన్‌ఫర్మేటిక్స్‌లో రెండేళ్లపాటు శిక్షణ కూడా పొందారు.

# రేవంత్ కృషితో 50 యేళ్ల నాటి స్వప్నం సాకారం

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భావోద్వేగం



**హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం ఒక బలమైన అడ్వకేట్‌ను పెట్టి నా నాయకత్వంలో ఒక ఎస్సీ ఎమ్మెల్యేల బృందంను ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం వల్లే చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడు గురు సభ్యులు కలిగిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరచడం చారిత్రాత్మకమైనది అని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ విషయంలో మాట్లాడటానికి అవకాశం స్పీకర్ ఇచ్చినా అప్పటికే సభలో బుధవారం ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ సభ్యులు సభను అడ్డుకుంటున్నారు. దీనితో ఆయన ప్రసంగం మొదలుపెట్టడానికి చాలాసేపు ఆగాల్సి వచ్చింది. బిఆర్ఎస్ సభ్యులు రాజనర్సింహ పట్ల గౌరవం ఉంది కానీ మా మహిళా సభ్యులకు జరిగిన అగౌరవానికి నిరసన తెలుపుతున్నామని అనడంతో ఆయన లౌక్యంగా సభలో తన ప్రసంగాన్ని ఇలా ప్రారంభించారు.

ప్రజాస్వామ్యంలో ఈ చట్టసభ పవిత్రమైన భవనం. బలమైన ప్రతిపక్షం ఒక ప్రజాసామ్య బలంగా ఉందనడానికి ఒక సంకేతం ఎన్ని విభేదాలు ఉన్నా భేదాలున్న మనస్పర్థలున్నా అది ప్రజాస్వామ్యంలో ఒకభాగం మాత్రమే. మనం మహిళల పట్ల సభ్యతతో మర్యాదగా ఉండాలి ఏంఉన్న మనం కూర్చొని మాట్లాడుకోవాలే. సభ సాఫీగా నడవాలే. అందులో ప్రత్యేకంగా ఈరోజు సుమారు 50 సంవత్సరాల కల అది ఎంత భావోద్వేగ అంశం అంటే ఎందరో ప్రాణాలను బలిదానం చేసుకున్నారు. ఈ వర్గీకరణ అనేది ఒక వర్గానికి వ్యతిరేకం కాదు. సమన్యాయం సమధర్మం ఇది చారిత్రాత్మ తీర్పు ఏడుగురు జడ్జీలు 6:1 తీరు అనుకూలంగా ఇచ్చారు. మేం భావోద్వేగంతో ఉన్నాం దీని వెనుక అంశం చెపుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క శ్రీధర్‌బాబు ఎంతగానో కృషి చేశారు. డెలిగేడ్ లీడ్ చేసి సుప్రీంకోర్టులో వాదన వినిపిద్దాం అని వర్గీకరణకు సమతుల్యతకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి డెలిగెషన్ అప్పుజెప్పారు. దానికి నన్ను నాయకత్వం వహించేలా ముఖ్యమంత్రి చేశారు. అనంతరం కడియం శ్రీహరిని మాట్లా డాల్సిందిగా స్పీకర్ కోరడంతో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున గొడవకు దిగారు. ఈ సభలో పార్టీ ఎవరిని మాట్లాడుతారో లిస్టు ఇస్తారు వారిని మాత్రమే అనుమతించాలని హరీష్‌రావు అన్నారు కానీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు.

### వర్గీకరణపై వ్యతిరేకత ప్రదర్శిస్తున్న బిఆర్ఎస్ : కడియం శ్రీహరి

భారత రాష్ట్ర సమితి సభ్యులకు అవగాహన లేదు వర్గీకరణ పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. దళితజాతులకు సమన్యాయం జరిగేందుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం తెలుగుదేశం ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వాలు శాసనసభలో ఏకగ్రీవ తీర్మాణాలు చేసి కేంద్రప్రభుత్వానికి పంపా రని ఆయన చరిత్రను గుర్తుచేసుకున్నారు. మాదిగ దండోరా ఉద్యమాలతో నేను స్వయంగా పాల్గొన్నాని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని ప్రముఖ అడ్వకేట్‌ను పెట్టడం వల్ల ఈ సమస్యకు పరిష్కారం వచ్చిందని ఆయన అన్నారు. చాలా ఆనందంగా ఉంది కేంద్రప్రభుత్వానికి కూడా మా ధన్యవాదాలు అని ఆయన అన్నారు. ఇది అందరి విజయం అని ఆయన చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చరిత్రాత్మకం

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



మల్కాజ్‌గిరి ఎపి ఈటల రాజేందర్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అభినందిస్తున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని, తీర్పును స్వాగతిస్తున్నట్లు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ పేర్కొంటూ ఎస్సీ సామాజిక అణ గారినవర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందన్నారు. అలుపెరగని పోరాటం చేసిన మంద కృష్ణమాదిగతోపాటు ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని నరేంద్రమోదీ పూర్తి మద్దతు ప్రకటించారని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాయ మాటలు చెప్పారే తప్ప వర్గీకరణ చేయలేదన్నారు. బిజెపితోనే సామా జిక న్యాయం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, కాశ్మీర్ సమస్య, 370ఆర్టికల్ రద్దు అన్నింటిని సామ రస్యంగా పరిష్కారం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానిదేనన్నారు. ఇక ఎస్సీ వర్గీకరణ కూడ సామరస్యంగా అమలవుతుందని ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# దివ్యాంగులపై వ్యాఖ్యలు చేసిన ఐఎఎస్‌పై చర్యలు తీసుకోవాలి

## శానసమండలిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రత్యేక ప్రస్తావన

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** శాసన మండలిలో గురువారం ప్రత్యేక ప్రస్తావనలకి అవకాశం కల్పించారు. ఉదయం 10 గంటలకి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. ప్రత్యేక ప్రస్తావనలకి (స్పెషల్ మెన్షన్స్) అవకాశం కల్పిసున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులతోపాటు బీఆర్ఎస్ సభ్యులు, ఎంఐఎం, బీజేపీ సభ్యులతోపాటు.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు పలు ప్రత్యేక ప్రస్తావనలను చేశారు. అలాగే పిటిషన్లకి కూడా అవకాశం కల్పించారు మండలి ఛైర్మన్. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు టి జీవన్‌రెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేస్తూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ఐఎఎస్ అధి కారిపై చర్యలు తీసుకోవాలని జీవన్‌రెడ్డి నప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని ఆ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించడానికి విస్తృతంగా వైద్యశిబిరాలను నిర్వహించాలని బీఆర్ఎస్ సభ్యుడు భానుప్రసాదరావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిన్న చిన్న ఉద్యోగులకి ప్రతినెలా వేతనాలు సక్రమంగా అమలు జరగడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణి దేవి ప్రభుత్వాన్ని కోరుతూ ప్రత్యేక ప్రస్తావన చేశారు. రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమనరెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేశారు. గల్ఫ్ కార్మికులను ఆదుకోనేందుకు గల్ఫ్ కార్మి కుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు ఎల్ రమణ ప్రత్యేక ప్రస్తావన చేశారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన వారు వివిధ కారణాలతో మృతి చెందుతున్నారని, అటువంటి వారి కుటుంబాలను ఆదు కోవాలని బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు ప్రత్యేక ప్రస్తావన చేశారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల కల్తీపై ప్రభుత్వం ఉక్కుపాదం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సభ్యుడు గోరేటి వెంకన్న శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంఐఎం సభ్యుడు మీర్జా ప్రత్యేక ప్రస్తావనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. వారికి ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇవ్వాలని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిటిషన్ ఇచ్చారు. అలాగే చాలాకాలంగా ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నర్సిరెడ్డి ప్రత్యేక ప్రస్తావన చేశారు.



# అసెంబ్లీ మీడియా పాయింట్

## బిఆర్ఎస్ నాటకాలను ప్రజలు చూస్తున్నారు

### బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అసెంబ్లీలో రెండురోజలుగా బిఆర్ఎస్‌పార్టీ నాటకాలను తెలంగాణ ప్రజలు చూస్తున్నారని.. తమకు అప్రప్రేషన్‌బిల్లుపై మాట్లాడకుండా చేసి బుల్డోజ్‌చేసే ప్రయత్నం చేశారని బిజెపి ఫ్లోర్‌లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ నిరసన తెలిపే హక్కు వారికి ఉంది కానీ వెల్‌లోకి వెల్లి రెండున్నర గంటలు రచ్చచేశారు. పది సంవత్సరాలు ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిన బిఆర్ఎస్ నేతలు తెలంగాణ కోసం పోరాడిన యువతను పూర్తిగా మోసం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌పార్టీ నేతలు ఇతర పార్టీల నేతలకు మాట్లాడేటప్పుడు అడ్డుకోకుండా ఉండాలని ఆయన సూచించారు.

### స్కిల్ వర్సిటీ ఓకే.. యూత్ డిక్లరేషన్ ఏమైంది?

#### బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

ప్రభుత్వం ఏర్పాటుచేయబోయే స్కిల్ యూనివర్సిటీలని బిజెపి స్వాగతిస్తుందని..కానీ భాగ్యనగర్ అమ్మవారి సాక్షిగా రేవంత్‌రెడ్డి చేసిన యూత్ డిక్లరేషన్ ఏమైందని బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ నిరుద్యగులకు నాలుగువేల భృతి, సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు మరిచి పోయారన్నారు. రైతు రుణమాఫీపై అనేక ఆంక్షలు విధిస్తున్నారని ..ఆంక్షలు లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు. అలాగే ఆరుగ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలు ఇచ్చి బడ్జెట్‌లో కేటాయింపులుచేయకుండా మమఅనిపిం చారన్నారు.

### అడ్డంకులెన్నీ సృష్టించినా ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

#### కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం



యువత కోసం స్కిల్ యూని వర్సిటీ తెస్తే చర్చలో పాల్గొనాలని విన్నవించినా బిఆర్ఎస్ నేతలు స్పం దించలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువత నోట్లో మట్టికొట్టిందని ..వారి పాలనలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాళాశాలలు సైతం ఏర్పాటు కాలేదన్నారు. వైస్ ఛాన్సలర్‌పోస్టులను సైతం రాజకీయ పునరావాసం కింద ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ వాటన్నింటినీ సరిద్దిద్దే ప్రయత్నం చేస్తుందని సభలో కావాలనే మహిళలను ముందు పెట్టి రాజకీయ చేస్తున్నారన్నారు. విలువైన సూచనలు ఇవ్వకుండా పనికిరాని అంశాలను ముందు పెడుతున్నారని వీటన్నింటిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టిం చినా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు.

### సిఎం దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని ఖండిస్తున్నాం

#### కాంగ్రెస్ విప్ ఆది శ్రీనివాస్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తుమని కాంగ్రెస్ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని నిర్ణయం ఎందుకు తీసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. మహిళా రైతు రుణమాఫీ చేసినందుకా అని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి సబితా ఇంద్రారెడ్డిని అక్కా అన్నారే తప్ప ఎలాంటి తప్పుగా మాట్లాడలేదన్నారు

# పాఠశాల విద్య నుంచే నైపుణ్య శిక్షణ అవసరం

## కృష్ణమాదిగ పోరాటం ఫలించింది.. అభినందనలు

## సబిత వివాదాన్ని స్పీకర్ చర్చలతో పరిష్కరించాలి

### సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** స్కిల్ యూనివర్సిటీ బిల్లు తీసుకొని రావ డం సంతోషకరమైనదే అయినప్పటికీ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధి పెంపొందించేలా నాణ్యతా ప్రమాణాలతో బోధించే చర్యలు చేపట్టాలని అందులో చదువుకున్న వారికి ఉద్యోగాలు దొరకడం లేదని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ముందు పాఠశాల, కళాశాల స్థాయిలో అక్కడ పటిష్టం చేయకుండా పైస్థాయిలో చర్యలు తీసుకొంటే ఫలితం ఉండదు. కింద స్కూల్ స్థాయి నుంచి వృత్తివిద్యా కోర్సులు పెట్టాలి. అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ చేసుకొంటూ రావాలి.. స్కిల్ యూనివర్సిటీ బిల్లు పెట్టారు. స్కిల్ యూనివర్సిటీ సంబంధించి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. వందల ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. నియోజకవర్గ స్థాయిలో అక్కడి వనరులను సద్వినియోగం చేసుకుంటూ సాంకేతికను జోడించేలా చర్యలు చేపడితే నిరుద్యోగం అంతమవుతుంది. ఇక ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం అని ఆయన తెలిపారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన మంద కృష్ణమాదిగను అభినందిస్తున్నాం. గతంలో మన బర్దన్ స్పందించారు. అందుకే ఎస్సీ వర్గీకరణ చేపట్ట దానికి దోహదమైందని ఆయన వివరించారు. కూనమనేని సాంబశివరావు మాట్లాడుతుంటే బిఆర్ఎస్ నినాదాలతో సభ దద్దరిల్లింది. ఆయన పలుమార్లు బిఆర్ఎస్ అభ్యర్థులను మాట్లాడాటానికి అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న ఒక ఘటన జరిగింది. నాకు బాధ బాధేస్తుందన్నారు. తమను అడ్డుకొనే బిఆర్ఎస్ అభ్యరులు, ఆ సోదరిమణుల పట్ల సానుభూతి ఉంది. దానికి సంబంధించి భిన్నాభిప్రాయం లేదు. అక్కడ మాట్లాడే ఒరవడిలో జనరల్‌గా అవమానపరిచే ఉద్దేశంతో అన్నారా లేదా అని చూడాలి. అందులో వాళ్లిద్దరికి అక్కాతమ్ముళ్ల అనుబంధం ఉంది. బంధుత్వం ఉంది. అందువల్ల దాన్ని మనం ప్రొలాంగ్ చేయకుండా ఒకచోట కూర్చొని, స్పీకర్ రూమ్‌లో పరిష్కారం చేసుకోవడం మంచిదన్నారు., ఇప్పుడు చిన్న అంశంమీద తేడా వచ్చింది నేనే మొదటి వ్యక్తి మహిళలు గౌరవించడంలో సెంటిమెంట్ దెబ్బతిన్నది పరి ష్కారం ఎలా చేయాలని చూడాలి. మీ మనసులో పెట్టుకోకుండా పరిష్కారం చేసుకోవాలి స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి స్పీకర్ గారు.. మీరు సబితమ్మ అంశంలో జరిగిన విషయం పరిష్కరించడానికి మీరు సభ్యులను సమా వేశపరచాలని ఆయన సాంబశివరావు కోరారు. రాష్ట్ర ప్రజలకు కావాల్సి చట్టసభల్లో చర్చించుకొనే వాతారణం నెలకొల్పాలని ఆయన కోరారు.

# స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం

## బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, అంతేకాకుండా ప్రాధాన్యత రంగాలను సైతం గుర్తించలేదని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం శాసనసభలో యంగ్ ఇండియా, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ బిల్లును ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల అవసరాలకు అనుగుణంగా యువతలో స్కిల్స్‌ను డెవలప్‌మెంట్ చేయ డం, ప్రైవేటు రంగంలో వస్తున్న కంపెనీలకు వారికి అవసరమైన స్కిల్స్ ఉన్న యువత లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో సంప్రదాయ యూని వర్సిటీల కంటే కూడా స్కిల్స్ డెవలప్‌మెంట్ యూని వర్సిటీలు రావాలన్న ఆలోచన మొదట ప్రధానమంత్రి నరేంద్రమోడి సర్కారు చేసిందన్నారు.

2014లో మోడీ ప్రభుత్వం కేంద్రంలో తొలిసారిగా ప్రత్యేకంగా మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్యూనర్‌షిప్‌శాఖను ఏర్పాటు చేసిందన్నారు.

గత ప్రభుత్వం చేయని వాటిని సరిచేస్తూ ప్రస్తుత సర్కారు పూర్తి ప్రభుత్వ రంగం యూనివర్సిటీ కాకపోయినా, ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ యూనివర్సిటీ ఆఫర్ చేస్తున్న కోర్సుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ అంశం ఉందో లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం అన్నారు.

కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలో ఆదిలాబాద్, నిర్మల్ నుంచి హైదరాబాద్ వరకు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ హామిని అమలు చేయడంలో భాగంగా ఈ స్కిల్ యూనివర్సిటీ బ్రాంచులను కొన్ని కోర్సుల్లో అయినా జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసే అంశాలపై ప్రభుత్వం పరిశీలించాలన్నారు. యూత్ డిక్లరేషన్‌లో కూడా యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కోసం రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణ సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామిని ఎప్పటి నుంచి అమలు చేస్తుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు.

# వారిని సస్పెండ్ చేయరు.. మైక్ ఇవ్వరు, ఇది కరెక్టు కాదు

## డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ స్కిల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలి: ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిపేరు తీసుకొచ్చారు కాబట్టి ఆమెకు వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వాలని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ స్పీకర్‌ను కోరారు. తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ మహిళా సభ్యులనుద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఇచ్చిన వాయిదా తీర్మానంకు నోటిసు ఇచ్చారు. స్పీకర్ తమను పట్టించుకోవడంలేదని అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డి తను మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. అక్బరుద్దీన్ మైక్ ఇవ్వాలని నిన్నటి నుంచి మైక్ ఇవ్వలేదని అన్నారు కనీసం సభను క్రమశిక్షణలోపెట్టండి లేదా నిబంధన ప్రకారం సస్పెండ్‌చేయాలి. మీరు సస్పెండ్ చేయరు మైక్ ఇవ్వరు ఇది కరెక్ట్‌కాదు అని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ పెట్టడం కాదు అందులో శిక్షణపొందిన వారికి ఒక ప్లేస్‌మెంట్ చూపే యంత్రాగం కూడా ఉండాలని డిజిటల్ ఎంప్లామెంట్ ఎక్ఛెంజ్ ఆఫీసు ఏర్పాటు చేయాలని అక్బరోద్దిన్ కోరారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అందులో ఉండాలని సూచించారు. ఏడు, పదవతరగతి చదివిన వారికి కూడా అందులో వృత్తిశిక్షణ చేపట్టాలని సూచించారు. సాంకేతిక శిక్షణ ఇచ్చే ఇతర వ్యవస్థలను నిర్వీర్యం చేయకుండా వాటినికూడా స్కిల్ యూనివర్సిటీకి అనుబంధంగా తీసుకొని రావాలని కోరారు. ప్లంబర్, సెంట్రింగ్, ఫాల్‌సిలింగ్ వంటి అనేక రంగాలలో తెలంగాణ యువకులు లేరని ఇరత రాష్ట్రాల వాళ్ళతో భవననిర్మాణం పనులు చేయిస్తున్నామని ఆయన తెలిపారు.

# మధ్యప్రదేశ్ బిసి కమిషన్ కార్యదర్శితో తెలంగాణ బిసి కమిషన్ భేటీ

## లోకల్‌బాడీ ఎన్నికల నివేదికపై వివరణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న లోకల్‌బాడీ ఎన్నికల నేపథ్యంలో.. మధ్యప్రదేశ్ బీసీ కమిషన్ కార్యదర్శితో తెలంగాణ బీసీ కమిషన్ ప్రత్యేకంగా భేటీ అయింది. గురువారం బీసీ కమిషన్ కార్యాలయంలో మధ్యప్రదేశ్ బీసీ కమిషన్ కార్యదర్శి డాక్టర్ సూరజ్ కోద్రేతో సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సభ్యులు సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద పటేల్, కె కిషోర్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సూరజ్ కోద్రే ప్రత్యేకంగా ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేసన్లను నిర్ణయించడానికి ఎంపిక చేసుకున్న ప్రాతిపదికలు, ప్రశ్నావళి, క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను తెలియజేశారు.

అయితే క్షేత్రస్థాయిలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు అధిగమించిన తీరుతెన్నులను డాక్టర్ సూరజ్ సవివరంగా తెలంగాణ బీసీ కమిషన్‌కి వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్‌తోపాటు.. సభ్యులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

# మాదిగలకు ద్రోహం చేసింది కాంగ్రెస్సే

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం : ఎమ్మెల్యే హరీశ్‌రావు

### పోడియం వద్ద నినాదాలు

### చివరకు బిఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఎస్సీ ఎస్టీ ఉపవర్గీకరణ అంశంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును బిఆర్ఎస్ పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని మజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరుహరీష్‌రావు అన్నారు. తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశపై ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 29నవంబర్ 2014లో వర్గీకరణకు బిల్లుపెట్టామని గుర్తుచేశారు. ఏకగ్రీవ తీర్మానం చేయడంతో పాటు ఆ తీర్మానం కాపీని స్వయంగా కెసిఆర్ దళిత ఉప ముఖ్యమంత్రిని దళిత నాయకులను తీసుకొని వెళ్ళి ప్రధానమంత్రిని కలిసి అందజేశారని తెలిపారు. అంతేకాదు వర్గీకరణ ప్రాధన్యత ప్రధానికి కెసిఆర్ వివరించారు. ప్రధాని కూడా ఆరోజు న్యాయమైన డిమాండ్ అని స్పష్టంగా అన్నారు అని ఆయన తెలిపారు. ఎన్నోత్యాగాలు బలిదానాలు చేసి ఎస్సీల వర్గీకరణ సాధించుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసంచేస్తే గాంధీభవన్‌లో పెట్రోల్ పోసుకొని కొంత మంది ఆత్మాహుతి చేసుకున్నారని కానీ వాళ్ళను పట్టించుకోలేదని ఆయన గుర్తుచేశారు. ఆకుటుంబాలను కాంగ్రెస్‌పార్టీ ఆదుకొందని ఆయన తెలిపారు. ఆనాడు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో చాలా మంది గాంధీభవన్ ముట్టడికి వచ్చారని హరీష్ చెప్పారు.

స్కిల్‌యూనివర్సిటీకి కూడా ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. మహిళాసభ్యులను అవమానించిన ఈ సభ కౌరవసభలా జరుగుతోందని ఎన్నటికై పాండవులదే విజయమని ఆయన అంటూ ఉండగా మైక్ కట్‌చేశారు. దీనితో వెల్‌లోకి హరీశ్‌రావు దూసుకొచ్చారు ఆయన వెనుక మిగితా ఎమ్మెల్యేలు వచ్చి చప్పట్లు కొడుతూ నినాదాలు చేశారు. వారి నిరసనల మధ్య విప్‌అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపెల్లి సత్యనారయణ, మందలసామ్యూల్, వేమలు వీరేశం, లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ తెలంగాణలో అణగారిన వర్గాకలు సమాన అవకాశం లభించేందుకు ఈ తీర్పు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ప్రయత్నం చేశారని ధన్యవాదాలు తెలిపారు. మహిళా ఎమ్మెల్యేలకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోడియం చుట్టూనిలబడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభనుంచి వాకౌట్ చేసి వెళ్ళిపోయారు.

### బడేభాయ్..చోటేభాయ్

### నినాదాలతో దద్దరిల్లిన సభ

బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి సభను సజావుగా సాగించాలని బిఆర్ఎస్ అభ్యర్థులపై ఆగ్రహం వ్యక్తం చేయగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్‌లో భడేబాయ్, చోటభాయ్ ఏక్ హోగయా అంటూ నినాదాలు ఇచ్చారు.

# ఎసిబి వలలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది

## లంచం తీసుకుంటూ పట్టుబడిన ధరణి ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్



ఎసిబికి చిక్కిన ధరణి ఆపరేటర్ చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్

**అమీన్‌పూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ తహశీల్దార్ కార్యాల యంలో ధరణి ఆపరేటర్ చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్‌లు రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. బండ్లగూడకు చెందిన వెంకటేశం యాదవ్ వారసత్వం ఫార్వర్డ్ కోసం సంప్రదించగా రూ.30 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు వెంకటేశం ఏసీబీ అధికారులను సంప్రదించగా అరుణ్‌కు లంచం డబ్బులను ఇచ్చాడు. అరుణ్‌కు చెందిన టీఎస్ 15ఎఫ్‌బీ5102 గల బెలెనో కారులో నుంచి ఏసీబీ అధికారులు లంచం మొత్తం రికవరీ చేసి రసాయన పరీక్షలు చేయగా పాజిటీవ్ అని తేలింది. అరుణ్‌‌ఉ. జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# రేపటితో ముగియనున్న దోస్త్ స్పెషల్ ఫేజ్ వెబ్‌ఆప్షన్లు

## నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీ సెస్ తెలంగాణ(దోస్త్)-2024లో స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి రేపటి(శనివారం)తో గడువు ముగియనుంది. స్పెషల్ ఫేజ్‌లో జులై 25 నుంచి ఈ రోజు(ఆగస్టు 2) వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను జులై 27 నుంచి రేపటి(శనివారం) వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 6న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 7 నుంచి 9 వరకు కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే.

# నేటితో ముగియనున్న ఎప్‌సెట్ ఇంజినీరింగ్ రెండోవిడత సెల్ఫ్ రిపోర్టింగ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడత సీట్ల కేటాయింపును జులై 31న చేపట్టగా.. సీటు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి నేటి(శుక్రవారం)తో గడువు ముగియనుంది. బుధవారం చేపట్టారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,509 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 81,490 సీట్లను రెండో విడతలో కేటాయించారు. రాష్ట్రంలో 98,435 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాగా.. వారిలో రెండో విడతలో 70,129 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. మొత్తం 81,490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5907 సీట్లకుగానూ 5014 సీట్లను కేటాయించారు.

# యంగ్ ఇండియా వర్సిటీతో యువత ఉపాధికి భరోసా

### 17 కోర్సులు ప్రవేశపెట్టి డిగ్రీ పట్టా అందిస్తాం

### ఈ యేడు ఆరు కోర్సులు ప్రారంభం.. రెండువేల మందికి శిక్షణ

### అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకొని ఆర్థిక స్వావలంభనతో ఉన్న స్థానాల్లో స్థిరపడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. విద్య,నీటిపారుదలకు దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రాధ్యత ఇచ్చారని అదే స్పూర్తితో తెలంగాణ ప్రభుత్వం ది యంగ్ఇండియా తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లును తీసుకొచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. నేటి యువత డిగ్రీ పట్టాలు తీసుకొని సరైన నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. స్కిల్ యూనివర్సిటీ ద్వాఆరా యువతకు నైపుణ్యాలు నేర్చుకొని స్థిరపడుతారని చర్చసందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు.

సాంకేతిక నైపుణ్యాలు పెంచుకొన్న యువత ప్రపంచంతో పోటిపడుతారని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తంచేశారు. యంగ్ ఇండియా తెలంగాణ యూనివర్సిటీ 17కోర్సులు విద్యార్థుల కోసం తీసుకురానున్నట్లు ప్రకటించారు. వృత్తినైపుణ్యం లేకపోవడంతో పట్టాలు ఉన్నా ఉద్యోగాలు దొరకలేదన్న రేవంత్ దేశానికి ఆదర్శంగా నిలపాలనే ఉద్దేశ్యంతో స్కిల్ వర్సిటీ రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇందిరాగాంధీ చదువుకునే విద్యార్థులకుస్కాలర్ షిప్ ఇచ్చి ప్రోత్సహిస్తుందని రాజీవ్‌గాంధీ దేశానికి సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చారని ఆయన గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌లో ఐటిరంగ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ పునాదులు వేశారని ఆయన అన్నారు. మారుతున్న ప్రపంచంతో దేశం యువత మారాలని అప్పడే కాలంతో పోటీ పడి మంచి ఆర్థిక ఉన్నతి పొందుతారని ఆయన తెలిపారు. అందరికి అందు బాటులో అన్ని రకాల నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. యంగ్ ఇండియా పేరు పెట్టడానికి కారణం మహాత్మాగాంధీ పత్రిక యంగ్ఇండియా స్ఫూర్తితీసుకొన్నామని సభకు రేవంత్ వివరించారు. సిల్క్ యూనివర్సిటీ అందరికి అందుబాటులో ఫీజు విధానంఉంటుందని రూ.50వేల మాత్రమే అని ఆయన తెలిపారు. టాటా గ్రూప్ సౌజన్యంతో పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటి సడుస్తుందనిఅన్నారు. ఇందులో 17 కోర్సులు వుంటాయని తెలిపారు. అవసరమైతే ఎస్సీ ఎస్టీ బిసి ఓబిసిలకు పిల్లలకు ఫీజు రియంబర్స్‌మెంట్ చేస్తామని ఉచితంగా విద్యను అభ్యసింపచేస్తామని తెలిపారు. ఈసంవత్సరం ఆరుకోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు. శిక్షణ ఇచ్చేందుకు కొన్ని సంస్థలు ముందకు వచ్చాయని ఆయన తెలిపారు.

వచ్చేఏడాది 2వేల మందికి శిక్షణ ఇస్తామని తెలిపారు., ఈకామర్స్,బ్యాంకింగ్ ట్రైనింగ్ ఇస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సంవత్సరం స్కూల్ ఆఫ్ ఫార్మసుటికల్ అండ్ లైఫ్ సైన్సెస్ స్కూల్ ఆఫ్ ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, స్కూల్ఆఫ్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీస్ ఇన్సూరెన్స్, స్కూల్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంటీరియర్స్ స్కూల్ ఆఫ్ రిటైల్ ఆపరేషన్ అండ్‌మేనేజ్‌మెంట్ స్కూలనఆఫ్ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్స్ కోర్సులు ప్రారంభిస్తామని తెలిపారు.

జిల్లాలో కూడా శిక్షణ కళాశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు యుపిఏ హాయంలో రాష్ట్రానికి ఐటి అనేక సంస్థలు వచ్చాయనితెలిపారు గురువారం సాయంత్రం ముచ్చెర్లలో 57 ఏకరాలలో స్కిల్ యూనివర్సిటీకి భూమి పూజచేస్తున్నామని ప్రకటించారు. ఒక్కరోజు కూడా వేస్‌చేయకుండా ఆరు కోర్సులు ప్రారంభిస్తామని రెండువేల మందికి తొలిసంవ్సరం శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. డిగ్రీ పట్టా ఇచ్చి అంతర్జాతీయ మార్కెట్‌లో యువతకు మంచి అవకాశాలు వచ్చేలా తయారించడమే తెలంగాణ ప్రభుత్వధ్యేయం అన్నారు.స్కిల్ యూనివర్సిటీ లక్షలాది యువతకు ఉపాధికల్పించేందుకుఏర్పాటు చేయబోతున్నాం అయితే ప్రతిపక్ష నేత సభకు వచ్చి ఆయన అనుభవం అంతా రంగరించి మంచి సలహాలు ఇస్తారని ఆశించాను ఆయన రాలేదు.ఆయన వస్తే సంతోషం ఉండేది ముఖ్యమంత్రి అని బాధపడ్డారు.




గురువారం జరిగిన కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎబికె, సంజయ్‌బారు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

## తెలుగు జర్నలిజానికి వన్నె తెచ్చిన ఎబికె

### 'అలుపెరుగని అక్షరాయుధుడు' గ్రంథావిష్కరణలో వక్తలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలుగు జర్నలిజానికి మాజీ సంపాదకులు, సుప్రసిద్ధ పాత్రికేయులు ఎబికె ప్రసాద్ స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వయోధిక పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో ఎబికె ప్రసాద్ 90 యేళ్ల వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా 'అలుపెరుగని అక్షరాయుధుడు–ఎబికె' అనే గ్రంథాన్ని మాజీ ప్రధానమంత్రి సలహాదారు, ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్, మాజీ సంపాదకులు డాక్టర్ సంజయ్‌బారు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కె.రామచంద్రమూర్తి, సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, అర్వీ రామారావులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంజయ్‌బారు మాట్లాడుతూ ఎబికె ప్రసాద్ ఒక మంచి జర్నలిస్టే కాదు గొప్ప రచయిత అని కొనియాడారు. తెలుగు జర్నలిజానికి వన్నె తెచ్చిన వ్యక్తి ఎబికె అని, నేటి జర్నలిస్టుల్లో ఆ నిబద్ధత కరువైందన్నారు. జ్ఞానవంతమైన సమాజానికి పుస్తక పఠనం ఎంతో అవరమని, కాని ప్రస్తుత పరిస్థితుల్లో అది లోపించిందన్నారు. ఇలాంటి తరుణంలో సాంప్రదాయ జర్నలిజానికి ఎబికె ప్రసాద్ ప్రతీకగా నిలుస్తారన్నారు. ఆయన తన జీవితాన్ని మొత్తం మీడియాకు అంకితం చేశారన్నారు. ఎబికె ప్రసాద్ ఒక ప్రైవేట్ లైబ్రరీ అని, వివిధ రచనలతో ఆయన సమాజానికి జ్ఞానం అందించారన్నారు. వాటి ఆంగ్ల అనువాదాలు ప్రపంచ వ్యాప్తంగా అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఏ కొత్త పత్రిక వచ్చినా అది ఎబికె సారథ్యంలోనేనని అందరూ మాట్లాడకునే వారన్నారు. తాను ఎబికె వద్ద శిష్యరికం చేయకపోయినా ఆయన అభిమానుల్లో తానొకరినని తెలిపారు. ఎబికె ప్రసాద్ మాట్లాడుతూ తెలుగును అధికారభాషగా ప్రకటించడంలో సంజయ్‌బారు పాత్ర గొప్పదని పేర్కొన్నారు.

# పెన్షన్ పంపిణీ విధానం భేష్

### నెల మొదటి రోజునే అందరికీ అందించాం

### గ్రామ సచివాలయ సిబ్బందికి అభినందనలు: ఎపి డి.సిఎం పవన్



**విజయవాడ.ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** పెన్షన్ పంపిణీ విధానంలో సిఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అద్భుత ఫలితాలను ఇస్తోందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు.పెంచిన పెన్షన్ల మొత్తాలను ఆగస్టు నెల పెన్షన్ల మొదటి రోజునే విజయవంతంగా లబ్దిదారులకు ఇచ్చామని ఆయన తెలిపారు. ఎపిలో గురువారం పెన్షన్ల పంపిణీపై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు.ఈ విషయంలో గ్రామ సచివాలయాల సిబ్బంది పకడ్బందిగా నిర్వహించారన్నారు. రాష్టంలో రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఉదయం పెన్షన్ల పంపిణీ ప్రారంభమైన రెండున్నర గంటల వ్యవధిలోనే 63 శాతం పూర్తవగా, మద్యాహ్నం 12.30 గంటల ప్రాంతానికి 91.83 శాతం పంపిణీ పూర్తయిందని అధికారులు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఉదయం ఆరు గంటల నుండే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజే 96 శాతం పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్ధేశించారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి జిల్లా కలెక్టర్‌లకు ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇళ్ల వద్దనే పింఛన్ల పంపిణీ చేసే విషయాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పెన్షన్ల పంపిణీని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వేగంగా నిర్వహిస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఆర్డినెన్స్

### ఇప్పుడున్న ఉద్యోగాల నోటిఫికేషన్‌లో

### ఎబిసిడి వర్గీకరణ ఇతర రాష్ట్రాల కంటే ముందు మేమే అమలు చేస్తాం:

### సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం, సభలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధార్మసనం ఇచ్చిన తీర్పు స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు, ఎస్సీ రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ ఇతర రాష్ట్రాల కంటే ముందు మేమే అమలు చేస్తామని అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇప్పుడు అమలులో ఉన్న ఉద్యోగాల నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి చర్యలు తీసుకొంటామని అవసరమైతే ఆర్డినెన్స్‌ను తీసుకొస్తామని స్పష్టం చేశారు. మాదిగ సోదరులకు న్యాయం చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకొంటుందని, మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరిచాలని ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం 27ఏళ్ళుగా పోరాటం చేశారు. మాదిగ మాదిగ ఉపకులాల యువకులు దశాబ్దాలుగా పోరాం చేస్తున్నారని సిఎం పోరాట నేపథ్యంను వివరించారు. మాదిగ కులాల వర్గీకరణ కోసం వాయిదా తీర్మాణం ఆనాటి మా ఎమ్మెల్యే సంపత్ కుమార్‌పెడితే ఆయనను ఏకంగా సభనుంచి బిఆర్ఎస్ ప్రభుత్వం బహిష్కరించిందని యాదికి చేసుకున్నాడు రేంత్‌రెడ్డి. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని తీసుకొని పోతానని గత పాలకులు చెప్పి మోసం చేశారని దుయ్యబట్టారు. కానీ మాప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో మా ఎమ్మెల్యేల బృందాన్ని అడ్వకేట్ జనరల్‌ను ఢిల్లీకి పంపించామని గుర్తుచేశారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించేలా చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పోరాటంతోనే సుప్రీం కోర్టు అనుకూల తీర్పును ఇచ్చిందని ఆయన తెలిపారు. రాజ్యాంగ ధర్మాసనంకు ధన్యావాదాలుతెలిపారు.

# రుణ మాఫీలో రైతులకు రూ.12,225 కోట్లు జమ

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెండు విడతలుగా అమలు చేసిన రుణ మాఫీ నిమిత్తం రైతుల ఖాతాల్లో 12,225 కోట్ల రూపాయలను జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. లక్షన్నర లోపు రుణాలు ఉన్న 11,34,412 మంది రైతులకు ఈ సొమ్మును పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో అక్కడక్కడా ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలను ఒక్కొక్కటీ పరిష్కరిస్తూ అర్హులైన ప్రతీ రైతు కుటుంబానికి రుణ మాఫీ వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్‌ను ప్రకటించామన్నారు. రుణ మాఫీపై బిజెపి నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 2022 కలా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, ఎరువుల మీద రాయితీలు ఇస్తామని చెప్పడం తప్ప రైతాంగానికి చేసిందేమిటని ప్రశ్నించారు. బిజెపి పాలిత ఒక్క రాష్ట్రంలోనైనా రుణ మాఫీ చేసిన సంఘటనలు ఉన్నాయా అని నిలదీశారు. పామాయిల్ మీద దిగుమతి పన్ను తొలగించి రైతుల నోట్లో మట్టికొట్టారని విమర్శించారు. మద్దతు ధరల హామీని అమలు చేయకపోవడం వల్ల తెలంగాణ రైతులు తొమ్మిదేళ్లలో 2 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారని ఆరోపించారు.

# ఆడబిడ్డలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తారా?

### సీతక్కపై అమానవీయంగా పోస్టింగ్‌లు చేస్తున్న బిఆర్ఎస్

### దళిత స్పీకర్‌ను అధ్యక్షా అని పిలువలేకపోతున్న దొర

### బిఆర్ఎస్‌పై సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త:** అసెంబ్లీ అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సభ జరగకుండా అడ్డుపడుతున్నారని సిఎం ఆవేదన చెందారు. సభలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన విపక్షం ఎందుకు ఇలా వ్యవహరిస్తోందో అర్థం కావడంలేదని అన్నారు. ఆడబిడ్డలను అక్కలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తారా అని రేవంత్‌ధ్వజం ఎత్తారు. ఒక అక్క తనను నమ్మించి నడి బజారులో వదిలేసిందని, మరో అక్క తనపై రెండు కేసులు పెట్టిందని సిఎం రేవంత్‌రెడ్డితెలిపారు. తాను ఇప్పటికి కోర్టుల చుట్టు తిరుగుతూనే ఉన్నాను.తనకు మహిళల పట్ల అపారమైన గౌరవం ఉంది మంత్రి సీతక్కను తాను ఒక కుటుంబ సభ్యురాలిగా చూసుకుంటానని గుర్తు చేశారు. కానీ తమ్ముడి నమ్మించిన అక్కలు మాత్రం పదవులు పొంది మంత్రులు అయ్యారని అన్నారు. సొంత చెల్లెలు ప్రస్తుం జైలులో ఉందని ఆ చెల్లిలు గురించి ఎంత మాత్రం ఎవరు ఎక్కడ మాట్లాడరని చురకుల అంటించారు. కేంద్రప్రభుత్వంవద్దకు పోయి మాచెల్లెలను జైల్‌లో ఇంకా మూడు నాలుగేళ్ళు ఉంచుకానీ మమ్మిలి జైలుకు పంపవద్దని వేడుకున్నారని దుయ్యబట్టారు.ఆనాడు దళితులను ముఖ్యమంత్రిచేస్తామని చెప్పిన పెద్దమనిషి ఆ వర్గానికి చెందఇన వ్యక్తిని డిప్యూటి సిఎం ఇచ్చి బర్తరఫన చేశారని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

**దొరచేతికి చిక్కుకున్న అక్కలు**

సొంత చెల్లెల్ని పట్టించుకోని వాళ్ళు కూడా రాజకీయాలు చేస్తున్నారని సింఎ రేవంత్‌రెడ్డి అన్నారు. వార్డుమెంబర్‌కు గెలవని హరీష్‌రావును రాజశేఖర్‌రెడ్డి మంత్రిని చేశారని చెప్పారు.సింగిల్ విండో పదవికి కెసిఆర్ నిలబెడితే ఓడిపోయారని మదన్మోహన్ ఆయనను ఛైర్మన్ చేశారని అన్నారు. వాళ్ళు నమ్మినసొంత చెల్లెలే తీహార్ జైలులో ఉంది అని ప్రస్తుతం దొర చేతిలో అక్కలు చిక్కుకున్నారని సబిత ఇంద్రారెడ్డి సునీతా లక్ష్మారెడ్డిలను ఉద్దేశించి సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓ దళితుడు స్పీకర్‌గా ఉన్నందుకే ప్రతిపక్ష నేత సభకు రావట్లేదని అన్నారు. దళితుడు స్పీకర్‌గా పైన కూర్చొంటే అధ్యక్షా అని మైక్ అడుక్కోవడానికి దొరకు అవమానం అందుకే రావడంలేదు అని రేవంత్ భాష్యంచెప్పారు. ప్రభుత్వాన్ని పని చేసుకోనివ్వకుండా బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు.

# కేరళ వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

### నేటి నుంచి 4 వరకు.. సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని వాయనాడ్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలతో అతలాకుతలం అయిన వాయనాడ్‌ను ఆదుకోవడానికి అందరూ విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. వాయనాడ్‌లో బాధితులను ఆదుకోవడానికి నేటి(ఆగస్టు 2) నుంచి 4 వరకు విరాళాలను సేరించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్టు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. వాయనాడ్‌లో సుమారు 300 మంది ప్రాణాలు కోల్పోయారని. వందలాది మంది గాయపడ్డారని.. భారీగా ఆస్థినష్టం జరిగిందన్నారు. కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ముమ్మరంగా సహాయక చర్యలను చేపడుతోందని.. బాధితులకు పునరావాసం కల్పించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తోందన్నారు. ఈ కష్టసమయంలో వాయనాడ్ ప్రజలను ఆదుకోవడానికి ఉదారంగా విరాళాలు అందించాలని పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్రంలో ఈ నెల 2 నుంచి 4 వరకు విస్తృతంగా విరాళాలను సేకరించి రాష్ట్ర కేంద్రానికి పంపించాలని జిల్లాలను కోరినట్టు తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు.

# మరో యేడాదిలోగా మాస్టర్ ప్లాన్ 2050

### ఫార్మా రంగంలో హైదరాబాద్ దేశానికి, ప్రపంచానికి ఆదర్శం

### రీఇమాజినింగ్ హైదరాబాద్ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** మరో ఏడాదిలోగా మాస్టర్ ప్లాన్ 2050 అందుబాటులోకి రాబోతుందని, ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాలకులు,ప్రభుత్వాలు మారినా చారిత్రక హైదరాబాద్ నగర అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను కొనసాగించారని, అందుకే ప్రపంచంలోనే హైదరాబాద్ నగరానికి ఒక గుర్తింపు వచ్చిందన్నారు. గురువారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో రీఇమాజినింగ్ హైదరాబాద్ కార్యక్రమం క్రెడాయ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,క్రెడాయ్ ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మా రంగంలో హైదరాబాద్ దేశానికి,ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, 1965లో పాలకులు తీసుకున్న నిర్ణయాల ఫలితాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు. ఇప్పుడు మనం ఉన్న ప్రాంతం 25 ఏళ్ల క్రితం అటవీ ప్రాంతమని,కానీ ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్నామా? ఇంకెక్కడైనా ఉన్నామా అని అనిపిస్తోందన్నారు. హైదరాబాద్ 4.0 అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసిన ప్రాంతం బ్యాగరి కంచె... ఆ పేరు పలకడానికి కొందరు ఇబ్బంది పడొచ్చన్నారు. కానీ ఒకప్పుడు బంజారాహిల్స్‌ను కూడా అలాగే అనుకునేవారని, మరో నాలుగైదేళ్లలో బ్యాగరి కంచె గురించి గొప్పగా చెప్పుకునే స్థాయికి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ రివర్ డెవెలప్మెంట్‌తో ఒక పెట్టుబడులంటే హైదరాబాద్ గుర్తొచ్చేలా చేస్తామన్నారు. సర్వీస్,ఎలివేటెడ్ కారిడార్‌లతో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మూసీలో కలుషితం లేని నీటి ప్రవాహం ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. కొందరితో సిద్ధాంత పరంగా విభేదాలున్నా తెలంగాణ అభివృద్ధి విషయంలో మాకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. బిల్డర్స్ రాజకీయ నాయకులుగా మారితే,మేం వారిని ప్రత్యర్థులుగానే చూడాల్సి వస్తుందన్నారు. వ్యాపారాలు మాత్రమే చేస్తే ప్రభుత్వం వారికి సహకరిస్తుందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుపై అసెంబ్లీలో కాంగ్రెస్ సంబురాలు

### సిఎం రేవంత్‌ను కలిసి అభినందనలు తెలిపిన మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును స్వాగతించి, తెలంగాణలో వెంటనే అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు,ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలియజేశారు. అసెంబ్లీలోని సిఎం కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకొన్నారు. సిఎంను కలిసిన వారిలో సీనియర్ మంత్రులు దామోదర రాజనర్సింహ,ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మందుల సామేల్,కడియం శ్రీహరి, తోట లక్ష్మీకాంతరావు,కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం,కాలే యాదయ్య,ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సైతం డప్పు దరువులతో వచ్చి ముఖ్యమంత్రిని కలిసి వర్గీకరణ సంబురాలు పంచుకొని సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# కరేబియన్ క్రికెట్ లీగ్‌కు హైదరాబాద్ యువతి

### హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన మహిళా క్రికెట్ టోర్నీ కరేబియన్ లీగ్‌లో ఈసారి ఆడటానికి ఇండియా నుంచి ముగ్గురు మహిళా క్రీడాకారుణిలు ఎంపికకవ్వగా అందులో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్‌కు చెందిన ప్రణవి చంద్రకూడా ఎంపికైంది. బిసిసిఐ స్వదేశీ క్రికెటర్లను అనుమతించిన మూడు ప్రీమియర్‌లీగ్‌లలో ఈకరేబియన్ ప్రీమియర్‌లీగ్ ఒకటికాగా..మిగతా రెండు డబ్ల్యూపిఎల్ ,బిగ్‌బాష్‌లీగ్ ఇలాంటి ప్రతిష్టాత్మక లీగ్‌లో ప్రణవి భాగం కావడం హర్షణీమని హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు అన్నారు. ఈసందర్భంగా గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ఛాముండేశ్వరినాథ్‌తో కలిసి ప్రణవిచంద్రను సత్కరించి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలిన ఆకాంక్షించారు.

## డిఎంఇ పదవీవిరమణ వయసు 65 యేళ్లకు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విద్య విభాగం డైరెక్టర్ (డీఎంఈ) పదవీ విరమణ వయసును ప్రభుత్వం 65 ఏళ్లకు పెంచింది. డీఎంఈతో పాటు అడిషనల్ డీఎంఈ, మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్, టీచింగ్, జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్లకు కూడా పదవీ విరమణ పెంపు వర్తిస్తుంది. ఈమేరకు గురువారం న్యాయ శాఖ లీగల్ ఎఫైర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్, జస్టిస్ విభాగాల ప్రభుత్వ కార్యదర్శి ఆర్.తిరుపతి గెజిట్ విడుదల చేశారు.

# 5 నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం, పచ్చదనం

### అన్ని జిల్లాల కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి విడియో కాన్ఫరెన్స్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం–పచ్ఛదనం కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. స్వచ్ఛదనం,–పచ్ఛదనం కార్యక్రమం నిర్వహణపై గురువారం అన్ని జిల్లా కలెక్టర్లతో సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛదనం–పచ్ఛదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు,అర్బన్ ఫారెస్ట్ పార్కులు, సంపద వనాలు నిర్వహణ సరిగా ఉండేలా చూడాలన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఏవైనా ఎండిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు.

దోమల నివారణ,అంటువ్యాదులు అరికట్టే చర్యలు,ఇంకుడు గుంతల నిర్వహణ కొత్త ఇంకుడు గుంతల ఏర్పాట్లపై అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐదు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో రోజుకో ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక రూపొందించి వాటి వివరాలను ఇప్పటికే కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు ఈనెల 5వ తేదీన ప్రజల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించడం, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు అధికారులకు ఇది మంచి అవకాశమని, మన రాష్ట్రంలో చాలా మంది కలెక్టర్లు యువకులే ఉన్నారని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

# మార్క్‌ఫెడ్‌లో రూ.2 కోట్ల అక్రమాలు!

### ఎరువుల సొమ్ము స్వాహా

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** తెలంగాణ మార్క్‌ఫెడ్‌లో అక్రమాలు జరిగినట్లు తెలియవచ్చింది. ఎరువుల సొమ్ము దాదాపు 2 కోట్ల రూపాయల వరకూ పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఎరువుల అమ్మకాలకు సంబంధించిన సొమ్ము స్వాహా చేసినట్లు వెల్లడవుతోంది. మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల (డీసీఎంఎస్)ల ద్వారా ఏర్పాటు చేసిన సేల్ పాయింట్లలో ఈ అక్రమాలు జరిగినట్లు సమాచారం. సేల్ పాయింట్లలో ఎరువుల అమ్మకాల్లో రికార్డుల నిర్వహణలో తప్పుడు లెక్కలు చూపడం ద్వారా కోట్ల రూపాయలను కొల్లగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోపక్క మార్క్‌ఫెడ్ అధికారులు ఈ అక్రమాలపై విచారణ జరుపుగుతున్నారు. కరీంనగర్ జిల్లాలో 60 లక్షల రూపాయల మేర ఎరువుల అమ్మకం సొమ్ము దుర్వినియోగం అయినట్లు విచారణ అధికారి అయిన మార్క్‌ఫశ్రీడ్ ఛీఫ్ ఫెర్టిలైజర్ మేనేజర్ గుర్తించినట్లు తెలియవచ్చింది.

# మరింత సమర్థంగా సేవలు

### విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ సూచించారు. హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ సరఫరా ఫిర్యాదులను అతి తక్కువ కాలంలో పరిష్కరించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానానిన ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పనిచేస్తున్న విద్యుత్ కంట్రోల్ రూమ్‌లోని 1912 కాల్ సెంటర్, ఫ్యూజ్ ఆఫ్ కాల్ వ్యవస్థలో అధునాతన సాంతికేకతను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరా, బిల్లింగ్ ఫిర్యాదులు, బ్రేక్ డౌన్, ఫీడర్ల సమాచారం, బిల్లింగ్, కలెక్షన్ సమాచారం వంటి వివరాలతో కూడిన సమీకృత డాష్ బోర్డును అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఆరు నెలలుగా అంతరాయాల ఫిర్యాదులు బాగా తగ్గాయన్నారు. గత ఏడాది జూన్‌లో 5,83,672 సరఫరా ఫిర్యాదులు రాగా, ఈ ఏడాది ఇదే కాలానికి 3,97,934కు తగ్గాయని పేర్కొన్నారు.

# 'బడ్డీ' క్లాస్, మాస్ అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది

అల్లు శిరీష్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ బడ్డీ. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అదన జ్ఞానవేల్ రాజా నిర్మించారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. నేడు బడ్డీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ అవుతోంది. ఇంటర్వ్యూలో చిత్ర విశేషాలను తెలిపారు హీరో అల్లు శిరీష్. బడ్డీ మూవీని లాస్ట్ ఇయర్ మార్చిలో మొదలు పెట్టి జులైలో సినిమా కంప్లీట్ చేశాం. డిసెంబర్‌లోనే రిలీజ్‌కు తీసుకురావాలని అనుకున్నాం. నా మూవీస్‌కు గ్యాప్ వస్తోంది. ఫాస్ట్‌గా చేసి డిసెంబర్ 31 సక్సెస్ పార్టీ చేసుకోవాలని నేనూ నిర్మాత జ్ఞానవేల్ అనుకున్నాం. అయితే ఈ సినిమాలో 3 వేలకు పైగా సిజి షాట్స్ ఉన్నాయి. డైరెక్టర్ శామ్ ఆంటోనీ ఈ కథతో నా దగ్గరకు వచ్చి టెడ్డీ బేర్ పాయింట్‌తో ఉంటుందని చెప్పారు. టెడ్డీ మూవీ తమిళంలో వచ్చింది. అలాగే ఇంగ్లీష్ లోనూ ఇలాంటి సినిమా ఉందని చెప్పాను. మీరు కథ వినండి మీకు కొత్తగా అనిపిస్తుంది. స్టోరీ విన్నాక మళ్లీ ఒటిటిలో టెడ్డీ మూవీ చూడండి అన్నారు శామ్ ఆంటోనీ. హీరోయిన్‌కు విలన్‌కు ఉండే కాన్ ఫ్లిక్ట్, హీరో క్యారెక్టరైజేషన్, కథకు ఇచ్చిన జస్టిఫికేషన్స్ అన్నీబాగా స్క్రిప్టింగ్ చేశాడు. బడ్డీ పోస్టర్ రిలీజ్ నుంచి ఇది రీమేక్ కదా అని కామెంట్స్ వచ్చాయి. తెలుగు ఆడియెన్స్ మూవీ లవర్స్. వాళ్లు ఇప్పటికీ థియేటర్స్‌లోనే సినిమా చూసి ఎంజాయ్ చేయాలనుకుంటారు. బడ్డీలో లవ్ స్టోరీ ఉంటుంది. కానీ చాలాతక్కువ పార్ట్‌ఉంటుంది. కథకు ఎంత కావాలో అంతే ఉంచాడు దర్శకుడు శామ్. లవ్ స్టోరీ ఎక్కువ ఉంటే కథ డీవీయేట్ అవుతుందని ఆయన భావించాడు. బడ్డీలో 4మేజర్ యాక్షన్ సీక్వెన్సులుఉంటాయి. వాటిని చాలా న్యాచురల్‌గా ఉండేలా డిజైన్ చేయమని చెప్పాను.



హీరో అల్లు శిరీష్

# 'విరాజి'లో నా క్యారెక్టర్ ఆండీ

మహా మూవీస్, ఎమ్3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్ర ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం 'విరాజి'. ఈచిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మూవీ హైలెట్స్‌ను ఇంటర్వ్యూలో తెలిపారు హీరో వరుణ్ సందేశ్. 'విరాజి' మూవీలో నా లుక్ కొత్తగా ఉండేలా మా డైరెక్టర్ ఆద్యంత్ హర్ష డిజైన్ చేశారు. రెండు డిఫరెంట్ కలర్స్‌లో వెరైటీగా హెయిర్‌స్టైల్, ముక్కుపుడక, టూటూస్‌తో ఒక కొత్త మేకోవర్ చేయించారు. నాకు కథ కంటే ముందు నేను సినిమాలో చేసిన ఆండీ క్యారెక్టర్ లుక్ ఎలా ఉంటుందో డైరెక్టర్ వివరించారు. సినిమా కంప్లీట్ అయ్యాక ఇప్పుడు ప్రమోషన్ కోసం మళ్లీ ఆ లుక్ కనిపిస్తున్నా. మీకు త్వరగా రిజిస్టర్ అయ్యు రీచ్ అవ్వాలంటే కొత్తగా కనిపించాలి. నాగురించి, నా సిని మాల గురించి, నాకెరీర్ గురించి ఎవరైనా ఎద్దైనా అంటే భరిస్తాను. నటుడిగా నా కెరీర్‌లో విమర్శలు కూడా ఒక భాగం. కానీ నా వైఫ్ వితిక ఫైర్ బ్రాండ్. అందుకే నా కెరీర్ గురించి స్పందిస్తూ మాట్లాడింది. 'విరాజి' ఒక మంచి సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ. ఈ కథలో అంతర్లీనంగా సోషల్ మెసేజ్ ఉంటుంది. 'విరాజి' సినిమా చూశాక నేను ఎందుకు ఈ మేకేవర్‌లో ఉన్నాను అని తెలుసుకుంటారు. ఈ సినిమా చూశాక ఆండీ క్యారెక్టర్ పట్ల గర్వపడతారు. 'విరాజి' కథలో చాలా ట్విస్టులు టర్న్ ఉంటాయి. ఒక మంచి మూవీ చేశామని మేమంతా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. 'విరాజి' సినిమా చూశాక ఎమోషన్ అయ్యాను. చివరలో హార్ట్ టచింగ్‌గా అనిపించింది. నా వైఫ్ వితికా చూసి అలాగే ఫీలయ్యింది. ప్రతీ సినిమాకు నెంతవరకు అడాప్ట్ అవగలనో అంతవరకు ప్రయత్నిస్తుంటారు. ఎబనెజర్ పాల్ 'విరాజి'కి అద్భుతమైన బీజీఎం ఇచ్చారు. ఏపీలో 'విరాజి' టూర్ చేశాం. ఆ టూర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ టూర్ విశేషాలు ఇన్‌స్టాలో షేర్ చేసుకున్నా. చీకట్లో ఉన్నవారికి వెలుగు పంచువాడు విరాజి. ఇదే టైటిల్ జస్టిపికేషన్. సస్పెన్స్, థ్రిల్లర్, హారర్ ఎలిమెంట్స్, డ్రామా, ఎమోషన్స్ అన్ని అంశాలు కథలో కలిపి రూపొందించారు. దర్శకుడు హర్ష. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా మా 'విరాజి' మూవీ రిలీజ్ కావడం సంతోషంగా ఉంది. ఫస్ట్‌వాళ్లను నేను అప్రోచ్ అయ్యాను. మంచి మూవీ చూడమని చెప్పాను. వాళ్లు చూసి మేము రిలీజ్ చేస్తామని ముందుకొచ్చారు ప్రేక్షకులు ఏదో కొత్తదనం ఉంటేనే ఆదరిస్తున్నారు. అలాంటి కొత్తదనం ఉన్న సినిమా 'విరాజి'.ఈ వారంలో ఓ పదీ పన్నెండు సినిమాలు రిలీజ్‌కు వస్తున్నాయి.


హీరో వరుణ్ సందేశ్

# 'గేమ్ ఛేంజర్' లుక్ పోస్టర్



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీబడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు,శిరీష్ నిర్మిస్తోన్న ఈసినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి ..' సాంగ్, వస్తోన్న అప్డేట్లతో గేమ్ ఛేంజర్‌పై మరింత హైప్ ఏర్పడింది. క్రిస్మస్ సందర్భంగా భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. తాజాగా జులై 31న కియారాఅద్వానీ పుట్టినరోజు ఈ సందర్భంగా గేమ్ ఛేంజర్ నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంతంగా కియరా గ్లామర్ లుక్ అభిమానులు, సినీ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. వినయవిధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్‌చరణ్, కియారాఅద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించటానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్‌స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. రీసెంట్‌గానే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసేశారు. డైరెక్టర్ శంకర్ మిగిలిన చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు.

# 'విశ్వం' నుంచి జర్నీ అఫ్ విశ్వం


మాచో గోపీ చంద్, స్టైలిష్ డైరెక్టర్ శ్రీను వైట్ల ఆప్ కమింగ్ మూవీ విశ్వం. ఈ ప్రాజెక్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మేకర్స్ - ది జర్నీ ఆఫ్ విశ్వం అనే వీడియోతో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేశారు. ఆడియన్స్‌లో ఎక్స్‌యింట్మెంట్‌ని క్రియేట్ చేస్తూ సినిమా ఎలాంటి ఎలిమంట్స్ ఉంటాయో తెలియజేసేలా ఈ వీడియోని అద్భుతంగా డిజైన్ చేశారు. వండర్ ఫుల్ విజువల్స్, డైనమిక్ అండ్ స్టైలిష్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ఈ వీడియోలో వున్నాయి. ప్రేక్షకులను అలరించే ఇంపార్టెంట్ హ్యూమర్ స్వీక్వెన్ వుంది. అలాగే ప్రేక్షకులని సీట్ ఎడ్జ్‌లో ఉంచు ఆడ్రినలిన్ - పంపింగ్ మూమెంట్స్ వున్నాయి. శ్రీను వైట్ల మార్క్ హ్యూమర్, యాక్షన్, కామెడీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తోంది. ప్రమోషనల్ వీడియోలో ప్రజెంట్ చేసిన విధంగా సినిమా విజువల్‌గా అద్భుతమైన లొకేషన్స్ చిత్రీకరించారు. గోపిచంద్ యాక్టింగ్, సైలిష్ ఇంటెన్స్ రెండిట్లో అదరగొడతారు. తన క్యారెక్టర్‌లో హ్యమర్ ఎలిమెంట్ వున్నాయి. కావ్యాథాపర్ లీడింగ్ లేడీగా పరిచయమైంది. మొత్తం మీద ది జర్నీ ఆఫ్ విశ్వం అద్భుతమైన లొకేషన్స్, హై –ఆక్టేన్ యాక్షన్, హిలేరియస్ హ్యుమర్‌తో ఆడియన్స్ ఆకట్టుకుంది. ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడిస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రీను వైట్ల పలు బ్లాక్ బస్టర్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్‌మన్నె. సినిమా రిలీజ్‌కి రెడీ అవుతోంది. నటీనటులు: 'మాచో స్టార్' గోపీచంద్, కావ్య థాపర్, వెన్నెలకిషోర్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: శ్రీనువైట్ల, సమర్పణ: దోనెపూడి చక్రపాణి, నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్ అండ్ వేణు దోనేపూడి, క్రియేటివ్ ప్రొడ్యూసర్:కృతిప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా.




దీపికా పదుకొణె నయా లుక్

# 'మిస్టర్ బచ్చన్' థర్డ్ సింగిల్

మాస్ మహా రాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై ఎక్స్‌యిట్మెంట్ పెరుగుతోంది. షోరీల్, మొదటి రెండు సింగిల్స్, టీజర్ థంపింగ్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఇప్పుడు మూవీ థర్డ్ సింగిల్ - జిక్కికి సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. లేటెస్ట్ పోస్టర్ సూచించినట్లుగా, థర్డ్ సింగిల్ జిక్కి మెలోడియస్ రొమాంటిక్ నెంబర్. పోస్టర్ రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ మెస్మరైజింగ్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేస్తోంది. ఈ సాంగ్ వారి ఆన్ స్క్రీన్ రొమాన్స్‌కు సెలబ్రేషన్‌గా మాగ్నటిక్ పెర్ఫార్మన్స్ మెలోడీని బ్లెండ్ చేసేలా ఉండబోతోంది. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ అయాంక్ బోస్ అద్భుతమైన విజువల్స్ అందిస్తున్నారు.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్‌ని ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హైవోల్టేజ్ యాక్షన్, ఎమోషన్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమా పై క్యూరియాసిటీని పెంచాయి. ఈ చిత్రం నేడు విడుదలైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాషో రీల్ ని స్కీన్ చేశారు. ప్రి రిలీజ్ ఈవెంట్‌లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు విచ్చేసిన అందరికీ థాంక్ యూ. మా దర్శకుడు రవికుమార్ చౌదరి తిరగబడరసామీ కథ చెప్పగానే నచ్చి వెంటనే చేస్తానని చెప్పాను.ఆయన చాలా హార్డ్ వర్క్ చేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ అన్ని వున్న సినిమా ఇది. ఫ్యామిలీ చూడదగ్గ మంచి ఎంటర్‌టైనర్. మా సినిమాని అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, చాలా గ్యాప్ తర్వాత వస్తున్నాను. చాలా రోజుల తర్వాత నాకు దర్శకత్వం అవకాశం ఇచ్చిన నిర్మాత శివకుమార్‌కి థాంక్స్. రాజ్‌తరుణ్ ప్రాణం పెట్టి చేశాడు. ఈ క్యారెక్టర్‌ని చాలా బ్యాలెన్స్‌గా చేశారు. మాల్వి తెలుగమ్మాయిలానే వుంటుంది. చాలా అద్భుతంగా నటించింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్స్ చెప్పారు.హీరోయిన్ మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, మంచి టీమ్‌తో కలిసి వర్క్ చేసినందుకు హ్యాపీగా వుంది. అందరూ బాగా సపోర్ట్ చేశారు. తెలుగులో పరిచయం చేస్తున్నందుకు ఈ టీమ్‌కు ధన్యవాదాలు. ఇక్కడ మరెన్నో చిత్రాల్లో మరెన్నో చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉంది. మీ అందరి సపోర్ట్‌కావాలి అన్నారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. భార్యభర్తల అనుబంధం గురించి సినిమాలో అద్భుతంగా చూపించాం. తన భార్యను కాపాడుకోవడానికి ఒక వ్యక్తి ఏ విధంగా పోరాటం చేశాడనే అంశం దర్శకుడు తెరకెక్కించాడు. అందరూ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలన్నారు. యాక్టర్ రఘుబాబు మాట్లాడుతూ, 'తిరగబడరసామీ' సినిమా చాలా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. అందరూ థియేటర్స్‌లో సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ఈ ఈవెంట్‌లో సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు. తారాగణం: రాజ్‌తరుణ్, మాల్వీమల్హోత్రా, మన్నారాచోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్‌విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి రాజా రవీంద్ర, బిత్తిరిసత్తి. సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఎఎస్ రవి కుమార్ చౌదరి.



# ఆగస్టు 4న 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్ రిలీజ్

ప్రతి కొత్త అప్‌డేట్‌తో డబుల్ ఇస్మార్ట్ కోసం యాంటిసిపేషన్ పెరుగుతూనే ఉంది. ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పవర్‌ఫుల్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ హైబడ్జెట్ మూవీ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటించి ఈ సినిమా మరింత ప్రతిష్టాత్మకంగా మారింది. మెంటల్‌మాస్ మ్యాడ్‌నెస్ లోడింగ్. డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ ఆగస్టు 4న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ట్రైలర్ పోస్టర్‌లో రామ్ పోతినేని ఇంటెన్స్, మాస్ అప్పీల్ లుక్‌లో కనిపించారు. రామ్ కమాండింగ్ ప్రజెన్స్ అదిరిపోయింది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడీగా కావ్య థాపర్ నటించింది. మాస్ట్రోమణిశర్మ సంగీతం అందించారు. సామ్ కెనాయు, జియాని జియాన్నెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీభాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇండిపెండెన్స్‌డేకి మూవీ విడుదల కానుండడంతో ఎక్స్‌యిట్మెంట్,యాంటిసిపేషన్ మరింతగా పెరిగాయి. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్‌దత్, కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూర్తి జగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, వరల్డ్ వైడ్ రిలీజ్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, సిఇఒ: విషు రెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పిఆర్ఒ: వంశీ-శేఖర్.



# 'ఉరుకు పటేల' టీజర్ లాంచ్ ఈవెంట్

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల, తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్‌లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను అడివిశేష్ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో.. తేజస్ కంచర్ల మాట్లాడుతూ, మా టీజర్ లాంచ్ చేసిన అడవిశేష్‌కి థాంక్స్. మంచి కంటెంట్‌ను ఇవ్వాలని కాస్తా టైం తీసుకున్నాను. మా నాన్నను చాలా కష్టపెట్టాను. ప్రవీణ్ లక్కరాజు మంచి సంగీతాన్ని ఇచ్చారు. ఆగస్ట్ నుంచి పాటల్ని రిలీజ్ చేస్తాం. సినిమాకు పనిచేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా దర్శకుడు వివేక్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. కెమెరామెన్ సన్నీ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. కుష్బూతో నటించడం ఆనందంగా వుంది. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. దర్శకుడు వివేక్ రెడ్డి మాట్లాడుతూ, 'టీజర్ లాంచ్ చేసిన అడవి శేష్‌కి థాంక్స్. మా సినిమాను ఒదరూ ఎంజాయ్ చేస్తారు. మా నిర్మాతే మా చిత్రానికికి ఒరిజినల్ పటేల. ఆ తరువాత హీరో తేజస్. మేం అంతా కలిసి మంచి చిత్రాన్ని తీశాం. నా మొదటి చిత్రానికే మంచి నిర్మాత దొరికారు. ఈ కథను ముందుగా నా ఏడీ మారుతి చెప్పాను. నాలుగైదేళ్ల నుంచి వాళ్లనా తోనే ప్రయాణం చేశారు. తేజస్ కథ చెబుతూ డెవలప్ చేశాం. నిర్మాత మాకే కావాలో ఎంత కావాలో అంతా ఇచ్చారు' అన్నారు. కుష్బు చౌదరి మాట్లాడుతూ, 'టీజర్‌లో పూర్తి కథను చెప్పలేదు. సినిమా స్టోరీ చాలా బాగుంటుంది. మీకు వన్ పర్సెంటేజ్ మాత్రమే చూపించాం. బాలాభాను విజనరీ ప్రొడ్యూసర్. వివేక్ మంచి కథను రాశారు. షూటింగ్ అప్పుడే అయిపోయిందా? అని అనిపించింది. తేజస్‌తో పనిచేయడం ఆనందంగా వుంది' అని అన్నారు. నిర్మాత బాల భాను మాట్లాడుతూ.. 'ఇది మా మొదటి సినిమా. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ మీద మా అబ్బాయి తేజస్ ఈ చిత్రాన్ని తీస్తున్నాం. వివేక్ మంచి కథను రాశారు. అందరూ ఆదరించండి' అని అన్నారు. ఎడిటర్ శశాంక్ మాట్లాడుతూ.. 'మా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ థాంక్స్. ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య మ్యూజిక్ మాధవ్ మాట్లాడుతూ, బాల భాను తన తనయుడికి మంచి సినిమా ఇవ్వబోతోన్నారు. ఇందులో మంచి పాటలున్నాయి. ప్రవీణ్ లక్కరాజు మంచి సంగీతాన్ని ఇచ్చాకు' అని అన్నారు. ప్రవీణ్ లక్కరాజు మాట్లాడుతూ, 'యంగ్ టీంతో పనిచేయడం ఆనందంగా వుంది. నాకు అవకాశం ఇచ్చిన బాల భాను థాంక్స్. నాకు ఎంతో ఫ్రీడం ఇచ్చిన టీంకు థాంక్స్. చాలా ట్రాక్స్ క్రియేట్ చేశాను. ఆర్ఆర్ బాగా వచ్చింది' అని అన్నారు.



# ఇంటి వద్దకే టైలర్

సమయానికి టైలర్ లేకపోవడం.. ఉన్నా ఇస్తామన్న సమయానికి దుస్తులు ఇవ్వకపోవడం.. ఫిట్టింగ్ బాగోలేకపోతే మళ్లీ వాళ్ల దగ్గరికి వెళ్లాల్సి రావడం.. దుస్తులు కుట్టించుకునేవారికి ఎదురయ్యే సమస్యలే ఇవి. ఇలాకాకుండా ఇంటికే సేవలందిస్తే అని ఆలోచించారు ఉమ. అందుకే స్టిచ్ కార్ట్‌ను తీసుకొచ్చారు. దీని ప్రత్యేకతలేంటంటే...



స్టిచ్ కార్ట్‌ని ఆన్‌లైన్‌లో సంప్రదిస్తే చాలు. వాళ్లే ఆ ప్రాంతానికి వెళ్లి, కస్టమర్ దగ్గర్నుంచి కొలతలు, డిజైన్..వివరాలన్నీ స్వయంగా తీసుకుంటారు. కుట్టడం పూర్తయ్యాక వాళ్లే తిరిగి గుమ్మం ముందుకు తీసుకొచ్చి ఇస్తారు. అంతేకాదు, వీళ్లకి ప్రత్యేకంగా డిజైన్ చేసుకున్న వ్యాన్ ఉంటుంది. దానిలో దుస్తులు సరిగా సరిపోయాయో లేదో వేసుకొని చెక్ చేసుకోవచ్చు. మార్పులేమైనా ఉంటే అక్కడే చేసిచ్చేస్తారు. అలా మళ్లీ మళ్లీ తిరగాల్సిన శ్రమ తగ్గిస్తారన్నమాట. ఈ ఆలోచన వేసింది




చెన్నైకి చెందిన **ఉమా సూర్య ప్రకాష్.** వయసు 60కి పైమాటే! ఆశ్చర్యంగా ఉంది కదా! ఇలా మోడరన్‌గా ఆలోచించడం ఆవిడకి మాత్రం కొత్తకాదు. కుటుంబ ఆర్థిక అవసారాల కోసం టైలరింగ్ మొదలు పెట్టారామె. అప్పట్లోనే ఫ్యాషన్ ట్రెండ్లను గమనించి కుట్టేవారట. ఆమెకు ఆదాయం వచ్చింది. మరింతమందికి నేర్పిస్తే వాళ్లూ బాగుపడతారు కదా అనుకున్నారట ఉమ. అందుకే కాంచీపురంలో 1979లో ఉమ టైలరింగ్ ఇన్‌స్టిట్యూట్ (యూటిఐ) ప్రారంభించారు. ఓ వైపు నేర్పిస్తూనే కుట్టడానికి ఆర్డర్లూ తీసుకునేవారు. కొందరు టైలర్లను నియమించుకుని వాళ్ల ఇంటి నుంచే కుట్టించే వీలు కల్పించారు. ముంబయి వంటి నగరాల నుంచి చీరలు తెప్పించి, డిజైనర్ ఫ్రాక్‌లు కుట్టి అమ్మేవారు.అలా చుట్టుపక్కల ఆమెకంటూ గుర్తింపు సాధించుకున్నారు. 2002లో యూటిఐ అఫీషియల్ ట్రైనింగ్ సంస్థగా గుర్తింపు తెచ్చుకుంది. దాని ద్వారా స్వయం సహాయక సంఘాలకు శిక్షణిస్తున్నారామె. ఎప్పుడూ బిజీగా ఉండే విద్యార్థినులు, ఉద్యోగినులకు టైలరింగ్ సేవలను అందుబాటులోకి తేవాలని స్టిచ్ కార్ట్‌ను తీసుకొచ్చారు. వెబ్‌సైట్, యాప్‌నీ రూపొందించుకున్నారు. దీనికి గుర్తింపు రావడంతో ఫ్రాంచైజీలనూ ఇస్తున్నారామె. నచ్చిన పనిని ప్రేమిస్తూ, నూతన పోకడలను తెలుసుకుంటూ ముందుకు సాగితే గుర్తింపు తెచ్చుకోవడం సులువే అనిపించట్లేదా..! ఉమ ప్రయాణం చూస్తోంటే? □

# స్ఫూర్తినిచ్చే అమ్మ మాటలతో..



**కమలా హారిస్.. అమెరికా ఉపాధ్యక్షురాలు. త్వరలో జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున ప్రెసిడెంట్ అభ్యర్థిగా దాదాపు ఖాయమైనట్లే. అమెరికా ఉపాధ్యక్షురాలైన తొలి మహిళగా, సౌత్ ఏషియన్‌గా, నల్లజాతీయురాలిగానూ ఇప్పటికే రికార్డు సృష్టించారీమె. రానున్న ఎన్నికల్లో గెలిస్తే, వైట్‌హౌస్‌లో అడుగుపెట్టిన మొదటి మహిళా అధ్యక్షురాలిగానూ సరికొత్త రికార్డు సృష్టిస్తారు.**

అయితే , సందర్భమొచ్చిన ప్రతిసారీ తాను ఇంత దృఢమైన మహిళగా ఎదగడంలో తన తల్లి 'శ్యామల గోపాలన్ హారిస్‌'ది పాత్ర ఎంతో ఉందంటారు కమల. ' మా అమ్మ (భారత్), నాన్న (జమైకా).. ప్రపంచ పటంలో ఎంతో దూరంలో ఉన్నా వాళ్లిద్దరినీ కలిపింది మాత్రం అమెరికానే. ఉన్నత చదువుల కోసం ఈ దేశానికి వచ్చిన వీళ్లు 1960లో జరిగిన పౌర హక్కుల ఉద్యమంలో మొదటిసారి కలుసుకున్నారు. అలా ఒకరినొకరు ఇష్టపడి 1963లో పెళ్లి చేసుకున్నారు. వాళ్లు మార్చ్‌లో పాల్గొనే సమయంలో నన్ను స్ట్రోలర్‌లో పడుకోబెట్టి తీసుకెళ్లేవారట. మా ఇంట్లోనూ అనేక అంశాలపై, ప్రధానంగా సామాజిక న్యాయం గురించిన చర్చే ఎప్పుడూ జరుగుతుండేది అని తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటారు కమల. అయితే, కమల, మాయలు పుట్టిన కొన్నేళ్లకు అభిప్రాయ భేదాలు తలెత్తడంతో శ్యామల దంపతులు విడిపోయారు. దాంతో తన ఇద్దరు కూతుళ్లనూ ఒంటరిగానే పెంచారు శ్యామల. ఇప్పటికీ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడానికి ఎంతో ధైర్యం కావాలి. కానీ, అమ్మ భయపడలేదు. అయితే, ఆ సమయంలోనూ వాళ్లిద్దరూ డబ్బు కోసం వాదించుకోలేదు. కానీ, పుస్తకాలు ఎవరికి దక్కాలనే విషయంలో మాత్రం పోట్లాడుకున్నారు అంటారు కమల.



**మాతృభాషలోనే....** అమెరికాలో మాకెవరూ లేని సమయంలో నల్లజాతీయులు కమ్యూనిటీనే అమ్మకు స్వాగతం పలికింది. ఇక్కడ మేము ఆత్మవిశ్వాసంతో పెరిగేలా చేసింది అమ్మే. ప్రేమైనా, కోపమైనా అమ్మ తన మాతృభాష తమిళంలోనే మాట్లాడేది. నేను తన కూతురిగా పుట్టినందుకూ, తన చేతిలో పెరిగినందుకు రోజూ గర్వంగా, కృతజ్ఞతగా ఫీలవుతుంటాను. అమ్మే నన్ను భయం అంటే ఎరగని, దృఢమైన వ్యక్తిగా తయారుచేసింది. మా అమ్మ ఐదు అడుగుల ఎత్తు కూడా ఉండదు. కానీ, ఆమెతో కాసేపు మాట్లాడతే చాలు. తన ఆలోచనా విధానం, దృఢమైన వ్యక్తిత్వాలకు అందనంత ఎత్తులో ఉన్నట్లు కనిపిస్తుంది అంటారు కమల.

**పరిశోధకురాలి...** అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో న్యూట్రిషన్ అండ్ ఎండోక్రినాలజీలో పిహెచ్‌డి పూర్తిచేశారు శ్యామల. మహిళలపై హార్మోనుల ప్రభావం, రొమ్ము క్యాన్సర్‌పై పరిశోధనలు చేసేవారు. దాంతోపాటే యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్, యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్‌లో పాఠాలూ చెప్పేవారు. ఆ తరవాత బ్రెస్ట్ క్యాన్సర్ స్పెషల్ కమిషన్‌లోనూ భాగమయ్యారు. రొమ్ము క్యాన్సర్‌పై అనేక పరిశోధనలు చేసిన శ్యామల.. 70 ఏళ్ల వయసులో 2009లో పేగు క్యాన్సర్‌తో మరణించారు. ఆ తరవాత కమలా హారిస్ ఆమె అస్థికలను చెన్నైలో కలిపారు.

**అది 1958..** ఆ రోజుల్లో మనదేశంలో చదువుకునే అమ్మాయిల సంఖ్యే తక్కువ. అందులోనూ విదేశీ చదువులంటే మరీ అరుదు. కానీ, తమిళనాడులో ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన శ్యామల గోపాలన్ లక్ష్యం వేరు. ఢిల్లీ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసిన ఆమె. ఎన్నో అడ్డంకులను దాటుకుని ఉన్నత చదువుల కోసం 19 ఏళ్ల వయసులోనే అమెరికా పయనమయ్యారు. అప్పటికి మనదేశంలో ఫోన్ల సదుపాయం చాలా తక్కువ. ఉత్తరాలు (ఏరోగ్రామ్స్) మనదేశం చేరేటప్పటికి రెండు వారాల సమయం పట్టేది. అయినప్పటికీ కుటుంబానికి దూరంగా ఉన్న శ్యామల.. తరచూ ఉత్తరాలు రాస్తూ అక్కడి పరిస్థితులను చెప్పేవారట.

**స్ఫూర్తినిచ్చిన అమ్మ మాటల్లో కొన్ని...** మీరు భారతీయులు, నల్లజాతీయులు అందులో సిగ్గుపడాల్సిందేమీ లేదు. ఇతరులకు చేసే సేవ మన జీవితానికి అర్థాన్నిస్తుంది. సమాజంలో అందరి కష్టనష్టాలూ అర్థం చేసుకోవాలి. ప్రజాసేవ గొప్పతనాన్ని తెలుసుకోవాలి. సామాజిక న్యాయం కోసం పోరాడాలి. కష్టపడి పనిచేయడం, చదువు రెండూ అతి ముఖ్యమైనవి. కలలు కనడమే కాదు, వాటిని సాకారం చేసుకునే బాధ్యతా మనదే. సమస్యల గురించి ఫిర్యాదులు చేయొద్దు. దాన్ని మార్చడం కోసం నువ్వేం చేస్తున్నావో ఆలోచించు. □

# అంజీర్ తింటున్నారా?

**బలహీనంగా ఉన్నవారు అంజీర్ తింటే కొన్ని రోజుల్లోనే ఆశించిన మార్పు వస్తుంది అంటారు డాక్టర్లు.** ఎందుకంటే.. అంజీర్‌లో పీచు, ఎ,బి,సి,ఇ,కె విటమిన్లు, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాల్షియం, జింక్, ఫోలేట్, రిబోఫ్లేవిన్, భాస్వరం విస్తారంగా ఉన్నాయి మరి. అంజీర్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఊపిరితిత్తుల్లో సమస్యలు, శ్వాసలో ఇబ్బందులను తొలగిస్తుంది.



ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. ఫైల్ నుంచి ఉపశమనం కలిగిస్తుంది. నిద్రలేమిని దూరం చేస్తుంది. జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. చర్మానికి కాంతి వస్తుంది, ముడతలు పడదు. అల్జీమర్స్‌తో బాధపడేవారు వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.వీటిని అలాగే తినొచ్చు. మిల్క్ షేక్, హల్వా లాంటివీ చేసుకోవచ్చు. అంజీర్‌ను ముందు రోజు రాత్రి నీళ్లలో నానబెట్టి, మర్నాడు పరగడుపున ఆ నీళ్ల పారబోసి తింటే చాలా మంచిది. రోజుకు రెండు లేదా మూడు వరకూ తినొచ్చు. వీటితో ఆకలి తీరి, శక్తిన కలుగుతుంది కనుక ఇంకా తినాలనే ఆరాటం ఉండదు. దాంతో ఊబకాయం నుంచి తప్పించుకున్నట్లవుతుంది. ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ మధుమేహంతో బాధపడుతున్న వారు, అలర్జీ సమస్య ఉన్నవారు అంజీర్ తినకపోవడమే మంచిది. □

# కండ బలానికి..

బరువు పెరగకూడదు. కండ మాత్రం పెరగాలి అనుకుంటున్నారా? అయితే మీరు ఈ మజిల్ ఫుడ్ గురించి తెలుసుకోవాల్సిందే?



**అవిసెలు :** శరీరం కొవ్వుతో నిండిపోయి ఓ ఆకృతంటూ లేకుండా బరువు పెరిగేవారు తగ్గే క్రమంలో అవిసె గింజలకి ప్రాధాననయం ఇవ్వాలి. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులని పంచే ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. ఈ గింజలతో చేసే స్మూతీలు, లడ్డూలు మేలు చేస్తాయి.

**బీన్స్:** శాకాహారులకు బి విటమిన్ మొదలుకుని ప్రొటీన్లు, పీచుని అందించి చక్కని కండ బలానినన అందించే ఆహారం బీన్స్ గింజలు.



**చికన్:** మసాలాలు వేసి వేపుళ్ల రూపంలో ఉన్న చికెన్‌ని కాకుండా.. మసాలా తగ్గించి సలాడ్ పద్ధతిలో తింటే మంచిది. కండబలం పెరుగుతుంది.

**పెరుగు:** పెరుగే కదా అని తక్కువ అంచనా వేయొద్దు. జీర్ణశక్తి పెరగాలన్నా బరువు తగ్గాలన్నా ప్రొటీన్ అందాలన్నా పెరుగు తినడమే మేలైన మార్గం.



**గుడ్లు :** ఆరు గ్రాముల ప్రొటీన్‌తో పాటు వ్యాధి నిరోధక శకినతని పెంచే జింక్, క్యాల్షియం, లూటిన్, జియాంతిన్ వంటివన్నీ పుష్కలంగా అందిస్తుంది గుడ్డు. □

# పిల్లలకు ఈ నైపుణ్యాలున్నాయా!

పిల్లలను తల్లి తన స్నేహితులు, బంధువులింటికి తీసుకెళుతుంటుంది. ఇంట్లో సాధారణంగానే ఉండే తను, తీరా బయటకెక్కడికెళ్లినా ఎక్కువగా మాట్లాడటం లేదా అక్కడ తన అల్లరితో వస్తువులన్నీ చిందరవందర చేస్తుంటాడు. ఇంట్లో మాత్రమే కాదు. బయట కూడా ప్రవర్తనా నైపుణ్యాలను పిల్లలకు అలవడేలా చేయాలంటున్నారు నిపుణులు.

✦ పిల్లలని ఎక్కువగా గ్రూపు యాక్టివిటీస్‌లో పాల్గొనేలా చేయాలి. చదువుకు భంగం కలుగుతుందంటూ పిల్లలను ఇంట్లోనే బంధించకూడదు. తోటివారితో కలిసే పిల్లల్లో సామాజికపరమైన నైపుణ్యాలు పెరుగుతాయంటోంది అబ్‌నార్మల్ చైల్డ్ సైకాలజీ జర్నల్‌లో ప్రచురించిన ఓ అధ్యయనం వారాంతాల్లో జరిగే యాక్టివిటీస్‌లో క్రమం తప్పకుండా పిల్లలు ఉండేలా చేయాలి.



✦ తోటి పిల్లలతో క్రికెట్, సైక్లింగ్, రన్నింగ్, గాలి పటాలు ఎగురవేయడం వంటివి ఆడినప్పుడు క్రమశిక్షణ మాత్రమే కాదు, అందరితో కలిసి ఉన్నప్పుడు సమయపాలన, సమయస్ఫూర్తి పిల్లలు నేర్చుకుంటారు. గుంపులో తనూ ఒకరుకావడమే కాదు, వారందరినీ తనతో కలుపుకోవడం వల్ల కలిగే సంతృప్తి అంటే ఏంటో అర్థం చేసుకుంటారు. ఇదే వారికి ఎక్కడ, ఎవరితో ఎలా ప్రవర్తిం చాలో నేర్పుతుంది.

✦. స్కూల్ లేదా మైదానంలో కొత్తగా కలిసినవారితో తమని తాము పరిచయం చేసుకోవడం, వారితో కలిసి చదవడం లేదా ఆడుకోవడమెలాగో చెప్పాలి. పేరెంట్ మీటింగ్స్‌లో అందరితో పరిచయాలు చేసుకోవడం, చేయి కలిపి ఎదుటివారితో నవ్వుతూ మాట్లాడటం వంటివి పెద్దవాళ్లు చేస్తే, వారి నుంచి పిల్లలూ నేర్చుకుంటారు. మంచి స్నేహితులను సంపాదించుకోవడానికి ఇది దోహదపడుతుంది. ✦ ఆటలో గెలిచినవారిని ప్రశంసించడం, తాము ఓడిపోయినా తిరిగి ప్రయత్నించొచ్చనే సానుకూలతను పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పించాలి. దీంతో గెలుపొందినవారిపై ద్వేషం, అసూయవంటివి ప్రదర్శించరు. అలాగే ఇతరులు చెప్పేది పూర్తిగా వినడం పిల్లలకు పేర్పించాలంటే ముందు వాళ్లు చెప్పేది తల్లిదండ్రులు శ్రద్ధగా వినాలి. అప్పుడే పిల్లలు కూడా ఆ నైపుణ్యాన్ని అలవరుచుకుంటారు.

✦ పుట్టినరోజు వంటి సందర్భాల్లో స్నేహితులందరినీ పిలవడం నేర్పాలి. ఆ పార్టీలో ఇంటికొచ్చినవారితో ఎలా మెలగాలో తెలుసుకుంటారు. ఇతరుల పట్ల మర్యాదపూర్వకమైన ప్రవర్తన, ప్లీజ్, సారీ వంటి పదాల వినియోగం అలవడుతుంది. ఇలాంటి సత్ప్రవర్తన వారికి భవిష్యత్తులో ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. జీవితంలో అనుకునన లక్ష్యాలను చేరుకొనేలా చేస్తుంది. □


# అతి నిద్రతో బాధపడుతున్నారా?



**నిద్ర పట్టక కొంతమంది బాధపడితే, మరికొందరు అతి నిద్రతో సతమతమవుతుంటారు. అయితే నిద్ర తక్కువైనా, ఎక్కువైనా ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వయసును బట్టి ఎవరికి ఎన్ని గంటలు నిద్ర అవసరమో, ఒకవేళ అతి నిద్ర సమస్యతో బాదపడుతున్నట్లయితే దానికి అధిగమించడమెలాగో తెలుసుకుందాం..**

**ఎవరికి ఎన్ని గంటలు ....** వయసును బట్టి నిద్ర సమయాలు తెలుసుకుంటే అతి నిద్రకు అడ్డుకట్ట వేయచ్చంటున్నారు నిపుణులు. తద్వారా ఎన్నో అనారోగ్యాలకు దూరంగా ఉండచ్చంటున్నారు. కొన్ని పరిశోధనలు ప్రకారం ఎవరికి ఎన్ని గంటలు నిద్ర అవసరమంటే..

1. అప్పుడే పుట్టిన పిల్లలు: 14-17 గంటలు. ఏడాది లోపు చిన్నారులు : 1215 గంటలు, 1-2 ఏళ్ల వయసున్న వారు : 11-14 గంటలు, 3-5 ఏళ్ల వయసున్న వారు: 10-13 గంటలు. స్కూలు కెళ్లే పిల్లలు (6-12 ఏళ్లు ) 9-11 గంటలు, టీనేజర్లు (13-19 ఏళ్లు) 8-10 గంటలు, పెద్దలు: 7-9 గంటలు. వృద్ధులు : 7-8 గంటలు.



**ఇలా చెక్ పెట్టచ్చు...** ఈ క్రమంలో ఒకవేళ అతి నిద్ర సమస్యతో బాదపడుతున్నట్లయితే రోజువారీ జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం అత్యవసరం అంటున్నారు నిపుణులు.

✱. రోజూ ఒకే తరహా నిద్ర సమయాల్ని పాటించాలి. అంటే. వారాంతాలు సెలవు రోజుల్లో కూడా నిర్ణీత వేళ్లకే నిద్ర లేవాలన్న మాట!

✱. కొంతమందికి రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పట్టక ఉదయం ఆలస్యంగా లేస్తుంటారు. అలాంటి వాళ్లు నిద్రకు ఉపక్రమించేలా పడకగదిలో ప్రశాంతమైన వాతావరణానినన ఏర్పాటు చేసుకోవాలి. అలాగే నిద్రా భంగంచేసే ఎలక్ట్రానిక్ పరికరాలను దూరం పెట్టాలి.

✱. కెఫీన్‌కు నిద్రను భంగం చేసే లక్షణముంది. కాబట్టి కాఫీ, టీ వంటివి పడుకునే ముందు అస్సలు తాగకూడదు.

✱. మధ్యాహ్నం ఎక్కువసేపు పడుకోవడం వల్ల కూడా రాత్రుళ్లు నిద్ర పట్టదు. తద్వారా గంటల తరబడి నిద్రపోవడానికి శరీరం అలవాటు పడుతుంది. కాబట్టి పగలు అరగంటకు మించి కునుకు తీయకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.



✱ వ్యాయామాలవల్ల ఆరోగ్యమే కాదు. నిద్ర సమయాలు కూడా అదుపులో ఉంటాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో శరీరం అలసిపోయి తద్వారా నిద్రలేమిని కూడా అధిగమించచ్చు.

✱ అలాగే ఆహారంలోనూ పలు మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. సుఖ నిద్రను ప్రేరేపించే పాలు, పాల పదార్థాలు, బాదం, కివీ పండ్లు, చామొమైల్ టీ. వంటివి తరచూ తీసుకోవడం మంచిది. వీటితో పాటు మానసిక ఆందోళనలు, ఒత్తిళ్లను దూరం పెట్టడమూ ముఖ్యమే! అయితే ఇన్ని చేసినా అతి నిద్రను దూరం చేసుకోలేకపోయినా, ఇతర అనారోగ్యాలు వేధిస్తున్నా.. వెంటనే సంబంధిత నిపుణుల్ని సంప్రదిస్తే సమస్య తీవ్రం కాకుండా జాగ్రత్తపడచ్చు. □

# ధ్యానమే మనిషికి పరమార్థం !

ఆధ్యాత్మికం



మనిషి దైనందిక జీవితంలో అనేక సమస్యలకు ఒడిదుడుకులకు గురౌతుంటారు. మనిషి మనిషికీ అనేక బాధలు ఉంటాయి. అటువంటి వాటికి ఆధ్యాత్మిక పరంగా పరిష్కారం వుంది. వాటిని ధ్యానం ద్వారా దూరం చేయవచ్చును. ధ్యానం మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది. మనసుకు ఆహ్లాదం చేకూరుస్తుంది. వివిధ రోగాల నుండి విముక్తి కల్పిస్తుంది. పూర్వం ధ్యానం ద్వారా మునులు దివ్య లోకాలను సందర్శన చేసేవారు. యోగము సిద్ధించే గొప్ప శక్తి వంతమైనది ధ్యానం ఒక పరమార్థం. దివ్యమైన యోగ మార్గం ఈ ధ్యానం అదే దివ్య జ్ఞానం కాగలదు. ధ్యానం ఒక పరమార్థం. ధ్యానం పవిత్రం, ధ్యానం పవిత్రం, ధ్యానం మహాయోగం, భోది వృక్షం దగ్గర బుద్ధుడు ధ్యానం ద్వారా మహాయోగి కాగలిగాడు. శ్రీ రామకృష్ణపరమ హంస, శారదాదేవి ధ్యానం ద్వారా యోగులు కాగలిగారు స్వామి వివేకానంద ధ్యానం ఒక సందేశం అంటారు. తదేకలగ్నంతో ఏకాగ్రతతో చేసే ఈ ధ్యానం గొప్ప ఫలితాన్ని ఇస్తుందంటారు. అందుకే ధ్యానం చేయడం ధ్యానులకు ఉత్తమం భగవద్గీతలో ధ్యాన యోగం గురించి వివరించడం జరిగింది. శరీరంలో సరికొత్త ఉత్తేజం ఈ ధ్యానం ద్వారాలభిస్తుంది. ఆరోగ్యం వికసిస్తుంది. అనారోగ్యం దరి చేరదు. ఆయురారోగనయం అభివృద్ధి చెంద గలదు. అందుకే ధ్యానం చేయడం మానవ కర్తవ్యంగా, ధ్యానం ఒక పరమార్థంగా భావించాలి. విశ్వశాంతికి మూలం ధ్యానం. సకల మానవాళికి ధ్యానం ఒక సందేశం కావాలి! అరుణాచలంలో రమణ మహర్షి మౌనంగా ధ్యానం చేసికైలాస వాసి అయిన పరమ శివుణ్ణి ప్రసన్నం చేసుకోగలిగారు. ప్రపంచస్థాయిలో ధ్యానంనకు గొప్ప ప్రాముఖ్యత వుంది. జీవాత్మ, పరమాత్మ, ఆత్మ జ్ఞానం నుండే మనకు సాక్షాత్కారం కలుగుతుంది. అది జ్ఞానులకు

- ఎల్. ప్రఫుల్ల చంద్ర

# వ్యాపారమా.. ఉద్యోగమా?



**ఉద్యోగం, వ్యాపారం ఒకేసారి చేయడం లాభం,** సురక్షితం అని మీకు అనిపించవచ్చు. కానీ, దానివల్ల ఒక్కోసారి మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగానూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు. ఇలా రెండు పనులు ఒకేసారి చేసేకంటే ఏదో ఒక దానిమీదనే సమయం వెచ్చించడం మంచిది. ఒకవేళ మీరు వ్యాపారంలోనే కొనసాగాలి అనుకుంటే ముందుగా కొన్ని విషయాలు ఆలోచించుకోండి.

మీ వ్యాపారం పట్ల మీకు ఎంత పాషన్ ఉంది? అందులో వచ్చే లాభనష్టాలను భరించగలరా? క్లిష్టపరిస్థితుల్లో గైడ్ చేయడానికి మెంటార్లు ఉన్నారా? మార్కెటింగ్, ఫైనాన్స్ వంటి విషయాలపై మీకు ఎంత పరిజ్ఞానం ఉంది? కొత్తగా ఎంత వరకూ నేర్చుకోగలరు? కుటుంబ మద్దతు ఎంతవరకూ ఉండొచ్చు? లాంటివీ ఆలోచించుకోండి. పైగా వ్యాపారమంటే నిర్ణీత సమయాల్లోనే పని ఉండదు. కాబట్టి, వీటనినన్నంటినీ దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకోండి. □

## ఐపిఎల్ వేలం కోసం..
# రిటైన్ ప్లేయర్లు రెడీ
### విడుదల చేసే ఆటగాళ్లపై దృష్టి
### ఫ్రాంచైజీ యాజమాన్యాల కసరత్తు



**ఢిల్లీ:** వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజనుకు సంబంధింది త్వరలో జరగబోయే మెగా వేలానికి ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. ఈ సీజనుకు ఫ్రాచైజీలు 6గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఈ అంశంపై తాజాగా ఫ్రాంచైజీల యజమానులతో జరిగిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) సమావేశంలో ఒక క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తమ టీమ్‌ల్లో అట్టిపెట్టుకునే (రిటైన్), విడుదల చేసే ఆటగాళ్లపై దృష్టి సారించిన ఫ్రాంచైజీలు ఆ దిశగా కసరత్తు ప్రారంభించాయి. ప్రతీ ఫ్రాంచైజీ విదేశీ, స్వదేశీ, క్యాప్డ్, అన్‌క్యాప్డ్ ప్లేయర్ల పేర్లతో కూడిన జాబితాకు రూపకల్పన చేస్తున్నాయి. ఫ్రాంచైజీల వారీగా రిటైన్ చేసుకోయే ఆటగాళ్ల జాబితాలు లీక్ అయినట్లు వెల్లడవుతోంది. రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, విల్ జాక్స్, మొహమ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహిపాల్ లోమ్రార్, రాజస్థాన్ రాయల్స్ నుండి సంజు శాంసన్, జోస్ బట్లర్, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ట్రెంట్ బౌల్ట్, రోవ్‌మన్ పావెల్, కోల్‌కతా నైట్ రైడర్స్‌లో సునీల్ నరైన్, ఆండ్రీ రసెల్, శ్రేయస్ అయ్యర్, వరుణ్ చక్రవర్తి, రింకూ సింగ్, మిచెల్ స్టార్క్, ఢిల్లీ క్యాపిటల్స్‌లో రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, జేక్ ఫ్రేజర్, అన్రిచ్ నోర్జె, ట్రిస్టన్ స్టబ్స్, పంజాబ్ కింగ్స్‌లో సామ్ కర్రన్, అర్షదీప్ సింగ్, శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ, జానీ రిలో రొస్సో, నాథన్ ఇల్లిస్, సన్ రైజర్స్ హైదరాబాద్‌లో భువనేశ్వర్ కుమార్, పాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్‌రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, చెన్నై సూపర్ కింగ్స్‌లో రుతురాజ్ గైక్వాడ్, ఎంఎస్ ధోని, శివమ్ దూబే, మతీశ పతిరణ, రచిన్ రవీంద్ర, డారిల్‌మిచెల్, లక్నో సూపర్ జెయింట్స్‌లో మయాంక్ యాదవ్, నికోలన్ పూరన్, మార్కస్ స్టోయినిస్, దీపక్ హుడా, నవీన్ ఉల్ హక్, కృనాల్ ఫాండ్యా, గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, మొహమ్మద్ షమీ, రషీద్ ఖాన్, డేవిడ్ మిల్లర్, స్పెనసర్ జాన్సన్, ముంబై ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రమా, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, గెరాల్డ్ కోయెట్జీ రిటైన్ చేసుకునే జాబితాలో ఉన్నారు.



# క్వార్టర్ ఫైనల్లో దూసుకొచ్చిన లక్ష్యసేన్
### బ్యాడ్మింటన్‌లో ఎదురుదెబ్బ
### ఒలింపిక్స్ నుండి బాక్సర్ నిఖత్ ఔట్
### భారత్ హాకీ జైత్రయాత్రకు బ్రేక్
### ఆర్చరీలో తరుణ్ దీప్‌కు చుక్కెదురు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో కాంస్య పతకం భారత్ ఖాతాలో జమ కాగా, పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. అయితే గురువారం జరిగి ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌కు చెందిన పలువురు అథ్లెట్లు మాత్రం తీవ్ర నిరాశ పరిచారు. పతకాలపై ఆశలు పెట్టుకున్న అథ్లెట్లు వాటి వేట నుండి నిష్క్రమించగా, మరి కొందరు ప్రత్యర్థి చేతిలో ఓటమిపాయ్యారు. పురుషుల సింగిల్స్ బ్యాడ్మింన్‌లో భారత్‌కు చెందిన లక్ష్యసేన్ దూకుడును ప్రదర్శిస్తూ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు. గురువారం పారిస్‌లో జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో లక్ష్యసేన్ భారత్‌కే చెందిన హెచ్‌ఎస్ ప్రణయ్‌పై వరుస సెట్లలో 21-12చ 21-6తో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ ప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు.

**బ్యాడ్మింటన్‌లో ఊహించని ఓటమి**

ఒలింపిక్స్‌లో పతకం ఖాయమనుకున్న విభాగంలో భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం ఆరోన్ చియా-సో వుయ్ యిక్‌తో గురువారం నాటి మ్యాచ్‌లో విఫలమై ప్యారిస్ టోర్నీ నుండి వైదొలగారు. ఆద్యాంతం ఆసక్తి రేపిన మ్యాచ్‌లో మలేషియా జోడీ చేతిలో 21-13, 14-21చ, 16-21తో ఓడి ఇంటిబాటపట్టారు.

**పతక వేట నుండి నిఖత్ నిష్క్రమణ**

పారిస్ ఒలింపిక్స్‌లో పాతకా వేట నుండి భారత్ బాక్సర్ నిచత్ జరీన్ నిష్క్రమించింది. 50 కేజీల విభాగంలో పోటీపడ్డ నిచత్ ఆసియా స్వర్ణ పతక విజేత, చైనాకు చెందిన వూ యూ చేతిలో 5-0 తేడాతో ఓటమిపాలైంది. ప్రీ క్వార్టర్స్‌లో 5-0 తేడాతో నిచత్ బాక్సింగ్ బౌట్‌ను కోల్పోయింది. పారిస్ ఒలింపిక్స్‌లో అన్‌సీడెడ్‌గా నిచత్ పోటీలో దిగింది. తన రేంజ్‌ను అందుకోవడంలో ఆమె ఇబ్బంది పడింది. నిచత్ పంచ్‌లు వెలవెలబోయాయి. 52 కిలోల ఫ్లయ్‌వెయిట్‌లోనూ ప్రపంచ ఛాంపియన్ అయిన చైనా క్రీడాకారిణి బౌట్ మొత్తం ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మెగా గేమ్స్‌లో మెడల్ సాధిస్తుందని భారత్ ఆశించినా, నిచత్ రెండో రౌండ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాల్సి వచ్చింది. తొలి రౌండ్‌లో జర్మనీ బాక్సర్ మాక్సీ కరీనా కోయిజర్‌పై నిచత్ గెలుపొందింది.

**బెల్జియం చేతిలో భారత్ హాకీ టీమ్ ఓటమి**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పురుషుల హాకీ జట్టు బెల్జియం నుండి చుక్కెదురైంది, పతకాల వేటలో జైత్రయాత్ర కొనసాగిస్తూ వస్తున్న హాకీ టీమ్‌కు బ్రేక్ పడింది. బెల్జియంతో హోరాహోరీగా సాగిన గురువారం నాటి మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ సేన ఓటమి పాలైంది. దీతో పూల్ బిలో భారత్ రెండో స్థానానికి పడిపోగా, తాజా విజయంతో బెల్జియం టాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఆటలో టోక్యో గోల్డ్ మెడలిస్ట్ బెల్జియంకు గట్టిపోనిచ్చింది. భారత్ తరపున అభిషేక్ గోల్ 18వ నిముషంలో మెరవగా, బెల్యిం ప్లేయర్లలో తిబియా స్టాక్‌బ్రోక్స 33వ నిముషంలో, జాన్-జాన్ డొమెన్ 44వ నిముషలంలో చెరో గోల్ సాధించారు. ఫలితంగా 1-2తో భారత్ జట్టు బెల్జియం చేతిలో ఓటమి పాలైంది. ఇక బెల్జియం కూడా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. తదుపరి మ్యాచ్‌లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడనుంది. కాగా భారత్ పురుషుల హాకీ జట్టు ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే బలాబలాలను పరీక్షించుకునే క్రమంలో గ్రూప్ దశలో నాలుగో మ్యాచ్‌లో భాగంగా వరల్డ్ నెంబర్ వన్ బెల్జియంతో తలపడింది నాకౌట్ దశకు ముందు ధీటైన ప్రత్యర్థిని ఎదుర్కొన్న భారత్ గెలుపొంది ఉంటే ఆత్మ విశ్వాసం ఇనుమడించి ఉండేది.

**ఆర్చర్ తరుణ్‌దీప్ పరాజయం**

పారిస్ ఒలింపిక్స్‌లో ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆర్చరీలో భారత్‌కు మరోసారి నిరాశే మిగిలింది. ప్రముఖ విలుకాడు తరుణ్‌దీప్ రాయ్ వ్యక్తిగత విభాగంలోనూ ముందంజ వేయలేకపోయాడు. ఉత్కంఠ భరితంగా సాగిన 64వ రౌండ్‌లో బ్రిటన్‌కు చెందిన టామ్ హాల్ చేతిలో రాయ్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. తొలి సెట్‌ను 27-27తో టై చేసిన భారత్ ఆర్చర్ రెండో సెట్ కోల్పోయాడు. అనంతరం మూడో సెట్‌లో పుంజుకుని 28-25తో హాల్‌కు షాక్ ఇచ్చాడు. అయితే నిర్ణయాత్మక నాలుగో సెట్‌లో బ్రిటన్ ఆర్చర్ అసమాన ప్రతిభను కనపరిచి అత్యధిక పాయింట్లు గెలిచాడు. దాంతో హాల్ 6-4తో తరుణ్‌దీపన రాయ్‌పై గెలుపొందాడు.




# మూడో పతకం
### కాంస్యం ముద్దాడిన భారత్ షూటర్ స్వప్నిల్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ ఖాతాలో మరో పతకం జమ చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు పతకాల సంఖ్య 3కు చేరింది. గురువారం పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో యంగ షూటర్ స్వప్నిల్ కుసాలే సత్తా చాటి విజయం సాధించాడు. ఫైనల్‌లో 451.4 పాయింట్లతో మూడో స్థానంలో నిలచి కాంస్యాన్ని కైవసం చేసుకున్నాడు. ఆట మొదట్లో స్వప్పినల్ కాస్త నెమ్మదించినప్పటికీ, తర్వాత పుంజుకుంటున్నాడు. ఒక దశలో టాప్-2లోకి దూసుకెళ్లాడు. ఇక చివర్లో ప్రత్యర్థుల నుండి పోటీ ఎదురవడం వల్ల స్విప్నిల్ మూడో స్థానంలో దక్కించుకున్నాడు. స్వప్నిల్ కంటే ముందు 463.6 పాయింట్లతో చైనాకు చెందిన లీ యుకున్ స్వర్ణ పతకం దక్కించుకోగా, 461.3 పాయింట్లతో ఉక్రెయిన్‌కు చెందిన కులిశ్ రజతం సొంతం చేసుకున్నాడు. కాగా, 50 మీటర్ల 3 పొజిషన్స్ ఈవెంట్‌లో భారత్ పతకం నెగ్గడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ?ఇక ప్రస్తుత ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ సాధించిన మూడు పతకాలు కూడా షూటింగ్‌లో వచ్చినవి కావడం విశేషం. స్విప్పినల్ కంటే ముందు మనూ బాకర్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్స్ సింగిల్స్‌లో ఒక కాంస్య పతకం, మనూ బాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీగా 10 మీటర్ల రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మరో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

## వాణిజ్యం

# స్వల్పంగా పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర..
### ఎటిఎఫ్ రేటు 2శాతం పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వాణజ్య సిలిండర్ ధరను పెంచాయి. 19 కిలోల సిలిండర్‌పై రూ.6.5-రూ.8కు పెంచి రూ.1,652.50 చేశాయి. నాలుగు నెలల వరుస తగ్గింపు తర్వాత ఈ నిర్ణయం వెలువడడం విశేషం. చివరిసారిగా జులైలో సిలిండర్‌పై కంపెనీలు రూ.30 తగ్గించాయి. మొత్తంగా నాలుగు దఫాల్లో రూ.148 తగ్గింది. తాజా పెంపు తర్వాత 19 కిలోల వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధర ముంబైలో రూ.1,605, కోల్‌కతా రూ.1,764.50, చెన్నై రూ.1,817, హైదరాబాద్ రూ.1,872.50, అమరావతిలో రూ.1,841గా ఉంది. గృహావసరాలకు వినియోగించే సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803 వద్ద కొనసాగుతోంది. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా యథావిధిగా కొనసాగుతున్నాయి. ఢిల్లీలోలీటర్ పెట్రోల్ ధర రూ.94.72, డీజిల్ ధర రూ.87.62గా ఉంది. విమాన ఇంధన ధరలను (ఎటిఎఫ్) ధరలను ఆయిల్ కంపెనీలు రెండు శాతం పెంచాయి. ఢిల్లీలో ఒక్కో కిలోలీటర్ ధరను రూ.1,827.34 పెంచి రూ.97,975.72 చేశాయి. ఎటిఎఫ్ ధరలను పెంచడం ఇది వరుసగా రెండో నెల. క్రితం నెల కిలో లీటర్‌పై రూ.1,179.37కు పెరిగింది. జూన్‌లో 6.5శాతం తగ్గించడం విశేషం. ముంబైలో ప్రస్తుతం కిలోలీటర్ ఎటిఎఫ్ ధర రూ.91,650.34గా ఉంది. స్థానిక పన్నుల ఆధారంగా ఈ ధరలు రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటాయి. దేశీయంగా ఉత్పత్తి చేసే చమురుపై విధించే అదాటు లాభాల పన్నును కేంద్ర ప్రభుత్వం టన్నుపై రూ.7వేల నుంచి రూ.4,600కు తగ్గించింది. డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులపై మాత్రం సున్నా పన్నును కొనసాగించింది.



# క్రెడిట్ కార్డ్ నుంచి చెప్పుల వరకు ఛార్జీల మోత



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** కొత్త నెల, కొన్ని కొత్త నియ మాలు ఇది మీ జీవితాన్ని మార్చడమే కాకుండా ప్రతి నెల మీపై భారం పెరగడం, తగ్గ డం జరుగుతుంటుంది. బదులుగా ఇది మీ ఇంటి బడ్జెట్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. ఒకవైపు నియమాల ను మార్చడం మీ పనిపై కొంత ప్రభావం చూపుతుంది. అయితే షూస్, స్లిప్పర్స్ కోసం కొత్త ప్రమాణాలు ఆగస్టు 1, 2024 నుంచి దేశంలో అమలు చేయబడుతున్నాయి. కొత్త ప్రమాణాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) సిద్ధం చేసింది. ఇది ఇప్పుడు బూట్లు, చెప్పుల తయారీ నుంచి రిటైల్ అమ్మకాల వరకు ప్రతిదానిపై ప్రభావం చూపుతుంది. అదే సమ యంలో వాటిని తయారు చేయడా నికి ఉపయోగించే ముడి పదార్థాల నుంచి వాటి నాణ్యత వరకు ప్రమాణాల ను సెట్ చేయడం కూడా వాటి ధరలను ప్రభావితం చేస్తుంది. అందు వల్ల మీ బూట్లు, చెప్పులు ఖరీదైనవిగా మారనున్నాయి. అయితే ప్రభుత్వం పాతస్టాక్‌ను క్లియర్‌చేయమని కోరిం ది. ఆగస్టు ప్రారంభంలో మీరు పెద్దబ్రాండ్‌లపై విక్రయ ఆఫర్‌లను పొందవచ్చు. కొత్త నిబంధనల తర్వాత, దేశంలో మంచి నాణ్యమైన బూట్లు, చెప్పులు అందు బాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఈ కొత్త ప్రమా ణాలు చిన్న తయారీదారులకు వర్తించవు. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్‌బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కూడా ఆగస్టు 1 నుంచి అనేక నిబంధనలలో మార్పు లను ప్రకటించింది. ఈ నియమాలు క్రెడిట్ కార్డులకు సంబంధించినవి. ఇప్పుడు మీరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా ఇంధనంపై రూ.15వేల కంటేఎక్కువ ఖర్చు చేస్తే, మీరు ఇప్పటికీ 1శాతం చెల్లించాలి. అంతకంటే తక్కువ చెల్లింపులకు ఛార్జీ విధించరు. ఇది మాత్రమే కాదు, మీరు నెలకు రూ.50వేల కంటే ఎక్కువ విలు వైన ఫోన్, విద్యుత్, ఇంటర్నెట్ వంటి యుటిలిటీ బిల్లులను చెల్లిస్తే ఒకశాతం అదనపుఛార్జీని చెల్లించాలి. ఈ చెల్లింపులన్నింటికీ ఒక్కో లావాదేవీకి రూ.3వేలు పరిమితి విధింపుఉంది. గూగుల్‌మ్యాప్ వినియోగిం చే వారికి దాని ఛార్జీలను తగ్గించిందిగూగుల్. అంతే ఇది అందరికి కాదని గుర్తించుకోండి. ఇందులో ఉబెర్, ర్యాపిడో వంటి రైడ్‌సేవలు, అలాగే బ్లింకిట్, స్విగ్గీ వంటి డెలివరీ సేవలు ఉంటాయి. గూగుల్ మ్యాప్‌ను వినియోగించే ఇలాంటి సంస్థలకు ఛార్జీలు తగ్గనున్నాయి. గూగుల్ మ్యాప్స్ భారతదేశంలో తన ఛార్జీలను 70శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించిం ది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాల ప్రకారం, అన్ని ఫాస్టాగ్‌లు తమ కెవైసిని అప్‌డేట్ చేయడం తప్పనిసరి.




# 25వేల మార్క్‌కు చేరిన నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త గరిష్టాల వద్ద ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 82,129 పాయింట్ల వద్ద, నిఫ్టీ 25,078 వద్ద జీవన కాల గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద అమ్మకాలతో సెన్సెక్స్ 82వేల దిగువకు చేరగా, నిఫ్టీ మాత్రం తొలిసారి 25వేల ఎగువన ముగియడం విశేషం. సెప్టెంబర్‌లో వడ్డీరేట్లు తగ్గింపు ఉంటుందని అమెరికా ఫెడ్ చీప్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లలో జోష్‌కు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 126 పాయింట్లు పెరిగి 81,867 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 59.75 పాయింట్లు పుంజుకొని 25,010 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.89గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెడ్ సిమెంట్, యాక్సెస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, టిసిఎస్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, స్టేట్ బ్యాంకు ఆఫ్‌ఇండియా, టాటామోటార్స్, హెచ్‌సిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్ సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐఎన్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. భారతీయ మార్కెట్లు ఆగస్టు నెలలో 25,000 మానసిక అవరోధం కంటే బలమైన నోట్‌తో ప్రారంభమయ్యాయి. సెక్టార్లలో ఎనర్జీ టాప్ గెయినర్‌గా ఉండగా, మీడియా, రియాల్టీ అత్యధికంగా సరిదిద్దబడ్డాయి. మిడ్, స్మాల్‌క్యాప్‌లు వరుసగా 0.85శాతం, 0.98శాతం చొప్పున లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.68 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ధర మరింత పెరిగి ఔన్సు 2,479 డాలర్ల స్థాయికి చేరింది.



# 'సిఎడ్జ్ టెక్నాలజీస్‌కు ఎన్పీసిఐ షాక్..

**ముంబై, ఆగస్టు 1:** సి ఎడ్జ్ టెక్నాలజీస్ అందించే అన్ని రకాల రిటైల్ చెల్లింపు సేవలను కంపెనీ రన్స్ వేర్ దాడికి గురైందని ఆరోపణలు వచ్చాయి. దీంతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చర్యలు తీసుకుంది. ఎన్పీపిఐ సేవలను డిస్‌కనెక్ట్ చేసింది. ముంబైకి చెందిన టెక్నాలజీ కంపెనీ ప్రధానంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులకు చెల్లింపు సేవలను అందిస్తుంది. సి ఎడ్జ్ అనేది సాఫ్ట్‌వేర్ మేజర్ టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్‌గా ఉంది. ఈ విషయానికి సంబంధించి ఎన్పీసిఐ ట్వీట్ చేసింది. చెల్లింపు పర్యావరణ వ్యవస్థపై పెద్ద ప్రభావాన్ని నివారిం చడానికి ఎన్‌పిసిఐ ద్వారా నిర్వహించబడే రిటైల్ చెల్లింపు వ్యవస్థలను యాక్సెస్ చేయకుండా సి ఎడ్జ్ టెక్నాలజీలను ఎన్‌పిసిఐ తాత్కాలికంగా వేరు చేసింది అని పేర్కొంది. ఈ చర్య కారణంగా సిఎడ్జ్ టెక్నాలజీస్ ద్వారా ఆధారితమైన అన్ని బ్యాంకుల కస్టమర్‌లు యుపిఐ, ఐఎంపిఎస్, ఎన్పీసిఐ అందించిన రిటైల్ చెల్లింపు సేవలను యాక్సెస్ చేయలేరు. 'మొత్తం వాల్యూమ్ ప్రభావం పరంగా ఇది ఒకశాతం కంటే తక్కువగా ఉంటుంది. అయితే పెద్ద బ్యాంకింగ్ పర్యావరణ వ్యవస్థ సురక్షితంగా ఉందని నిర్ధారించడానికి ఎన్‌పిసిఐ దాని వ్యవస్థలను వేరుచేయవలసి వచ్చింది' అని తెలిసిన సీనియర్ బ్యాంకర్ చెప్పారు. పునరుద్ధరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.